మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :194 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 16-10-2026 పేజీలు 15 వేల 5/-

యాసంగి సాగును వాయిదా వేసుకోవాలి

రైతులు పెద్దమనసు చేసుకొని సహకరించాలి

ఎల్‌నినోతో కొవిడ్ లాంటి సంక్షోభం

రాబోయే 8, 10 నెలలు రాష్ట్రంలో గడ్డుకాలం

నీటికి, విద్యుత్‌కు తీవ్ర కొరత తప్పదు

ప్రస్తుతం ఉన్న నీటినే పొదుపుగా వాడుకోవాలి

పంటకు మళ్లిస్తే నారుమళ్లకే సరిపోతుంది

ఈ నీటిని తాగునీటికే వాడుకుందాం

'ఎల్‌నినో'పై క్యాబినెట్ సబ్‌కమిటీ

దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం

వచ్చేనెల ఢిల్లీకి అఖిలపక్ష బృందం: రేవంత్

మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం



హైదరాబాద్, అక్టోబరు 15 మీడియా టుడే

రాష్ట్రంలో ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్నాయని, సాగునీటి, తాగునీటి ఎద్దడి తలెత్తుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రైతులు పెద్దమనసు చేసుకుని యాసంగిలో పంట వేయకుండా వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే 8, 10 నెలల కాలంలో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఉందని, రాష్ట్ర ప్రజలు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉపశమన చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు. గురువారం అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పలువురు మంత్రులతో కలిసి రేవంత్‌రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో ఎండ వేడిమి వంటి రకరకాల సమస్యలు ఉత్పన్నమవుతాయంటూ శాస్త్రవేత్తలు చెబుతున్నారని తెలిపారు. "దురదృష్టవశాత్తు వాళ్లు ఊహించినట్లుగానే పరిస్థితులు చేయిదాటి పోతున్నాయి. 2019-20లో కొవిడ్ పరిస్థితుల కారణంగా ప్రపంచమే స్తంభించిపోయింది. అలాంటి సంక్షోభాన్ని ఈ రోజు ఎదుర్కొంటున్నాం. ఈ సమస్యను ఎదుర్కోవడానికి, ప్రజలను, జీవరాశులను కాపాడడానికి అందుబాటులో ఉన్న మంత్రులందరినీ పిలిపించి, చర్చించడం జరిగింది. వివిధ శాఖల కార్యదర్శులతో కూడా చర్చించి కొంత కార్యాచరణను రూపొందించాం" అని సీఎం వివరించారు. "ఈరోజు ఒక ప్రకృతి విపత్తును ఎదుర్కొనబోతున్నాం. ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన సందర్భం. సాగునీరు, తాగునీరు లేకపోవడం, పరోక్షంగా విద్యుత్తు వినియోగం పెరగడం, విద్యుత్తు ఉత్పత్తి తగ్గడం వంటి పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇది పరిశ్రమలు, ప్రజా జీవితం, దినసరి కార్యక్రమాలపై తీవ్రమైన ప్రభావం చూపబోతుంది. అందుకే వర్షాకాల పంటల సందర్భంలోనే ప్రజలకు విజ్ఞప్తి చేశాం. వర్షాధార పంటలను తక్కువగా వేయాలని చెప్పాం. మేము చెప్పడం వల్ల 13 లక్షల ఎకరాల్లో వరి పంటను వేయకుండా ఇతర పంటల వైపు రైతులు మళ్లారు. అయినా... 56 లక్షల వరకు వరిని పండించారు. నిజానికి అక్టోబరులో రోజుకు 15 వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండాలి. కానీ... అది 20 వేల మెగావాట్లకు పెరిగింది. ఎండాకాలంలో ఉండాల్సిన ఎండలు అక్టోబరులో ప్రభావం చూపాయి. అయినా 23వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నా, అవసరమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నాం. రాష్ట్ర ఆవిర్భావం సందర్భంలో 6-7వేల మెగావాట్ల డిమాండ్ ఉండేది. ఈ 13 ఏళ్లలో 14 వేల మెగావాట్లు అదనంగా పెరిగింది. అయినా... విద్యుత్తుశాఖ సమర్థంగా పని చేసి విద్యుత్తును అందించడానికి కృషిచేస్తోంది"అని సీఎం అన్నారు.

మార్కెట్‌లో విద్యుత్ దొరకడంలేదు..

చేతికి వచ్చే పంట ఎండిపోకూడదని, విద్యుత్‌ను కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. "రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలు కూడా ఈ విద్యుత్తు సమస్యను ఎదుర్కొంటున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రూ.14-15లకు యూనిట్ విద్యుత్తును కొనుగోలు చేస్తోందని, మనం ఎంత చెల్లించి కొందామన్నా.. మార్కెట్‌లో విద్యుత్తు దొరకని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో అందరినీ ఆదుకోవడానికి, పంటలు దెబ్బతినకుండా ఉండడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. "కృష్ణా బేసిన్‌లో ఈ సంవత్సరం 72 శాతం నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయి. గోదావరి బేసిన్‌లో 40 శాతం తక్కువగా ఉంది. వర్షపాతం 23 శాతం తక్కువగా ఉండడం వల్ల ఈ పరిస్థితులు ఉన్నాయి. ఏ రిజర్వాయర్లలో కూడా నీరు లేక, వట్టిపోయే పరిస్థితుల్లో ఉన్నాయి. 24 వేల గ్రామాలకు తాగునీటిని అందించాల్సిన పరిస్థితి ఉంది. ప్రజలను అప్రమత్తం చేసి, కేంద్రం నుంచి ఎలా సహకారం తీసుకోవాలో సమీక్షించాం. ప్రస్తుత పంటకు సంబంధించి 11, 12 లక్షల ఎకరాలకు ఇబ్బందిగా ఉంది.

న్యాయవ్యవస్థను బెదిరించలేరు

మేము ప్రజలకు దూరంగా మేడలో కూర్చున్నామనుకోవొద్దు

బయట పరిణామాలను గమనిస్తున్నాం: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

సుప్రీంకోర్టుకు ర్యాలీ నిర్వహించిన ఒక పిటిషనర్‌కు నోటీసులు ఇస్తా

రాహుల్‌గాంధీ, ఇతర విపక్ష నేతల ర్యాలీపై పరోక్ష వ్యాఖ్యలు

జంతర్‌మంతర్ డీనోటిపైపై కేంద్రం, ఢిల్లీ పోలీసులకు నోటీసులు

విపక్షాల పిటిషన్‌లో ఈసీ, సీఈసీ, ఎన్నికల కమిషనర్లకు నోటీసులు




న్యూఢిల్లీ, అక్టోబరు 15: మీడియా టుడే

సర్, ఓటరు జాబితాలో అవకతవకలు జరిగాయంటూ గత సోమవారం ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టు వరకు భారీ ర్యాలీ నిర్వహించటాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆగ్రహం వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరని స్పష్టంచేశారు. తాము ప్రజలకు దూరంగా, ఏమీ పట్టనట్లు తలుపులు మూసి ఉన్న భవనంలో కూర్చోలేదని, బయట జరుగుతున్న పరిణామాలన్నింటినీ గమనిస్తూనే ఉన్నామని తెలిపారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని ఈ నెల 10నసుప్రీంకోర్టు పునరుద్ఘాటనకాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించిన ఆందోళన కార్యక్రమం సందర్భంగా పోలీసులు ఢిల్లీ నగరంలో రైళ్ల రాకపోకలను పూర్తిగా స్తంభింపజేయటం, జంతర్‌మంతర్‌లో ధర్నాలు నిర్వహించకుం డా ప్రభుత్వం డీనోటిపై చేయటం, వివిధ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ నిర్వహణ, ఈ నెల 12న రాహుల్‌గాంధీ ఇతర విపక్ష నేతలు దాఖలు చేసిన పిటిషన్ తదితర నాలుగు రకాల పిటిషన్లపై సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. 'న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించ లేరు. మేము ప్రజలతో సంబంధం లేకుండా, వారికి దూరంగా లేము. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చి మాట వినేలా చేసుకోవటానికి ప్రయత్నించొద్దు. ఒక పిటిషనర్ వ్యవహార శైలిపై అతడి సమాధానం కోసం నోటీసులు జారీచేస్తున్నాం' అని రాహుల్‌గాంధీ పేరు ప్రస్తావించకుండా సీజేఐ పేర్కొన్నారు. విపక్షాల ర్యాలీని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌లో అవకతవకలపై ప్రతిపక్షాలు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ), సీఈసీతోపాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధు, వివేక్ జోషీలకు నోటీసులు జారీచేసింది. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. నోటీసులు జారీచేయ టం అంటే.. తాము అన్ని విషయాలను ఖండిస్తున్నామని అర్థం కాదని పేర్కొన్నారు. ధర్నాలు నిర్వహించకుండా జంతర్‌మంతర్‌ను డీనోటిపై చేయటాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ నూ ధర్మాసనం విచారించింది. ఈ విషయంలో ఢిల్లీ పోలీసులు చట్టబద్ధంగానే వ్యవహరిం చారో లేదో పరిశీలిస్తామని పేర్కొంది. పోలీసుల నిర్ణయాన్ని సమర్థించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ అంశంపై గతంలో వేసిన కమిటీ నివేదిక ఆధారంగానే పోలీసులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కాగా, ఈనెల 10 కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి ఢిల్లీలో మెట్రో రైల్ స్టేషన్లను మూసివేయటం, నగరంలోకి రావాల్సిన రైళ్లను రద్దుచేయటంపై హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్.. కోర్టుకు క్షమాపణ చెప్పారు. ఈ విషయంలో ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ కూడా క్షమాపణ చెప్పారు. తాము తీసుకున్న పకడ్బందీ చర్యల వల్లనే ఆ రోజు నగరంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తలేదని చెప్పారు.

72 అడుగుల మహా బతుకమ్మ ఏర్పాటు

17న అంబర్‌పేటలో వేడుకలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి




బర్మత్‌పుర, అక్టోబరు 15 : మీడియా టుడే

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 17వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఈ వేడుకలకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు గురువారం 'ఆంధ్రజ్యోతి'కి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కోసం 72 అడుగుల మహా బతుకమ్మను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 20 టన్నుల వివిధ రకాల పూలను వినియోగిస్తున్నట్లు, ఈ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్లా దంపతులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

ఇమ్రాన్‌ఖాన్.. 28లోగా దేశం విడిచి వెళ్లిపోండి

విదేశీయుల ప్రాంతీయ నమోదు కేంద్రం నోటీసు

ముంబై, అక్టోబరు 15: మీడియా టుడే



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్నందుకు బాలీవుడ్ నటుడు ఇమ్రాన్‌ఖాన్(43)ను (ఆమిర్‌ఖాన్ మేనల్లుడు) భారత్ విడిచి వెళ్లిపోవాలం టూ.. విదేశీయుల ప్రాంతీయ నమోదు కేంద్రం (ఎఫ్ఆర్ఆర్వో) నోటీసు జారీ చేసింది. ఇందుకు అక్టోబరు 28 వరకు గడువు విధించింది. దీన్ని నిరంకుశ చర్యగా ప్రతిపక్షాలు విమర్శించగా, దీనిపై బాంబే హైకోర్టుకు వెళ్లాలని ఇమ్రాన్‌ఖాన్ నిర్ణయించుకున్నారు. ఇమ్రాన్ ఖాన్ అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. అలాగే, ఆయనకు ఓవర్‌సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కార్డు కూడా ఉంది. భారతీయ మూలాలున్న విదేశీ పౌరులకు ఇచ్చే గుర్తింపు ఇది. అమెరికా పౌరుడైన ఆయన నిరసనల్లో పా ల్గొనడం ద్వారా 'వలసదారులు, విదేశీయుల చట్టం' నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలపై ఎఫ్ఆర్ఆర్వో ఈ చర్య తీసుకుంది. ఈనెల 10న ముంబైలోని ఆగస్ట్ క్రాంతి మైదానంలో జరిగిన సీఈసీ వ్యతిరేక నిరసనల్లో ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు. ఆ సమయంలో ఇమ్రాన్‌ఖాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని, తర్వాత విడిచిపెట్టారు.

ఇస్లాంలోకి మారితే బీసీ కోటా వర్తించదు

న్యూఢిల్లీ, అక్టోబరు 15: మీడియా టుడే

మతం మారితే అంతకుమునుపు ఉన్న కులం, దానికి సంబంధించిన సామాజిక స్థితి కోల్పోయినట్లే అని సుప్రీంకోర్టు ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. ఇప్పుడు మరోసారి ఇదే తీర్పును పునరుద్ఘాటించింది. గ తంలో క్రైస్తవం స్వీకరించిన వారికి ఎస్సీ హోదా పోతుందని తెలిపిన సుప్రీంకోర్టు.. తాజాగా, ఇస్లాం స్వీకరించిన ఒకవ్యక్తికి బీసీ హోదా ఉండబోదని తెలిపింది. హిందూయిజం, బుద్ధిజం, సిక్కిజం నుంచి ఇతర మతాల్లోకి మారినవారికి.. పూర్వ సామాజిక వ్యవస్థలో వారు అనుభవించిన రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఈ మేరకు జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ శ్రీచంద్రశేఖర్‌లధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. ఇస్లాంలోకి మారిన ఓ బీసీ వ్యక్తికి.. బీసీ రిజర్వేషన్ కొనసాగిస్తూ తమిళనాడు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దుచేస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. అందులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది.

కూటమిలో ఖరారైన సీట్లు

జనసేన, బీజేపీ నేతలతో చంద్రబాబు సుదీర్ఘ చర్చలు

అనంతరం పోటీ చేసే స్థానాలపై ఉమ్మడి ప్రకటన



అమరావతి, అక్టోబరు 15: మీడియా టుడే

సుదీర్ఘ చర్చలు, భారీ కసరత్తు అనంతరం కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు లెక్క తేలింది. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు గురువారం రాత్రి వరకు జనసేన, బీజేపీ ముఖ్య నేతలతో సుదీర్ఘంగా చర్చించి.. సర్దుబాటు ప్రక్రియను ముగించారు. అనంతరం ఏ పార్టీలు ఏయే కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు/నగర పంచాయతీల్లో పోటీ చేస్తాయో సంయుక్తంగా ప్రకటించారు. మొత్తం 17 కార్పొరేషన్లకు గాను.. జనసేనకు 4, బీజేపీకి 2 కేటాయించారు. మిగతా 11 కార్పొరేషన్లలో టీడీపీ బరిలోకి దిగుతుంది. మొత్తం 106 మున్సి పాలిటీలు/నగర పంచాయతీల్లో జనసేనకు 21, బీజేపీకి 7 కేటాయించారు. 78 స్థానాల నుంచి టీడీపీ పోటీ చేయనుంది.

జనసేనకు గోదావరిలోనే అధిక స్థానాలు..

జనసేనకు కేటాయించిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు/నగర పంచాయతీల్లో సగం స్థానాలు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే ఉన్నాయి. ఆ పార్టీకి కేటాయించిన 4 కార్పొరేషన్లలో రెండు, మున్సిపాలిటీలు/నగర పంచాయతీల్లో 10 ఈ జిల్లాల్లోవే. జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని పిఠాపురం, గొల్లప్రోలు స్థానిక సంస్థలను జనసేనకు కేటాయించారు. వీటన్నిటితోపాటు రాజధాని ప్రాంతంలోని కీలకమైన, రాష్ట్ర వాణిజ్య, రాజకీయ కేంద్రమైన విజయవాడ కార్పొరేషన్‌ను జనసేనకు కేటాయించడం ద్వారా కూటమిలో ఆ పార్టీ ప్రాధాన్యాన్ని కూటమి పెద్దలు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం కార్పొరేషన్, 3 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు, రాయలసీమలో మూడు మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు ఇవ్వడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జనసేనను సర్దుబాటుచేసే ప్రయత్నం చేశారు. పెద్ద మున్సిపాలిటీలైన తెనాలి, చిలకలూరిపేట కూడా జనసేన ఖాతాలో పడ్డాయి. బీజేపీకి కూడా కీలకమైన రాజమహేంద్ర వరం, అనంతపురం కార్పొరేషన్లను కేటాయించారు. వీటితోపాటు ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లోనూ ప్రాతినిధ్యం ఉండేలా 7 మున్సిపాలిటీలు/నగరపంచాయతీలు కేటాయించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ద్వారా రాష్ట్రానికి అందుతున్న సాయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ పార్టీకి సీట్ల సర్దుబాటులో తగు ప్రాధాన్యమిచ్చారు.

విజయవాడపై తర్జనభర్జనలు

రాజకీయంగా కీలకమైన విజయవాడ కార్పొరేషన్‌ను జనసేనకు కేటాయించడంపై కూటమిలో తీవ్ర స్థాయిలో తర్జనభర్జనలు జరిగాయి. టీడీపీకి బలంగా ఉన్న ఈ నగరాన్ని జనసేనకు కేటాయించడంపై టీడీపీ శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమైనా.. కేటాయించేందుకు టీడీపీ పెద్దలు మొగ్గుచూపారు. తిరుపతి కార్పొరేషన్ విషయంలోనూ మూడు పార్టీలు తమకే కావాలని పట్టుబట్టినా చివరికి టీడీపీకే దక్కింది. ఇక్కడ జనసేన ఎమ్మెల్యే ఉండడం, తిరుపతి ఎంపీ వైసీపీకి చెందినవారు కావడంతో.. టీడీపీ ఉనికిని చాటుకునేందుకు కార్పొరేషన్ నుంచి బరిలోకి నిలవక తప్పని పరిస్థితి. దీంతో టీడీపీకి తిరుగులేని శ్రీకాకుళం కార్పొరేషన్‌ను జనసేనకు.. అనంతపురాన్ని బీజేపీకి కేటాయించి... తిరుపతిలో పోటీచేయాలని టీడీపీ నిర్ణయించింది.

విదేశీ బొగ్గు దిగుమతి పేరిట 3 వేల కోట్ల స్కామ్‌కు కుట్ర

బోత్రా అనే కంపెనీతో ఒప్పందాలేంటో సీఎం చెప్పాలి

కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న ఈ కుట్రలను చూస్తూ ఊరుకోం : రేవంత్, కిషన్ రెడ్డి, భట్టికి కేటీఆర్ లేఖ



హైదరాబాద్, అక్టోబరు 15: మీడియా టుడే

రాష్ట్రంలో కావాలని బొగ్గు, విద్యుత్ సంక్షోభాన్ని సృష్టించి, ఇప్పుడు దాన్నే సాకుగా చూపి విదేశీ బొగ్గు దిగుమతి పేరుతో రూ.3,000 కోట్ల భారీ స్కాంకు కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు గురువారం ఆయన బహిరంగ లేఖ విడుదల చేశారు. టన్నుకు రూ.1,500 కమీషన్ చొప్పున ఏకంగా రూ.3,000 కోట్ల దోపిడీకి చీకటి ఒప్పందాలు చేసుకున్నారని సీఎంపై ఆరోపణలు చేశారు. 'సింగరేణి ఉత్పత్తి తగ్గుతోంది. బకాయిలు పేరుకుపోతున్నాయి. యాదాద్రికి కేటాయించిన బొగ్గు సరఫరా పరిస్థితిపై సమాధానాల్లేవు. ఇదే సమయంలో విదేశీ బొగ్గు దిగుమతి ప్రతిపాదనలు తెరపైకి తెస్తున్నారు. ఇది కుట్ర కాకుంటే ఏంటి? ఈ పరిణామాలపై సీఎం సమాధానం చెప్పాల'ని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు పన్నుతున్న ఈ కుట్రలను బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, అడ్డుకొని తీరతామన్నారు. 'సింగరేణికి ఉత్పత్తి సామర్థ్యమున్నా.. బొగ్గు వనరులు ఉన్నా... దేశీయ సరఫరాను పెంచే చర్యలు తీసుకోకుండా విదేశీ బొగ్గువైపే మొగ్గు చూపడం వెనక ఉద్దేశం ఏమిట'ని ప్రశ్నించారు.

గాంధీభవన్‌లో భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

యువతకు స్ఫూర్తిప్రదాత డా. అబ్దుల్ కలాంకు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి
అక్టోబర్ 15 న్యూస్ :



దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని చాటి చెప్పిన మహా శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మీర్‌పేట్ 60వ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని భారతదేశానికి డాక్టర్ అబ్దుల్ కలాం చేసిన సేవలను స్మరించుకున్నారు. భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచ దేశాలకు దీటుగా నిలబెట్టడంలో డాక్టర్ అబ్దుల్ కలాం కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి, తన ప్రతిభ, పట్టుదల, కృషితో దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దిస్తూ, పెద్ద కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలని ఆయన ఇచ్చిన సందేశాలు నేటికీ ఎంతో ప్రేరణనిస్తున్నాయని తెలిపారు.దేశ రక్షణ, క్షిపణి సాంకేతికత, అంతరిక్ష పరిశోధనల అభివృద్ధికి డాక్టర్ కలాం అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలోనూ ప్రజలకు చేరువగా ఉంటూ, ముఖ్యంగా విద్యార్థులతో మమేకమై వారి ఆలోచనలకు ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప వ్యక్తిగా ఆయన ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకు న్నారని కొనియాడారు.యువత విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, ఆయన చూపిన మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి విజయవర్ధన్ రెడ్డి, పైల శేఖర్ రెడ్డి, ఐత భాస్కర్, సోషల్ మీడియా కన్వీనర్ సిద్ధేశ్వర చారి, కోళ్ల పరుశురాం, సైదులు యాదవ్, రవీందర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రతి విద్యార్థి ఉన్నతికి ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ కలెక్టరేట్:(మీడియా టుడే సబ్ ఎడిటర్)
అక్టోబర్ 15, 2026

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి విద్యాపరంగా ఉన్నత స్థాయికి చేరుకునేలా ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు .గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, విద్యార్థుల క్రమం తప్పని హాజరుతోనే ప్రభుత్వ విద్యావ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, అవగాహన సామర్థ్యాలను పెంపొందించేలా బోధన కొనసాగించాలని సూచించారు. తరచూ పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని, వారు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని సూచించారు. స్పష్టమైన ప్రణాళికతో సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశిత గడువులోగా సిలబస్‌ను పూర్తి చేసి, ప్రతి సబ్జెక్టును విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధించాలని అన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు .విద్యార్థుల కోసం 'అభ్యాస దీపిక' వెబ్‌సైట్ రూపకల్పనపై ప్రధానోపాధ్యాయుడికి అభినందనభత్వ పాఠశాలల విద్యార్థుల కోసం 'అభ్యాస దీపిక' వెబ్‌సైట్‌ను రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు మునిందర్ రాజును జిల్లా కలెక్టర్ అభినందించారు.గణితం తదితర సబ్జెక్టులను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా పాఠాలు, మెళకువలు, అభ్యాస



విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చొరవతో వెబ్‌సైట్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడే ఇలాంటి వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత కార్యక్రమాలను మరింత మంది ఉపాధ్యాయులు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

9వ ఫేజ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గంతో బండి రమేష్ సమావేశం



కూకట్‌పల్లి, అక్టోబర్ 15 మీడియా టుడే ప్రతినిధి
కేపీహెచ్‌బీ 9వ ఫేజ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గాభవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పరిచయం చేసుకుని, కాలనీలో నెలకొన్న సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, నివాసితుల సంక్షేమం, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని, సీనియర్ సిటిజన్ల అనుభవం, సలహాలు అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా కాలనీ వాసులందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ, 9వ ఫేజ్‌ను పరిశుభ్రమైన, సురక్షితమైన, మెరుగైన మౌలిక సదుపాయాలు కలిగిన ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులకు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధి కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో జి. రామకృష్ణారెడ్డి, కె. రాహుల్, కె. చంద్ర మోహన్ రెడ్డి, ఎం. వీర గోవిందరావు, ఎన్. తిలక్ కుమార్, కృష్ణార్జున రెడ్డి, ఈశ్వర రెడ్డి, పి.వి. సత్యనారాయణ, యాదిరెడ్డి, వై. వెంకటరత్నం, విజయ్ కుమార్, నాగేశ్వరరావు, రామకృష్ణ రాజు, మధుసూదన్ రెడ్డి, చారి, నందయ్య, బాబూరావు, బి. వెంకటేశ్వరరావు, కిల్లారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు.. ప్రజాసేవే రాజకీయ ధ్యేయంగా భూక్య జంపన్న

వైద్యం, విద్య, ఉపాధి రంగాల్లో నిరంతర సేవలు.. ప్రజల ఆదరణే తన బలంగా ముందుకు సాగుతున్న జంపన్న

ములుగు జిల్లా మంగపేట అక్టోబర్15(మీడియా టుడే)
ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపూర్‌లో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వినియోగించుకున్నారు ఆర్థిక ఇబ్బందులతో కంటి వైద్యం చేయించుకోలేని పేదలకు అండగా నిలవాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి చూపు లోపం ఉన్నవారికి ఉచిత ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సులో హైదరాబాద్లోని శంకర ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది కేసీఆర్ కంటి వెలుగు స్ఫూర్తితో పేదలకు వైద్య సేవలుఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం తనకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. పేదలు, వృద్ధులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో గత రెండున్నర సంవత్సరాలుగా ములుగు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కంటి వైద్య శిబిరాలతో పాటు విద్యార్థులకు ఆర్థిక సహాయం, కంప్యూటర్ శిక్షణ, నిరుద్యోగ యువతకు జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలను కూడా కొనసాగిస్తున్నట్లు వివరించారు.జంపన్న గారు చేస్తున్న సేవలతో మళ్లీ కంటి చూపు పొందుతున్నాం శిబిరానికి హాజరైన పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి సమస్యలకు సరైన చికిత్స చేయించుకోలేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో భూక్య జంపన్న ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం తమకు ఎంతో ఉపయోగపడుతోందని సంతోషం వ్యక్తం చేశారు.జంపన్న గారు ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల మాలాంటి పేదలకు కంటి పరీక్షలు, అవసరమైన ఆపరేషన్లు ఉచితంగా అందుతున్నాయి. గతంలో కంటి చూపు సమస్యలతో ఇబ్బందులు పడిన మాలాంటి వారికి మళ్లీ చూపు పొందే అవకాశం కలుగుతోంది. డబ్బులు ఖర్చు చేయలేని పరిస్థితుల్లో మాకు అండగా నిలుస్తూ, మా జీవితాల్లో వెలుగులు నింపుతున్న జంపన్న గారికి ఎప్పటికీ రుణపడి ఉంటాం అని లబ్ధిదారులు భావోద్వేగంగా పేర్కొన్నారు.పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, రాజకీయాలు కేవలం ఎన్నికలు, పదవులకే పరిమితం కాకూడదని, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండటమే నిజమైన ప్రజాసేవ అని స్పష్టం చేశారు. పేదలకు వైద్యం, విద్యార్థులకు చదువు, యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కొనసాగిస్తూ, ములుగు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.



యాదగిరిగుట్టలో ఘనంగా బిజెపి ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యశాల

పట్టభద్రులంతా బాధ్యతగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి: ఎమ్మెల్సీ సి.హెచ్. అంజిరెడ్డి

నిరుద్యోగుల హక్కుల సాధనకై బిజెపి పోరాటం: జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ సారథ్యంలో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ (మీజ) ఓటర్ల నమోదు కార్యశాల సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు (మీజ)సి.హెచ్. అంజిరెడ్డి హాజరై పార్టీ శ్రేణులకు మరియు పట్టభద్రులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్సీ సి.హెచ్. అంజిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అత్యంత చైతన్యవంతమైన విభాగం పట్టభద్రులని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ బాధ్యతగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన వంటి హామీలను గాలికి వదిలేసి యువతను వంచిస్తోందని మండిపడ్డారు. బిజెపి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి, అర్హులైన ప్రతి ఒక్కరితో ఓటరు నమోదు ఫారాలను పూర్తి చేయించి ఈ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కాదురి అచ్చయ్య, చంద మహేందర్, కొప్పుల యాదిరెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్, జిల్లా మీడియా కన్వీనర్ రామకృష్ణ,కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు వివిధ మోర్చాల అధ్యక్షులు దయ్యాల కుమార్, రామ్ చందర్, చెర్క వెంకటేష్,కస్తూరి మాధురి చంద్ర,మండలాల అధ్యక్షులు కర్రె ప్రవీణ్, రత్నపురం బలరాం, శీర్కా సురేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సదానంద గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు

గాంధీభవన్‌లో ఘనంగా బాధ్యతల స్వీకరణ కార్యక్రమం

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , అక్టోబర్ 15:



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు ఈ రోజు హైదరాబాద్‌లోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డితో పాటు మల్లారి శ్రీధర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నాగేందర్ గౌడ్, నవారు ప్రభాకర్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, డి. శ్రీనివాస్ గౌడ్, తిరుమలేష్ తదితరులు పాల్గొని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డికి అభినందనలు తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మధు యాష్కీ గౌడ్ ప్రమాణ స్వీకారానికి ఢిల్లీకి బయలుదేరిన మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)
అక్టోబర్ 15 న్యూస్



ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్‌గా శ్రీ మధు యాష్కీ గౌడ్ ఢిల్లీలో పదవీ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో, ఆయన ప్రమాణ స్వీకార కార్యక్ర మానికి హాజరయ్యేందుకు మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఢిల్లీకి బయలు దేరారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే దుకు రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి, డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనరాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పందుల వెంకట్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రటరీ బొక్క భూపాల్ రెడ్డి తదితర నాయకులు బయలుదేరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మధు యాష్కీ గౌడ్‌కు ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో ప్రొఫెషనల్స్‌ను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మధు యాష్కీ గౌడ్ పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బయలుదేరడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

బదిలీ పైన భువనగిరికి వచ్చిన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి సురేష్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి నూతనంగా బదిలిపై ఇన్స్పెక్టర్ గా విచ్చేసిన వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు కుతాడి సురేష్.

గంధమల్ల గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

గడపగడపకు తిరుగుతూ స్మార్ట్ రేషన్ కార్డులను అందచేసిన ఎమ్మెల్యే బీర్ల



ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో గురువారం రోజు మార్నింగ్ వాక్ నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య .గ్రామంలో ప్రధాన సమస్యలు,ప్రాజెక్ట్ లో భూముల కోల్పోయిన వారికి నష్టపరిహారం అందిందా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి ఎలా ఉంది, మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయో, క్షేత్రస్థాయిలో గ్రామంలో పర్యటించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నూతన స్మార్ట్ రేషన్ కార్డులను గడప గడప తిరుగుతూ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఐఐటీ హైదరాబాదును సందర్శించిన గీతం విద్యార్థులు

అధునాతన పరిశోధన, వర్ధమాన సాంకేతికతలపై ప్రత్యక్ష అవగాహన



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 15 :
అధునాతన పరిశోధన, వర్ధమాన సాంకేతికతలపై ప్రత్యక్ష అవగాహనకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని 33 మంది విద్యార్థులు, నలుగురు అధ్యాపకులతో కలిసి గురువారం ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదు (ఐఐటీహెచ్)ని సందర్శించారు. గీతం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, వారు ఐఐటీలోని మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాల పనితీరును పరిశీలించారు. శాస్త్రీయ, ఇంజనీరింగ్ ఆవిష్కరణపై విద్యార్థుల అవగాహనను విస్తృతం చేయడంతో పాటు (ఔజువీ) విద్య, పరిశోధనలలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ సందర్శన ముఖ్య లక్ష్యం. రోబోటిక్స్ ప్రయోగశాల, సాఫ్ట్ మ్యాటర్, మైక్రోస్విమ్మర్స్ ప్రయోగశాల, ఇన్నోవేషన్ హబ్, కాంక్రీట్ ప్రయోగశాల, విండ్ టన్నెల్ ప్రయోగశాల వంటి ఐదు కేంద్రాలను గీతం విద్యార్థుల బృందం సందర్శించింది. ఈ ప్రయోగశాలలు విద్యార్థులకు స్వయం ప్రతిపత్తి (అటానమస్) రోబోట్లు, డ్రోన్లు, నీటి అడుగున తనిఖీ వ్యవస్థలు, కృత్రిమ మైక్రోస్విమ్మర్లు, రాపిడ్ ప్రోటోటైపింగ్, త్రీడీ ప్రింటింగ్, అధునాతన కాంక్రీట్ సాంకేతికతలు, విండ్ టన్నెల్ పరీక్షలతో సహా అనేకరకాల అనువర్తనాలను పరిచయం చేశాయి. ఈ అనుభవాలు అత్యాధునిక పరిశోధనలు, విభిన్న ఇంజనీరింగ్ విభాగాలలో వాటి ఆచరణాత్మక అనువర్తనాలపై విలువైన అవగాహనను అందించాయి. ఈ సందర్శన తరగతి గదికి అతీతంగా ఒక సుసంపన్నమైన అభ్యాస అనుభవాన్ని అందించింది. ఇది శాస్త్రీయ జిజ్ఞాస, ఆవిష్కరణ, పరిశోధన-ఆధారిత ఆలోచనా విధానాన్ని పెంపొందించింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా, గీతం విశ్వవిద్యాలయంలోని మహిళా సాధికారత విభాగం ఉన్నత విద్య, శాస్త్రం, సాంకేతికత, అంతర్ విభాగ పరిశోధనలలో అవకాశాలను అన్వేషించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. ఈ సందర్శనలో అధ్యాపకులు డాక్టర్ కె. మల్లేశ్వరి, టి.రాజ్ ప్రియాంక, డాక్టర్ జ్యోతి రశ్మి నాయక్, డాక్టర్ సౌపర్ణి పాల్ పాల్గొన్నారు.

గీతంలో ప్రపంచ కూచిపూడి దినోత్సవం

'నాట్యోత్సవ 2026' పేరిట తన నాట్యశాస్త్ర కౌశలాన్ని ప్రదర్శించి, మన్ననలను అందుకున్న విద్యార్థులు



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 15

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని సంస్కృతి విద్యార్థి విభాగం గురువారం ప్రపంచ కూచిపూడి దినోత్సవాన్ని 'నాట్యోత్సవ 2026' పేరిట ఘనంగా జరుపుకుంది. పూజ్య గురువు, పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం, కూచిపూడిలో ఆయన చిరస్థాయిగా నిలిపిన వారసత్వానికి నివాళులు అర్పించారు. ప్రార్థనా గీతంతో ఆరంభమైన ఈ కార్యక్రమం మంగళంతో ముగిసింది. బ్రహ్మాంజలి, జతీస్వరం, మురుగ శబ్దం, భామాకలాపం, తరంగం వంటి సంప్రదాయ కూచిపూడి ప్రదర్శనల ద్వారా తొమ్మిది మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. అభిగ్న మురుగ శబ్దం యొక్క భావ వ్యక్తీకరణ ప్రదర్శన, భామాకలాపంలో సత్యభామగా హర్ష పోషించిన అభినయం ప్రేక్షకుల నుంచి ఉత్సాహభరితమైన ప్రశంసలను అందుకుంది. నాట్య నివేదన వ్యవస్థాపకుడు, ముఖ్య అతిథి గురువు చిరంజయ్ పొద్దార్ కూచిపూడిలో నైపుణ్యం సాధించడానికి అవసరమైన కఠిన శిక్షణ, అంకితభావాన్ని గుర్తుచేసుకున్నారు. తమ గురువు డాక్టర్ వెంపటి చిన సత్యం కళారూపానికి చేసిన అమూల్యమైన సహకారాన్ని బహుదా ప్రశంసిస్తూ, సంప్రదాయ కళలను నేర్చుకోవడానికి, సంరక్షించడానికి భక్తి అవసరమని ఉద్ఘాటించారు. ఈ వేడుకలలో విదుషి అంజు అరవింద్, విద్వాన్ ఆనందు మురళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపురారం వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా శ్యాంసుందర్ రెడ్డి



త్రిపురారం: అక్టోబర్ 15 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండల వార్డు మెంబర్ల ఫోరం కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గోపు శ్యాంసుందర్ రెడ్డి (11వ వార్డు, త్రిపురారం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్టేట్ కోఆర్డినేటర్ పోగుల నాగార్జున రెడ్డి అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గందె సైదయ్య, ప్రధాన కార్యదర్శులుగా మేఘ్య బాల నాయక్, సింగం అంజయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అవిరెండ్ల రవి, వాంకుడోత్ నాగు, మహిళా అధ్యక్షురాలిగా బొడ్డు నరసమ్మ, యూత్ అధ్యక్షుడిగా అవిరెండ్ల దుర్గాప్రసాద్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా పోగుల నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వార్డు సభ్యులకు నెలకు రూ.3,000 గౌరవ వేతనం, ఆరోగ్య బీమా, రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలని, అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలపై ప్రోటోకాల్ ప్రకారం వార్డు సభ్యుల పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు నూతన కమిటీ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే,

అక్టోబర్ 15 :



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ మహంకాళి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి కరుణాక టాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రకాష్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, మాణిక్ ప్రభు, మల్లేష్, వినోద్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కి ఘన నివాళి



పటాన్ చెరు ప్రతినిధి,

మీడియా టుడే, అక్టోబర్ 15 :

దివంగత రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల ఆయన కాంస్య విగ్రహానికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి వినమ్ర నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అత్యంత నిరుపేద కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి దేశానికి రాష్ట్రపతి అయ్యారని గుర్తు చేశారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, సీనియర్ నాయకులు పరమేష్, అశోక్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, ఆశమ్, కొండల్, శ్యాం, షకీల్, రామ్మోహన్, వీరారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

శాకంబరీ అలంకరణలో బాల త్రిపుర సుందరి దేవి

బసవేశ్వర శివాలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, గీసుగొండ,అక్టోబర్ 15:

గీసుగొండ మండల కేంద్రంలోని బసవేశ్వర శివాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో ఐదో రోజు గురువారం శ్రీ బాల త్రిపుర సుందరి దేవిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరీ అలంకరణలో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు యాదగిరి లక్ష్మీనారాయణ, బి. రమేష్, గుడిమెట్ల రాధా కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు యాదగిరి అశోక్, గీసుగొండ ఉప సర్పంచ్,ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కోట ప్రమోద్, టిగిరికారి శ్రీకాంత్, మహమ్మద్ సోని, యాదగిరి కుమార్, కోలా వేణు, పుల్లూరి రవి, వటుకుల రవీందర్ రెడ్డి,కోట నాగేష్, వీరాటి రాజిరెడ్డి, కోలా ప్రవీణ్, పొగాకు రాజన్న, నరిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు చండీ హోమం,మహా అన్నదానం

ఈ రోజు పవిత్ర శుక్రవారం ఆలయంలో చండీ హోమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

సాగునీటి కొరత కారణంగా ఎండిపోతున్న పంట నష్టం పై సమగ్ర సర్వే చేయాలి

పంట నష్టానికి గురైన రైతులకు నష్టపరిహారం అందించాలి

వ్యవసాయ పనులు లేక ఉపాధి కోల్పోయిన రైతు కూలీలకు వెంటనే కరువు భత్యం అందివ్వాలి

కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, అక్టోబర్ 15 (మీడియా టుడే)–:

కోదాడ నియోజకవర్గంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిపోతున్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ పక్షాన కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎల్ నినో ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రైతాంగం తీవ్ర కష్టాలు పడుతున్నప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం ముందుస్తు జాగ్రత్తలు తీసుకోలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. సూర్యాపేట కలెక్టరేట్ వద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎన్నో ఆశలతో పెట్టుబడులు పెట్టి, అప్పుల పాలై పంటలు సాగు చేస్తే, అవి కళ్లెదుటే ఎండిపోతుంటే గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తట్టుకోలేని రైతులు అప్పులు చేసి మరీ వాటర్ ట్యాంకర్లు, జనరేటర్లు తెచ్చుకుని పంటలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి కనికరం లేదన్నారు. ఎన్నికల వాగ్దానాల్లో చెప్పిన రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలు ఏవీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేక ఉపాధి కోల్పోయిన కూలీలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీ కూడా గాలికి కొట్టుకుపోయిందని మండిపడ్డారు. ప్రభుత్వం రైతుల ప్రాణాలు గాలికి వదిలేసి, విలాసాల కోసం, విదేశీ పర్యటనల కోసం, ఫుట్ బాల్ మ్యాచుల కోసం వందల కోట్లు వృధాగా ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఆ వృధా ఖర్చులను తగ్గించుకుని, ఇబ్బందుల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని హెచ్చరించారు. కనీసం ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి సామాన్య ప్రజల వైపు చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా కోదాడ నియోజకవర్గంలోని కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని మండలాలను కరువు మండలాలుగా తక్షణమే ప్రకటించాలి. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పారదర్శకంగా పంట నష్టంపై సమగ్ర అంచనా వేసి ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం ప్రకటించి, అప్పుల పాలైన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి. వ్యవసాయ పనులు లేక పూటగడవని పరిస్థితుల్లో ఉన్న రైతు కూలీలకు కరువు భత్యం లేదా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలనీ కోరుతూ ప్రభుత్వం, జిల్లా అధికారులు వెంటనే స్పందించి రైతాంగానికి, కూలీలకు భరోసా కల్పించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

మీడియా టుడే , అక్టోబర్ 15 :

హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని మూడు జిల్లాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల అధికారులతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు పకడ్బంది ఏర్పాట్లు చేయడంతో పాటు, అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు సహాయక పరికరాలు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. బతుకమ్మ వేడుకలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి:గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం ఈజీఎస్ కింద బతుకమ్మ ఘాట్ల వద్ద శుభ్రత, మట్టి పనులు, ఇతర అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఏర్పాట్ల విషయంలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.దివ్యాంగులు, వృద్ధులకు సహాయక పరికరాల పంపిణీపై ప్రత్యేక దృష్టి. హుస్నాబాద్ నియోజకవర్గంలో దివ్యాంగులు, వృద్ధులకు సహాయక పరికరాల పంపిణీ కోసం ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ప్రత్యేక శిబిరాల నిర్వహణపై సమాచారం క్షేత్రస్థాయి వరకు చేరిందా? అనే అంశాలపై మంత్రి అధికారులను ఆరా తీశారు.గ్రామాల్లో డప్పు చాటింపుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు అందించే సహాయక పరికరాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఒక్క అర్హుడైన లబ్ధిదారుడు కూడా మిస్ కాకుండా గుర్తించి, ప్రతి ఒక్కరికీ సహాయక పరికరాలు అందేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లాలో రెండు మండలాలకు ఒక రోజు, హనుమకొండ

పేరెడు నంబర్ 1, 2, కోనేరు మెట్ల బావికి సర్వే నిర్వహించాలి

భూములు అన్యాక్రాంతం కాకుండా హద్దులు ఏర్పాటు చేయాలి

- తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి




బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 15:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని పేరెడు నంబర్ 1, పేరెడు నంబర్ 2తో పాటు కోనేరు మెట్ల బావికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించి, వాటి హద్దులను గుర్తించి ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్ చిన్న అప్పలనాయుడును కోరారు.ఈ మేరకు గురువారం మహేశ్వరం తహసీల్దార్ చిన్న అప్పలనాయుడును కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. పేరెడు నంబర్ 1, పేరెడు నంబర్ 2, కోనేరు మెట్ల బావికి సంబంధించిన భూములపై సర్వే నిర్వహించి, వాటి అసలు విస్తీర్ణం, హద్దులను గుర్తించాలని కోరారు. భవిష్యత్తులో ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ రికార్డుల ప్రకారం భూముల వివరాలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం ద్వారా హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని నాయకులు అధికారులను కోరారు. సంబంధిత భూములను పరిరక్షించేందుకు రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామ 10వ వార్డు ఇన్‌చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సీ ఏ ల విద్యార్హతలు వెల్లడించాలి

ప్రభుత్వ మెమోలు, మార్గదర్శకాల ప్రతులు అందించాలి: కాట కుమారస్వామి



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,

చెన్నారావు పేట, అక్టోబర్ 14

మహిళా సంఘాల పథకాల అర్హతలు, రుణ సదుపాయాలు, సిబ్బంది విద్యార్హతలపై పూర్తి వివరాలు వెల్లడించాలని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి డిమాండ్ చేశారు.చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన కాట విమల సమాచార హక్కు చట్టం--2005 కింద మహిళా సంఘాలకు సంబంధించిన పలు అంశాలపై దరఖాస్తు సమర్పించారు. ఈ దరఖాస్తును సంబంధిత శాఖ పరిధిలోకి వస్తుందని పేర్కొంటూ సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 6(3) ప్రకారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు బదిలీ చేసినట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ వెల్లడించింది.చెన్నారావుపేట మండలంలో పనిచేస్తున్న మహిళా సంఘాల సీ ఏ ల విద్యార్హతలు, నియామక అర్హతలు, విధులు, బాధ్యతలతో పాటు ప్రభుత్వ ఉత్తర్వులు, మెమోలు, సెర్ప్ మార్గదర్శకాల ధ్రువీకరించిన ప్రతులు అందించాలని కాట కుమారస్వామి కోరారు. స్త్రీనిధి రుణాలు, బ్యాంకు లింకేజీ, ఇందిరా మహిళా శక్తి పథకాల అర్హతలకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని అన్నారు.ప్రజలకు ప్రభుత్వ పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు పారదర్శకంగా సమాచారం అందించాలని, కోరిన వివరాలు అందకపోతే చట్టప్రకారం మొదటి అప్పీల్‌తో సహా అందుబాటులో ఉన్న పరిష్కార మార్గాలను ఆశ్రయిస్తామని తెలిపారు.

కొమ్మాయిగూడెం గ్రామ పెద్దకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 15:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ 5వ వార్డుకు చెందిన వీరవాళ్ళ లింగస్వామి గౌడ్ కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పావన్న గీత యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల (కప్పల రవికుమార్) ఆధ్వర్యంలో లింగస్వామి గౌడ్ ని శాలువాతో సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్త వెంకన్న గౌడ్,బోయపల్లి నాగరాజు గౌడ్,అడ్వకేట్ గోపగోని వెంకటేష్ గౌడ్, గోలి ఉమేష్ గౌడ్,వీరమల్ల శంకర్ గౌడ్,జిల్లెల్ల నాగరాజు యాదవ్, వీరమల్ల సంపత్ గౌడ్, వీరమల్ల నరేష్ గౌడ్,ఎర్ర యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పారిజాత నరసింహారెడ్డి పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 15 :

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గా పారిజాత నరసింహారెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గెలుపు ఓటములకు భయపడలేదు అమిత్ షా రాకముందు కూడా కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది అంటున్నారు ప్రజాస్వా మ్యంలో స్వతంత్ర ఉద్యమంతో సహా అనేక చారిత్రాత్మక నిర్ణయాలు స్వాతంత్రం వచ్చిన తర్వాత తినడానికి తిండి లేని సమయంలో దేశం వాళ్లు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బయటకు పంపే స్తోమత ఏర్పడింది.నిరుద్యోగ సమస్య నుండి లక్షలాది ఉద్యోగాలు సృష్టించే అనేక పరిశ్రమలు నవరతన్ కంపెనీలు, విద్యాసంస్థలు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే ప్రపంచంలో టాప్ 100 కంపెనీలకు సీఈవోలుగా భారతదేశం పౌరులు ఉన్నారంటే దానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి కి నిదర్శనం.భారత అభివృద్ధికి పునాదులు వేసి, రాజ్యాంగాన్ని కాపాడుతూ స్వయం ప్రతిపత్తిగల సంస్థలకు ఎక్కడ ఇబ్బందులు కలగకూడదని ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ఉంది కాబట్టి గెలిచిన ఓడిన ప్రజలతో కాంగ్రెస్ పార్టీ ఉంది.తెలంగాణ లో కూడా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం పార్టీ కార్యక్రమాలను తీసుకుపోతున్నాం అన్నారు.

కరీంనగర్ లయన్స్ క్లబ్ సభ్యుల ప్రోత్సాహంతో నేత్రదానం

గంటా రమణయ్య కుటుంబ సభ్యుల గొప్ప నిర్ణయం.



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

మీడియా టుడే , అక్టోబర్ 15 :

కరీంనగర్ నగరంలోని పాతబజార్ ప్రాంతంలో నివసిస్తున్న దివంగత గంటా రమణయ్య (65 ఏళ్లు) మరణానంతరం వారి కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు రావడం అభినందనీయం. మానవత్వం, కరుణ మరియు సమాజ సేవ అనే గొప్ప సందేశాన్ని చాటిచెప్పినందుకు కరీంనగర్ లయన్స్ క్లబ్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.కరీంనగర్‌లోని మెడికోవర్ హాస్పిటల్స్‌లో ఆయన కన్నుమూసిన తర్వాత, కోల అన్నారెడ్డి మరియు మ్యాదం శివకాంత్ పటేల్ కుటుంబ సభ్యులను ప్రోత్సహించి, ఈ గొప్ప నిర్ణయం తీసుకునేలా ప్రేరేపించారు. వైద్య బృందం సహకారంతో మరియు ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రతినిధి గాజుల సతీష్ సమన్వయంతో నేత్రదాన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. దీని ద్వారా చూపు కోల్పోయిన వారికి తిరిగి దృష్టిని ప్రసాదించే అవకాశం కలిగింది. దివంగతుల కుటుంబ సభ్యులలో ఆయన భార్య గంటా రమ, కుమారుడు గంటా వంశీ, కోడలు గంటా అర్చన, అవుతూరి కవిత-రంజిత్, ఆకుల వీణ-యాదయ్య, డాక్టర్ అవుతూరి మీరా, డాక్టర్ అవుతూరి కిషన్, కోల అన్నారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉన్నారు. తమ వ్యక్తిగత దుఃఖ సమయంలోనూ కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ ఉదారమైన నిర్ణయం సమాజానికి ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుంది.ఈ నేత్రదాన కార్యక్రమం, నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని మరియు కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్న వారికి అండగా నిలవాల్సిన ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, ప్రజలందరూ ముందుకు వచ్చి నేత్రదానానికి ప్రతిజ్ఞ చేయాలని కరీంనగర్ లయన్స్ క్లబ్ కోరుతోంది.క్లబ్ సభ్యులు దివంగతుల కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి మానవతా దృక్పథాన్ని అభినందిస్తున్నారు. అలాగే, కుటుంబ సభ్యులను ప్రోత్సహించి, నేత్రదానం అనే ఈ గొప్ప కార్యాన్ని ముందుకు తీసుకెళ్లినందుకు కోల అన్నారెడ్డి , చింతల కిషన్, మ్యాదం శివకాంత్ పటేల్ కృషిని క్లబ్ ప్రత్యేకంగా అభినందిస్తోంది.

భూ రీ సర్వేలో పారపాట్లకు తావివ్వొద్దు

కరకగూడెం పీహెచ్‌సీలో వైద్యాధికారి గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం.. ఛార్జ్ మెమోకు ఆదేశం



కరకగూడెం, అక్టోబర్ 15, (మీడియా టుడే):
భూ రీ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తూ, రైతుల భూముల హక్కులు, సరిహద్దులను కచ్చితంగా నిర్ధారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం కరకగూడెం మండలం బట్టుపల్లిలో భూ రీ సర్వే పనులను పరిశీలించిన ఆయన, అనంతరం కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 1,160 ఎకరాల్లో భూ రీ సర్వేబిబట్టుపల్లి రెవెన్యూ పరిధిలో సుమారు 1,160 ఎకరాల్లో కొనసాగుతున్న భూ రీ సర్వే పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. డీజీపీఎస్, జీఎన్ఎస్ఎస్ రోవర్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలతో భూముల సరిహద్దులను గుర్తిస్తున్నట్లు అధికారులు వివరించారు. సర్వే నంబర్ల వారీగా హద్దులను పరిశీలిస్తూ, అటవీ భూములు, రైతుల పట్టా భూముల మధ్య సరిహద్దు రాళ్ల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు.రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారి పట్టా పుస్తకాలను పరిశీలించారు. క్షేత్రస్థాయి కొలతలను రెవెన్యూ రికార్డులు, పట్టా వివరాలతో సరిపోల్చి భూముల హక్కులను నిర్ధారించాలని సూచించారు. కొండ ప్రాంతాలు, దట్టమైన చెట్ల వల్ల శాటిలైట్ సిగ్నల్ సమస్యలు ఎదురైనా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి సరిహద్దు బిందువులను కచ్చితంగా నమోదు చేయాలన్నారు.అటవీ, రెవెన్యూ, సర్వే శాఖలు సమన్వయంతో పనిచేస్తూ రైతుల హక్కులకు భంగం కలగకుండా సర్వే పూర్తి చేయాలని, రైతుల సందేహాలు, సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించి భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.వైద్యాధికారి గైర్హాజరుపై ఆగ్రహంలిఅనంతరం కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ రవితేజ విధులకు హాజరుకాకపోవడంపై ఆరా తీశారు. ఆయన గైర్హాజరుకు సంబంధించి సిబ్బంది పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో అసహనం వ్యక్తం చేసి, వైద్యాధికారికి ఛార్జ్ మెమో జారీ చేయాలని ఆదేశించారు. సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుదు సమాధానాలు ఇచ్చిన ఇద్దరు అవుట్‌సోర్సింగ్ జీఎన్ఎంలను విధుల నుంచి తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించడం వైద్యులు, సిబ్బంది బాధ్యతని స్పష్టం చేశారు. విధులకు సమయానికి హాజరై బాధ్యతాయుతంగా పనిచేయాలని, వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని ఆదేశించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ కాంతయ్య, సర్వేయర్ సందీప్, బట్టుపల్లి సర్పంచ్ తోలేం రమాదేవి, రెవెన్యూ, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాప్రా చెరువు అభివృద్ధిలో హైడ్రా

వలస పక్షులకు ఆవాసంగా మార్చేందుకు చర్యలు -రూ.35 కోట్లతో కాప్రా చెరువు పునరుద్ధరణ పనులు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 15:
కాప్రా చెరువు మళ్లీ కళకళలాడేలా.. పునరుద్ధరణ పనులను హైడ్రా శరవేగంగా చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన వెట్‌ల్యాండ్స్‌లో ఒకటిగా విరాజిల్లి.. వలస పక్షులకు ఆవాసంగా ఉండే ఈ చెరువుకు పూర్వ వైభవం తెచ్చేలా హైడ్రా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. సకల జీవకోటికీ ప్రాణాధరంగా.. జీవ వైవిధ్యం పెంపొందించేలా హైడ్రా పనులు సాగుతున్నాయి. 112 ఎకరాల మేర విస్తరించిన చెరువులో రైతులకు చెందిన భూములున్నాయి. హైడ్రా చెరువుల అభివృద్ధిని చూసిన స్థానిక రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కాప్రా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని 70 ఎకరాలను చెరువు అభివృద్ధికి అప్పగించారు. నేరుగా హైడ్రా కమిషనర్‌ను కలిసి ఈ మేరకు ఆమోద పత్రాన్ని అందజేశారు. అంతే నిబద్ధతతో కాప్రా చెరువును హైడ్రా అభివృద్ధి చేస్తోంది. దాదాపు 60 శాతం చెరువు అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఈ చెరువు అభివృద్ధి పనులను చూడడానికి స్థానికులు వస్తున్నారు. ఒకప్పుడు చుట్టుపక్కల ప్రజల జీవనంతో.. పక్షుల కిలకిలరావాలతో మమేకమైన కాప్రా చెరువు హైడ్రా రెండో దశలో అభివృద్ధి చేస్తున్న 14 చెరువుల్లో ఒకటి. 112.80 ఎకరాల ఎఫ్‌టీఎల్ విస్తీర్ణం కలిగిన కాప్రా చెరువు అభివృద్ధికి దాదాపు రూ.35 కోట్లను వెచ్చిస్తున్నారు.

జీవవైవిధ్యానికి చిరునామా కాప్రా చెరువు
జీవ వైవిద్యానికి ప్రతీకగా చరిత్రకెక్కిన కాప్రా చెరువు.. సాధారణ నీటి వనరు మాత్రమే కాదు.. నగర పర్యావరణ సమతుల్యతకు కీలకమైన వెట్‌ల్యాండ్ అని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఈ వెట్‌ల్యాండ్‌కు ఆస్ట్రేలియా, యూరప్‌తో పాటు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే 470కుపైగా వలస పక్షులకు ఆవాసంగా కాప్రా చెరువు నిలుస్తోంది. నీటి నిల్వతో పాటు పక్షులు, జలచరాలు, వృక్షజాలానికి అనుకూలమైన సహజ వాతావరణాన్ని అందిస్తున్న ఈ చెరువు జీవవైవిధ్య పరిరక్షణలో కీలకంగా ఉంది. అందువల్ల కాప్రా చెరువు అభివృద్ధి పనుల్లో సుందరీకరణతో పాటు దాని సహజ పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు హైడ్రా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. చెరువు అభివృద్ధి అంటే కేవలం అందంగా తీర్చిదిద్దడం మాత్రమే కాదు.. చెరువును భవిష్యత్ తరాలకు భద్రంగా అందించడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి.

ప్రకృతికి పెద్ద పీట వేస్తూ హైడ్రా పనులు..
భారీ వర్షాల సమయంలో వరదల నివారణ, భూగర్భ జలాల పెంపు, చేపలు, పక్షులు, ఉభయచరాలు, ఇతర జలచరాలకు ఆవాసంగా... జీవవైవిధ్య పరిరక్షణ, నీటిలోని కాలుష్య పదార్థాలు, మలినాలను సహజసిద్ధంగా వడపోతకు అనువుగా పూడిక తొలగింపు, వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ ఇలా వెట్ ల్యాండ్(చిత్తడి నేలల) ప్రాధాన్యతలన్నీ కలగలిపేలా చెరువును హైడ్రా అభివృద్ధి చేస్తోంది. అంతే కాకుండా..ప్రజలందరికీ అన్ని విధాలా ఉపయోగపడేల..



చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పటిష్టమైన ఫెన్సింగ్, ఇన్‌లెట్, ఔట్‌లెట్ వ్యవస్థల అభివృద్ధి చేస్తోంది. పెద్దమొత్తంలో వరద నీరు నిలిచేలా లోతును పెంచుతున్నారు. ఉదయం వాకింగ్‌కు వచ్చే వారు.. సాయంత్రం చెరువు గాలిని ఆస్వాదించే కుటుంబాలు.. పిల్లలతో ప్రశాంతంగా గడిపే స్థానికులు.. ఇలా కాప్రా చెరువు మళ్లీ ప్రజల జీవితంలో ఒక భాగంగా మారేలా పనులు కొనసాగుతున్నాయి. చెరువు చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తున్నారు. చెరువు పరిధి పరిరక్షణతో పాటు భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఒకవైపు చెరువు పరిరక్షణ.. మరోవైపు వర్షపు నీటిని చెరువులోకి చేర్చేలా మెరుగైన నీటి ప్రవాహ వ్యవస్థ.. ఇంకోవైపు ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం.. ఈ మూడు లక్ష్యాలతో కాప్రా చెరువు రూపుదిద్దుకుంటోంది.

అస్తవ్యస్తంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు!

పనుల కోసం తవ్వి అలాగే వదిలేయడంపై స్థానికుల ఆందోళన

ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన



కోదాడ, అక్టోబర్ 15 (మీడియా టుడే)-:
కోదాడ పట్టణంలోని 22వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రోడ్డు తవ్వకాలు చేపట్టి, అనంతరం ఆ ప్రాంతాన్ని సక్రమంగా పూడ్చకుండా అలాగే వదిలేసినట్లు కనిపిస్తోంది. దీంతో తవ్విన ప్రదేశంలో రాళ్లు, మట్టి పేరుకుపోయి అపరిశుభ్రంగా మారింది. సంబంధిత పనులు పూర్తయిన తర్వాత కూడా ప్రదేశాన్ని సరిచేయకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తవ్విన ప్రాంతాన్ని సక్రమంగా పూడ్చి, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రాళ్లు చెల్లాచెదురుగా ఉండటంతో పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి 22వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, తవ్విన చోటును వెంటనే సరిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

సుడిదోమ నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు



మణుగూరు, అక్టోబర్ 15(మీడియా టుడే):
మణుగూరు మండలం అగ్రహారం గ్రామంలో సుడిదోమ ఆశించిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి వి. రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణరావు పరిశీలించారు. రైతులు ఇథానబోయిన వెంకన్న, మేకల రాములు సాగు చేస్తున్న వరి పంటను పరిశీలించి, చీడపీడల నివారణకు పలు సూచనలు చేశారు.వరి పొలాల్లో గాలి, వెలుతురు సక్రమంగా ప్రసరించేందుకు ప్రతి 8--10 వరుసల తర్వాత 30 సెంటీమీటర్ల వెడల్పుతో ఖాళీ బాటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నత్రజని ఎరువులను సిఫార్సు చేసిన మోతాదులో విడతలవారీగా మాత్రమే వినియోగించాలని తెలిపారు.సుడిదోమ ఉధృతిని బట్టి వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఆమోదిత పురుగుమందుల్లో ఏదో ఒకదానిని సిఫార్సు చేసిన మోతాదులో వినియోగించాలని చెప్పారు. ఒకేసారి పలు రకాల పురుగుమందులను కలిపి పిచికారీ చేయకూడదని రైతులకు స్పష్టం చేశారు.సుడిదోమ నివారణకు సూచించిన పురుగుమందులు:బుప్రోఫెజిన్ 25% ఎస్‌సీ -- 400 మి.లీ.పైమెట్రోజిన్ 50% డబ్ల్యూజీ -- 120 గ్రాములు.డైనోటెఫ్యూరాన్ 20% ఎస్‌జీ -- ఎకరానికి 80 గ్రాములు. ఇమిడాక్లోప్రిడ్ 17.8% ఎస్‌ఎల్ -- 100 మి.లీ. థయామెథాక్సామ్ 25% డబ్ల్యూజీ -- ఎకరానికి 80 గ్రాములు.ట్రైఫ్లూమెజోపైరిమ్ 10% ఎస్‌సీ -- ఎకరానికి 94 మి.లీ.పురుగుమందులను పంటలో సుడిదోమ ఉధృతి, మందు లేబుల్‌పై సూచించిన మోతాదు ఆధారంగా, వ్యవసాయ అధికారుల సలహాతోనే వినియోగించాలని సూచించారు. రైతులు పంటను తరచూ పరిశీలిస్తూ సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని అధికారులు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

మాజీ కౌన్సిలర్ దేవోజు సదానందం

నర్సంపేట అక్టోబర్ 15(మీడియాటుడే న్యూస్)



నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మాజీ కౌన్సిలర్ దేవోజు సదానందం, పట్టణ యూత్ నాయకులు దేవోజు హేమంత్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, ఓటు నమోదు ప్రక్రియను కొనసాగిస్తున్నారు .ఇప్పటివరకు పలువురు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు కోసం నమోదు చేసుకున్నారని వారు తెలిపారు. ఇప్పటికే ఓటు నమోదు చేసుకున్న వారు తమ డిగ్రీ మెమో, ఆధార్ కార్డు ఒరిజినల్ పత్రాలను అందించాలని సూచించారు.అందిన పత్రాలకు గెజిటెడ్ అధికారి సంతకం చేయించి, సంబంధిత ఎమ్మార్వో కార్యాలయం ద్వారా ఓటు నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా సహకరిస్తామని తెలిపారు.ఎమ్మెల్సీ ఓటుకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను కింది నంబర్లకు మెసేజ్ ద్వారా పంపవచ్చని పేర్కొన్నారు.9963560038789306518 3 పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ దేవోజు సదానందం, నర్సంపేట పట్టణ యూత్ నాయకులు దేవోజు హేమంత్ కోరారు.

గల్లీ గల్లీకీ బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు!

నారాయణఖేడ్:



నారాయణఖేడ్ నియోజకవర్గంలో బెల్ట్ షాపుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. పట్టణంతో పాటు పలు గ్రామాల్లో గల్లీ గల్లీలో అనధికారికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా యన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రధానంగా గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, నివాస ప్రాంతాలకు సమీపంలోనే మద్యం అందుబాటులోకి వస్తుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక మద్యం దుకాణాలు ఉన్నప్పటికీ వాటికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.అందుబాటులోనే మద్యం.. ఇబ్బందుల్లో కుటుంబాలుబెల్ట్ షాపుల కారణంగా మద్యం సులభంగా లభిస్తుండటంతో యువత, కార్మికులు మద్యానికి బానిసలవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మద్యం విక్రయాలు సాగుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలు, ప్రార్థనా స్థలాలు, నివాస ప్రాంతాలకు సమీపంలోనే విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.మద్యం సేవించి రోడ్లపై గొడవలు, వాహనాలు నడపడం వంటి ఘటనలతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల ఆదాయంలో పెద్ద మొత్తంలో డబ్బు మద్యానికి వెళ్తుండటంతో కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని చెబుతున్నారు.

అధికారుల నిఘా ఎక్కడ?
బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ప్రాంతాలను గుర్తించి తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.గల్లీ గల్లీకీ మద్యం అందుబాటులోకి వస్తున్న పరిస్థితికి అడ్డుకట్ట వేసి, అక్రమ మద్యం విక్రయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

చేనేత వస్త్రాల బ్యాగును అప్పగించడం జరిగింది



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 15:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండలం జనంపల్లి రోడ్డులో చేనేత వస్త్రాల బ్యాగు పోగొట్టుకున్న వ్యక్తి సంగిశెట్టి భాస్కర్ గా తెలిసి వారికి 50 వేల రూపాయల విలువైన చేనేత వస్త్ర చీరల బ్యాగును ఒకటో వార్డు సభ్యులు జాడ సంతోష్ పోషబోయిన మల్లేశం సమక్షంలో చేనేత వృత్తిదారునికి అప్పగించారు. సంగిశెట్టి భాస్కర్ పోయిన బ్యాగు దొరికినందుకు సంతోషించి జాడ సంతోష్ కు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

రామన్నపేట సర్పంచును పరామర్శించిన అబ్రహం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 15:రామన్నపేట,ప్రతినిధి
హైదరాబాదులో ఈ మధ్యకాలంలో కాలు విరిగి ఆపరేషన్ చేయించుకున్న రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్న డిసిసి సెక్రటరీ కొత్తపల్లి అబ్రహం కుమార్ దంపతులు, వారు త్వరగా కోలుకొని రామన్నపేట ప్రజలకు సేవలు అందించాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నానని వారు అన్నారు.

అణగారిన వర్గాల ఆత్మ గౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడు పండగ సాయన్న



మక్తల్ మండలం ముస్లాయిపల్లి లో పండగ సాయన్న విగ్రహావిష్కరణ చెసినా రాష్ట్ర క్రీడా, పాడి పశు సంవర్ధక,మత్స్య, యువజన సర్వేసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ మీడియా టుడే ప్రతినిధి: పండగ సాయన్న భూసామ్య ధోపిడి,సమాజిక అసమానతల కు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.గురువారం మక్తల్ మండలం ముస్లాయిపల్లి లో పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్నిరాష్ట్ర క్రీడా, పాడి పశు సంవర్ధక,మత్స్య, యువజన సర్వేసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభిశేచారు.ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతు నిజాం నిరంకుశ పాలనకు ఎధురోడ్డి పోరాడినా పాలమూరు బిడ్డ పండగ సాయన్న అని, 19 వ శతాబ్దంలో సమాజిక అసమనతలు,భూసామ్య ధోపిడి ,అదికారుల ధౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజా వీరుడు పండగ సయన్నా మంత్రి శ్రీహరి కొనియాడారు..ముస్లాయిపల్లి లో పండగ సాయన్న విగ్రహావిష్కరణ చేయడం అభినశేదీయశే అని గ్రామాయువకులు, మహిళలు, జ విద్యార్థులు అయనను ఆదర్శంగా చెసుకోని సమాజశే లో స్పూర్తిగా నిలవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్మన్ మనస హన్మంతు, ముస్లాయిపల్లి మహిళలు, పెద్దలు, యువకులు, విద్యార్థులు తధితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తల్లి, బిడ్డ ఆరోగ్యమే లక్ష్యం

- మణుగూరు పీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమం

మణుగూరు, అక్టోబర్ 15(మీడియా టుడే)



మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో డాక్టర్ ఉమాదేవి సమక్షంలో గురువారం గర్భిణుల కోసం యాంటీనేటల్ కేర్ (ఏఎన్‌సీ) క్లినిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించి తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు అందించారు.గర్భధారణ సమయంలో సమతుల ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనలు పాటించడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం, సాధారణ ప్రసవానికి అనుకూలమైన వ్యాయామాలపై అవగాహన కల్పించారు. అలాగే సురక్షిత ప్రసవం కోసం ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవడం ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సబ్బుతో సరైన పద్ధతిలో చేతులు కడుక్కోవడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరికీ అవసరమని వివరించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొని గర్భిణులకు ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియ

అర్హులైన వారు బి ఎల్ ఓ లకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 15
ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 15.10.2026 (గురువారం), 16.10.2026 (శుక్రవారం) ప్రత్యేక శిబిరాలు కొనసాగుతుండగా, తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల నంబర్ 278, 279లో ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఫారం-6 ద్వారా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఆరా తీయగా, మొత్తం 12 దరఖాస్తులు వచ్చినట్లు బూత్ లెవల్ అధికారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా నూతన ఓటర్ నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 16.10.2026 (శుక్రవారం) ప్రత్యేక శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. మొదటిసారి ఓటర్లుగా నమోదు చేసుకోవాలనుకునే యువత తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడానికి 'ఫారం-6' ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పైన పేర్కొన్న రోజుల్లో సంబంధిత బీ ఎల్ ఓ లు బీ ఎల్ ఏ లు ఆయా నిర్దేశిత కేంద్రాలలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి ఓటు హక్కు పునాది వంటిదన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో శ్రీధర్ బాబు, ఇంచార్జి తహసీల్దార్ మురళి, సర్పంచ్ చిలువేరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి జానారెడ్డి

త్రిపురారం: అక్టోబర్ 15 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)
త్రిపురారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అలంపల్లి జానయ్య, మాజీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల వెంకట్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆవిరెండ్ల వీరయ్య, మాజీ ఎంపీటీసీ అంబటి రాము, రవినాయక్, సత్యనారాయణ, రాజు, బాలు, మంగ్త తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శుక్రవారం, ఆక్టోబర్16, 2026

గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా నూతన దుస్తులను అందచేసిన సర్పంచ్ మంజుల

ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల పరశురాములు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి గురువారం రోజు దసరా పండుగను పురస్కరించుకుని నూతన దుస్తులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బత్తిని నరేష్, వార్డు సభ్యులు కానుగంటి బాల రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగుల రాఘవేందర్,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. ఈకార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి రెడ్‌క్రాస్ సేవలు ఎంతో అవసరం

-పేదలకు నాణ్యమైన వైద్య సేవలందించేందుకు డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు.

-టీటీడీ కల్యాణ మండపం సమీపంలో అత్యాధునిక భవన నిర్మాణానికి స్థలం.

-నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



మహబూబ్ నగర్, అక్టోబర్ 15(మీడియా టుడే):- సమాజంలో వచ్చే ఆపత్కాలంలో ప్రజలకు అండగా నిలుస్తూ, సమాజానికి రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న మానవీయ సేవలు వెలకట్టలేనివని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ రెడ్‌క్రాస్ సొసైటీని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. స్థానిక తెలంగాణ చౌరస్తా సమీపంలోని రెడ్‌క్రాస్ భవన్‌లో గురువారం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు పొందిన రెడ్‌క్రాస్ సొసైటీకి ఘనమైన చరిత్ర, ప్రత్యేకమైన ప్రతిష్ట ఉన్నాయని పేర్కొన్నారు. ఆ ప్రతిష్టను మరింత పెంపొందించేలా నూతన కార్యవర్గ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. నిస్వార్థ సేవలను విస్తృతం చేస్తూ మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్ విభాగాన్ని దేశానికే రోల్ మోడల్‌గా నిలపాలని సూచించారు. రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తృతం చేసేందుకు నగరంలోని టీటీడీ కల్యాణ మండపం సమీపంలో అన్ని ఆధునిక సదుపాయాలతో విశాలమైన భవనాన్ని నిర్మించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య పరీక్షలు అందించేందుకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అత్యాధునిక డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రజలకు వైద్య, మానవతా సేవలను నిరంతరం అందిస్తూ, అవసరమైన వారికి అండగా నిలవడమే లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై రెడ్‌క్రాస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, చైర్మన్ రవికుమార్, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, నాయకులు రియజుద్దీన్ , సతీష్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

గణేష్‌పాడు గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 15 (మీడియా టుడే):



దామరచర్ల మండలం గణేష్‌పాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి అడుగు పెడుతున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటూ నూతన గృహాల్లో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

నాగల్‌గిద్ద మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశం



నారాయణఖేడ్ : మండలంలోని గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశించారు. గురువారం నాగల్‌గిద్ద మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం, నీటి నిల్వలపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. ప్రతి గ్రామంలో నీటి సరఫరా వ్యవస్థలను, విద్యుత్ మౌలిక సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని, అభివృద్ధి పనుల్లో సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మౌలిక వసతుల కల్పన, తాగునీటి సరఫరా, విద్యుత్ నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

1.2 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడిన టీజీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 15:



తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్‌పీడీసీఎల్)కు చెందిన ఒక అసిస్టెంట్ ఇంజనీర్,అక్టోబర్ 15, 2026న హైదరాబాద్‌లో రూ. 1.2 లక్షల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ)కి పట్టుబడ్డాడు. ఏసీబీ అధికారుల ప్రకారం, సంతోష్ నగర్ సబ్-డివిజన్‌లోని మదన్నపేట సెక్షన్‌లో పనిచేస్తున్న నిందితుడు పండాల సంధ్య రాకేష్, పాత, పనిచేయని మీటర్ల స్థానంలో ఆరు కొత్త విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు దాఖలు చేసిన దరఖాస్తును ఆమోదించినందుకు ప్రతిఫలంగా ఒక ఫిర్యాదిదారుడి నుంచి ఈ డబ్బును డిమాండ్ చేశాడు.

ఇంజనీర్ నుంచి రూ. 1.2 లక్షలు స్వాధీనం చేసుకున్న ఏసీబీ

ఏసీబీ సిటీ రేంజ్ -2 అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారని తెలిపింది. అతని సూచన మేరకు అతని వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అక్రమ ప్రయోజనం పొందేందుకు ఆ అధికారి అనుచితంగా, నిజాయితీ లేకుండా వ్యవహరించాడని ఏజెన్సీ పేర్కొంది.

కోర్టు రిమాండ్ మరియు దర్యాప్తు

నిందితుడిని జ్యుడిషియల్ రిమాండ్ కోసం హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న అవినీతి నిరోధక చట్టం మరియు ఏసీబీ చట్టం కింద కేసుల ప్రధాన ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది.

ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేసే విధానం

ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు డిమాండ్ చేస్తున్నట్లయితే, తమ టోల్-ఫ్రీ నంబర్ 1064 ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యూరో ప్రజలకు విజ్ఞప్తి చేసింది. 9440446106 నంబరు గల వాట్సాప్ నంబర్, తెలంగాణ ఏసీబీ ఫేస్‌బుక్ పేజీ మరియు ట్విట్టర్ ఏవశ్రీఖఅస్తుఖఝాజదీ ద్వారా కూడా ఫిర్యాదులను సమర్పించవచ్చు. ఫిర్యాదుదారుడి గుర్తింపును గోప్యంగా ఉంచుతామని బ్యూరో తెలిపింది.

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ, అక్టోబర్ 15 (మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన 150 మంది లబ్ధిదారులకు మొత్తం కోటి యాభై లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆడబిడ్డల వివాహాల సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు, ఇంచార్జులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

DMFT నిధులతో పశువైద్య పశుసంవర్ధక శాఖ పశు ఆరోగ్య ఫలదీకరణ శిబిరం

నడిగూడెం, అక్టోబర్ 15. మీడియా టుడే;



నడిగూడెం మండలం వల్లాపురం గ్రామంలో ఈ రోజుణవీఖీ నిధులతో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ పశు ఆరోగ్య మరియు ఫలదీకరణ శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సరిత లక్ష్మణ్ గారు పాల్గొని పశువైద్య శిబిరాలను అందరు వినియోగించు కోవాలి అని కోరారు. ఈరోజు కార్యక్రమం లో ఎదకు రాని మరియు చూలి కట్టని పశువులకు చికిత్స చేయడం జరిగినది. దూడలకు నట్టలమందు మరియు కాల్షియం టానిక్ లు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డా. యం. రవి కుమార్, సిరిపురం పశు వైద్యాధికారి గారు ఎల్ నీనో ప్రభావం వలన పశువులకు జరిగే హాని దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. పశు గ్రాసాల కొరత వస్తే ఎండు వరి గడ్డి, వ్యవసాయ వ్యర్థాలు, మాగుడు గడ్డి వేసి పశువులను కాపాడు కోవాలని, నీటి తొట్టెలలో నీటిని నింపి పశువులు త్రాగే విధంగా చూడాలి అని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్రీను, గోపాల మిత్రలు రామ కృష్ణ, నరేష్, మహేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నడిగూడెం, అక్టోబర్ 15. మీడియా టుడే:



స్థానికంగా దసరా పర్వదినం సందర్భంగా ఆర్ స్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. గురువారం టోర్నమెంట్ ను కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేపాల రాకేష్, ఎస్సై తేజస్విని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే టోర్నమెంట్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున వారిని ప్రోత్సహించేందుకు క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలంటే ముందుగా మండల, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ప్రశాంత వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని సూచించారు. క్రీడాకారులకు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు ఇకముందు కూడా సహకరిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. నడిగూడెం జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టు భర్తీ చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నడిగూడెం కళాశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నగదు బహుమతులను ప్రకటించిన దాతలను అభినందిస్తూ సన్మానించారు. కార్యక్రమానికి వచ్చిన దాతలను పట్టు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, మాజీ సర్పంచ్ నూనె నాగన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, ఎస్సై తేజస్విని, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, గుండు విజయ రామారావు, రేపాల పురుషోత్తం,కాసాని శివ, కాసాని వెంకన్న వార్డు సభ్యుల సంఘం అధ్యక్షుడు మిరియాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మిరాజ్ ఉద్దీన్, పాతకోట్ల ప్రకాష్, మధు, ఇంతియాజ్ ,నిర్వాహకులు సతీష్, కిరణ్, ఫౌండేషన్ సభ్యులు చిత్తలూరి అనిల్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి కల్పనలో శిక్షణ

నడిగూడెం, అక్టోబర్ 15. మీడియా టుడే:



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బాలికలకు స్వయం ఉపాధి కల్పనలో శిక్షణ ఇస్తున్నారు. దసరా సెలవుల్లో వీరికి శిక్షణ ఇస్తూ కోర్సులపై అవగాహన కల్పిస్తున్నారు. ఎలక్ట్రానిక్, హార్డ్వేర్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్నారు. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయిలో పని అనుభవం కల్పించాలని లక్ష్యంతో దసరా సెలవుల్లో ఇంటర్నె షిప్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. సూర్యాపేట, మునగాల తదితర ప్రాంతాలలో పలు స్టోర్లలో శిక్షణ ఇస్తున్నారు. చదువుతోపాటు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగాలకు సిద్ధం చేయడమే శిక్షణ లక్ష్యమని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అన్నారు. చదువుతున్న కోర్సుల్లో పని అనుభవాన్ని పొందుతూ ఉపాధి అవకాశాలను పొందేందుకు సెలవుల్లో ప్రత్యేకంగా ఇంటర్న్ షిప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడు తుందన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, స్కాలర్షిప్స్ అందజేయనున్నట్లు ఒకేషనల్ ట్రైనర్ వాగ్దేవి తెలిపారు. విద్యార్థుల మంచి భవిష్యత్తుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

నాగలగిద్ద మండల సర్వసభ్య సమావేశం: ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పట్లోల్ల సంజీవరెడ్డి

నాగలగిద్ద, అక్టోబర్ 15:



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహేష్ కుమార్ కులకర్ణి ఆధ్వర్యంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) పట్లోల్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి స్త్రీనిధి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ హీనా బేగం శాలువాతో ఘనంగా సన్మానించి, పూలబొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ వినోద్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విఠల్ రావు, పార్టీ సీనియర్ నాయకులు రహీమ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్, తహసిల్దార్ సంగ్రామం రెడ్డి, ఎంఈఓ మన్మోద్ కిషోర్, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శివాజీ, విద్యుత్ శాఖ ఏఈ మోతీరాం, ఏపీఎం నర్సింలు, మండల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దక్షిణ ప్రాంత పోలీస్ సమన్వయ కమిటీ (=ాజజ) సమావేశ సన్నాహాలను సమీక్షించిన తెలంగాణ డీజీపీ సి.వి.ఆనంద్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 15:



అక్టోబర్ 23న హైదరాబాద్‌లో తెలంగాణ పోలీసులు నిర్వహించనున్న దక్షిణ ప్రాంత పోలీస్ సమన్వయ కమిటీ (=ాజజ) సమావేశ సన్నాహాలను సమీక్షించేందుకు, తెలంగాణ డీజీపీ సి.వి.ఆనంద్, ఐపీఎస్, సీనియర్ అధికారులతో ఒక సమావేశానికి అధ్యక్షత వహించారు .ఈ సమావేశంలో ఐదు దక్షిణ రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల డీజీపీలు, సీనియర్ అధికారులు పాల్గొని, కీలకమైన పోలీసింగ్, అంతర్గత భద్రతా సవాళ్లపై చర్చిస్తారు. ఈ సమావేశపు ఫలితాలు, డిసెంబర్‌లో తిరుపతిలో జరగనున్న 61వ అఖిల భారత డీజీపీలు/ఐజీపీల సదస్సుకు దోహదపడతాయి. రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, కార్యాచరణ లోపాలను పూడ్చడం, నిఘా సమాచార మార్పిడిని పెంచడం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలు, శాంతిభద్రతల సవాళ్లు, కొత్తగా తలెత్తుతున్న అంతర్గత భద్రతా ముప్పులపై సమన్వయ చర్యలు ఉండేలా చూడటంపై డీజీపీ ఉద్ఘాటించారు. వృత్తిపరమైన ఉత్తమ పద్ధతులను పంచుకోవడంలోనూ, మరింత చురుకైన, సమన్వయంతో కూడిన, సమర్థవంతమైన పోలీసింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయడంలోనూ ప్రాంతీయ భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ఆయన

బీసీ కాలనీ వాసుల నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపిన మున్సిపల్ చైర్పర్సన్ బాలమణి భాస్కర్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశంతో మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్. స్థానిక కాలనీలో ఉన్న బోరుకు కొత్త మోటర్ ను ఏర్పాటుచేసి కాలనీ వాసుల నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపించారు. చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజలు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నీటిని వృధా కాకుండా చూసుకోవాలని,నీటిని పొదుపుగా వాడుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ కౌన్సిలర్ జట్ట నీరజ సిద్ధులు, కాలనీవాసులు పాల్గొన్నారు. నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యేకి చైర్పర్సన్ కి బీసీ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు

వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయం :వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.

నడిగూడెం, అక్టోబర్ 15. మీడియా టుడే:



రాబోయే ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావంతుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయమని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, గుండు మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు పగిళ్ల ఉపేందర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు కార్యక్రమ ప్రచార కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు బిక్షపతి తో కలిసి యూత్ కాంగ్రెస్ జెండా ఊపి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల ఆధ్వర్యంలో కోదాడ హుజూర్ నగర్ తోపాటు సూర్యాపేట జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి యువతి యువకులు ఓటు నమోదు కొరకు అప్లికేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాజు, గుండు శీను యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపు గోపాల్, వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కాసాని శివ, విజయ రామారావు, మండల వార్డు మెంబర్ ఫోరం అధ్యక్షుడు మిరియాల శీను,రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

గట్టు అజయ్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు15 బస్తాల సిమెంట్ అందజేత

ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/మీడియా టుడే:



ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, అవసరమైన వారికి సహాయం చేయడం మనందరి సామాజిక బాధ్యత. మానవత్వమే మిన్న అనే స్ఫూర్తితో ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన గట్టు అజయ్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు 15 బస్తాల సిమెంట్‌ను వార్డు సభ్యులు రాగటి మత్స్యగిరి,కూరెళ్ళ అనిల్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గట్టు అజయ్ మాట్లాడుతూ, ఆర్థికంగా కష్టాల్లో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచి, సొంతింటి కల సాకారం చేసుకునేందుకు విలువైన సహాయం అందించిన తొర్ర విష్ణు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్, నాయకులు రంగ స్వామి గౌడ్, ఉగ్గె నరేష్, గట్టు శంకర్, కోరే మల్లేష్, కోరే అయ్యాలం, రాగటి సత్యనారాయణ, దిగోజు రమేష్ చారి, మామిడి అనిల్, వేముల గణేష్, గట్టు రాజు, తొండల అనిల్, వనం వెంకటయ్య, పంజాల వివేక్, తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తిప్రదాత, నిస్వార్థ సేవకుడు కళ్లకోటి శ్రావణ్ ఆపదలో ఉన్నవారికి భరోసా!

ఆలేరు ఆర్సీ,అక్టోబరు15/మీడియా టుడే:



సమాజంలో ఎదుటివారికి సహాయం చేయాలనే గుణం ప్రతి ఒక్కరికీ ఉండదు, కానీ కొందరు తమ వ్యక్తిత్వంతో, సేవాభావంతో ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటారు.అలాంటి కోవకు చెందినవారే యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మరియు బీఆర్ఎస్ యువ నాయకులు కళ్లకోటి శ్రావణ్. పల్లెర్ల గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏ చిన్న ఆపద వచ్చినా "నేనున్నాను" అంటూ ముందుకెళ్లే నాయకుడిగా శ్రావణ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, కష్టాల్లో ఉన్నవారికి ఆర్థికంగా మరియు మానసికంగా అండగా నిలుస్తున్నారు. కష్టకాలంలో ఉన్నవారికి భరోసా కల్పిస్తూ వారి మొఖాల్లో చిరునవ్వులు చూడటమే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. యువతకు దిశానిర్దేశం – భవిష్యత్తుకు బాటలు: కేవలం సామాజిక సేవా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, నేటి యువతను సరైన మార్గంలో నడిపించడంలో కళ్లకోటి శ్రావణ్ ఎప్పుడూ ముందుంటారు. యువత దేశానికి వెన్నెముక లాంటివారని నమ్మే ఆయన, విద్యార్థులకు మరియు యువతకు ఎల్లప్పుడూ మంచి దిశానిర్దేశం చేస్తుంటారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన ఎంతో విలువైన సందేశాన్ని ఇస్తున్నారు.చెడు వ్యసనాలకు దూరం: నేటి యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, ముఖ్యంగా డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించండి: కష్టపడి పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల ప్రేమను, వారి కన్నీళ్లను క్షణికానందాల కోసం దూరం చేసుకోవద్దని హితవు పలుకుతున్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించండి:యువత వ్యసనాలకు బానిస కాకుండా మంచి చదువులు చదివి, ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిస్తున్నారు.సమాజ సేవలో ముందుంటూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న కళ్లకోటి శ్రావణ్ లాంటి నాయకులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, సమాజానికి మరింత సేవ చేయాలని గ్రామ ప్రజలు,యువకులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

ఎన్ హెచ్ ఎం నేషనల్ హెల్త్ మిషన్ కు మద్దతు తెలిపిన సోషల్

జస్టిస్ పోరం జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్

భూపాలపల్లి / మీడియా టుడే

అక్టోబర్ 15



భూపాలపల్లి జిల్లా కేంద్రం కలెక్టరేట్ ఎదురుగా ఎన్ హెచ్ ఎం వారు చేపట్టిన నిరవధిక సమ్మె మూడోరోజు కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ జస్టిస్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ నేషనల్ హెల్త్ మిషనరీ వారికి తన పూర్తి మద్దతు తెలిపి అనంతరం వారిని ఉద్దేశించి ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని పేదలకు బలహీన వర్గాలకు నాణ్యమైన అందుబాటులో ఉండే వైద్య సేవలను అందిస్తున్న మీ సేవకు ధన్యవాదాలన్నారు 2019 కరోనా తీవ్ర రూపం దాల్చి వేల మంది ప్రాణాలు కరోనాకు బలైపోతున్న ఆ సందర్భంలో మీరు ప్రాణాలకు తెగించి చేసిన సేవను మాటల్లో చెప్పలేం కుటుంబాలను పక్కన పెట్టి ఉద్యోగమే పరమవధిగా చేసిన మీ త్యాగనిరతి ఎవ్వరు మరచిపోరు. ఇప్పటికైనా ప్రభుత్వం మీయొక్క డిమాండ్లను పరిగణములోకి తీసుకొని మిమ్మల్ని కాంట్రాక్టు పద్ధతి నుండి రెగ్యులరేషన్ చేయవలసిందిగా మేము ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మీ కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని అతి త్వరలో మీ కోరికలు నెరవేర్చాలని మా తరపున కోరడమైనదని వారి తరపున ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడారు

క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష ఉచితంగా చేయడం చాలా గొప్ప విషయం

నిర్వాహకులను అభినందించిన మల్లి బాబు యాదవ్





మీడియా టుడే ఖమ్మం (అర్బన్)


ఖమ్మం : ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష చేపట్టడం చాలా గొప్ప విషయమని, క్యాన్సర్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చివరి దశ వచ్చేవరకు కూడా క్యాన్సర్ యొక్క లక్షణాలు బయటపడే అవకాశం లేదని, దాని ప్రాథమిక స్థాయిలో గుర్తించి చికిత్స తీసుకుంటే క్యాన్సర్ ని రూపుమాపవచ్చు అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.గురువారం నాడు కామేపల్లి మండలం పండితాపురం, గ్రామం, జడ్పీఎస్ఎస్ స్కూల్ ఆవరణంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరంలో నిర్వాహకులు గూడూరు సత్యనారాయణ, పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఈ రోజులలో పేద, మధ్యతరగతి ప్రజలు హాస్పిటల్స్ కి వెళ్లాలంటేనే భయపడే దుస్థితి వచ్చిందని, హాస్పిటల్ కి వెళ్ళేది ఒక రకమైన జబ్బు కోసం పోతే అవసరం లేకున్నా అనేక టెస్టులు రాస్తూ కొంతమంది డాక్టర్లు చేస్తున్న నిర్వాకానికి భయపడి అసలైన వాటికి కూడా టెస్టులు చేయించుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని, ఈ విషయంలో ప్రభుత్వం,అధికారులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని, గతంలో గుండె జబ్బులు క్యాన్సర్లు, ఎప్పుడో ఎక్కడో ఎవరికో ఒకరికి వచ్చేది. కానీ ఈ రోజులలో అకస్మాత్తుగా అలాంటి జబ్బులు వచ్చి ప్రాణాలు పోతున్నాయి. క్యాన్సర్ లాంటి మహమ్మారి శరీరంలోకి వచ్చిందే తెలియని పరిస్థితి. చివరి దశకు వచ్చేంతవరకు తెలియని పరిస్థితి. అలాంటి జబ్బుని ప్రాథమిక స్థాయిలో గుర్తించడానికి ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని పిలుపునిచ్చారు. ఇలాంటి క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేయడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులుని అభినందించారు. శిబిరంలో క్యాన్సర్ టెస్టులు నిర్వహించి అప్పటికప్పుడే ఫలితాలు చెప్పడం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ, మాజీ సర్పంచ్ మూడు కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపిటిసి బోడేపూడి అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, పాటి వెంకటయ్య ఎలమద్ది అప్పారావు, పాటిబండ్ల ప్రసాద్, హైస్కూలు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం చూస్తుంటే పోలీసే దొంగ దొంగ అని అర్చినట్లుగా ఉంది

రాష్ట్ర ఏర్పడిన తొలినాలలో విద్యుత్ ఉత్పత్తి దశాబ్ద కాలంలో గణనీయంగా పెరిగింది..

రేవంత్ ఉత్తమ్ కుమార్ ల పంచాయతీలో రాష్ట్ర ప్రజలు బలి అవుతున్నారు..

జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 15 పబ్లిక్ లో



విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ముఖ్యమంత్రి స్వయంగా ఒప్పుకుంటున్నాడు..ఆయన వైఫల్యం వలన ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.. అలాంటప్పుడు పదవిలో కొనసాగే నైతికత ఆయనకు లేదు..తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తొలినాళ్లలో 7871 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఉంటే 20191 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్నికి కెసిఆర్ తీసుకెళ్లారు..దాన్ని కూడా ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం లేదు..ఇది కచ్చితంగా ప్రభుత్వ అసమర్థతే..?రేవంత్ రెడ్డి ఉత్తమ రెడ్డి పంచాయతీల మధ్య తెలంగాణ ప్రజలు నష్టపోతున్నారు..విద్యుత్ కోతలు ఎందుకు జరుగుతున్నాయో స్థానిక అధికారులకు తెలియడం లేదు..?మీది నుండి పోతున్న అంటున్నారు..రాష్ట్ర ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందుతే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి..

అభివృద్ధిపై జీవన్ రెడ్డితో చర్చకు ఎక్కడైనా సిద్ధం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు

జగిత్యాల అభివృద్ధి జీవన్ రెడ్డికి కనబడకపోతే ఎమ్మెల్యే సంజయ్ తో చెప్పి ఉచితంగా కంటి వైద్యం చేయిస్తా...

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాఠశాలలు మూసివేస్తే మా ప్రభుత్వం పున: ప్రారంభించింది

భాష హుందాగా ఉండాలి..




జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 15

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ల్లా ఏర్పాటు చేసి దశాబ్ది ఉత్సవాలు చేసుకునే సందర్భంగా పార్టీ మారిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి నీ , స్థానిక శాసనసభ్యులనుతిట్టడం ఏ పనిగా పెట్టుకున్నారు..యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరుకు తవ్విన మొరం మెడికల్ కళాశాల కు తీసుకువెళితే మొరం ఎం ఎల్ ఎ అమ్ముకున్నారు అనడం సరికాదు...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముందు 1951 పాటశాల లు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మూసి వేసింది..141 పాటశాల లు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ పున ప్రారంభించింది...కాంట్రాక్టర్ ఎవడు అని అంటున్నారు..139కోట్ల మెడికల్ కళాశాల కు కేవలం 14కోట్ల పై చిలుకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేటాయించింది...ఇంత తక్కువ నిధులతో మెడికల్ కళాశాల పూర్తి అవుతుందా...ఎం ఎల్ ఎ సంజయ్ కాంగ్రెస్ 4తో కలిసి పని చేస్తూ 55కోట్ల నిధులు మెడికల్ కళాశాల కు నిధులు మంజూరు చేయించారు..మీరే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు రేవంత్ వద్దకు వెళ్లి చేప పిల్లలు కాకుండా సొసైటీ లకు నిధులు ఇవ్వాలి అని మీరే అన్నారు..జులై 14 2024 లో కాటమయ్య కిట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిస్తే మీరు కేసీఆర్ ప్రారంభించారు అంటున్నారు..జీవన్ రెడ్డి గారి బాషా ఎప్పటి వరకు ఎన్నడు ఇలా లేదు..కెసిఆర్ దీవెనలతో ఇలా మాట్లాడుతున్నారు ఏమే ...?బెల్ట్ షాపులు ప్రోత్సహించింది ఎవరు...రేవంత్ రెడ్డి లంగా దొంగఅని మీరు అంటునారు.. ఆయన మీకు 2 సార్లు టికెట్ అఇష్టముతీబబకోరుట్ల ఎమ్మెల్యే చెప్తే నీరు విడుదల చేశారు అని అంటున్నారు..కానీ నీరు విడుదల కోసం నేను 5మంత్రి అడ్డూరి లక్ష్మణ్ తో జగిత్యాల ఏం ఎల్ ఎ తో కలిసి నీటి పారదుల శాఖ మంత్రి కి ముఖ్య మంత్రి కి విన్నవి వివరించిన..రోళ్ళ వాగు అంచన్. 0.25 దాని కూడా మీరు చేయలేకపోయారు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 800 పై చిలుకు ఎకరా భూమి కొనుగోలు చేశాం..ఇంక 48 ఎకరాల భూమిని కొనుగోలు చేయాల్సి ఉంది...జీవన్ రెడ్డి కి జగిత్యాల అభివృద్ధి కనపడక పోతే మ ఎం ఎల్ ఎ సంజయ్ కి చెప్పి ఉచితంగా కంటి చికిత్స చేయిస్తా..మీరు కాంగ్రెస్ ప్రభుత్వం న్నీ ముఖ్య మంత్రి నీ, మంత్రులను జగిత్యాల ఎం ఎల్ ఎ ను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి..మీతో చర్చకు ఎక్కడైనా సిద్ధంజీవన్ రెడ్డి హుందా గా మాట్లాడాలి...ావా వశ్రీ వసంత ఎవరో నాకు తెలియదు..జడ్పిటిసి టికెట్ వచ్చి ఆమె జడ్పిటిసి అ గెలిచే వరకు కూడా అసలు దావా వసంత, సురేష్ అంటే కూడా ఎవరో కూడా నాకు తెలియదు.. వారిది నా పక్క గ్రామమే జనరల్ మహిళకు కేటాయించిన జడ్పీ పీఠాన్ని ఎమ్మెల్యే సంజయ్ జడ్పిటిసి ఆమెను గెలిపించి జెడ్పి చైర్ పర్సన్ గా చేశారు.. అలాంటి ఆమె ఎమ్మెల్యే ను విమర్శిస్తూ మాట్లాడడం సరికాదు

పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి -నియోజకవర్గ ఇన్చార్జిల తో డిసిసి అధ్యక్షుడు సమీక్ష



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులకు డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లాలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇంచార్జీలతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జీలు శాసనమండలి మాజి సభ్యులు బాలసాని లక్ష్మినారాయణ, పోట్ల నాగేశ్వరరావు,రాష్ట్ర గిద్దంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, జిల్లా కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి లతో కలిసి మాట్లాడుతూ...ఈ నెల 16, 17 తేదీల్లో స్థానికశాసనసభ సభ్యుల అనుమతితో నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మండలాల వారీగా కమిటీలు – పాత కమిటీలు అన్నీ పరిశీలించి నూతన కమిటీలు ఏర్పాటు చేయాలి.గ్రామ స్థాయిలో కమిటీలు, నియామకాలు బూత్ కమిటీల ద్వారా సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి.బి ఎల్ వో లు ద్వారా నమోదు – ఎలక్టోరల్ పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా చేయాలి.ప్రతి నియోజకవర్గంలో మండలాల వారీగా జిల్లా రిపోర్టులను అధిష్టానానికి తెలియజేయాలి.ప్రతి మండలంలో పట్టభద్రుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి.ఈజీ రిజిస్ట్రేషన్ ఎంట్రీలపై ఎప్పటికప్పుడు రివ్యూ పెట్టి నమోదును వేగవంతం చేయాలి.టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రతి నియోజకవర్గానికి మంత్రులు, ఎమ్మెల్యేలను కో-ఆర్డినేటర్లుగా నియమించారని, వారి ఆధ్వర్యంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యువత, పట్టభద్రుల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించాలన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి, 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, స్కిల్ డెవలప్మెంట్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మహాలక్ష్మి, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను ప్రతి పట్టభద్రుడికి తెలియజేసి, ప్రభుత్వానికి అండగా నిలిచేలా ఓటరు నమోదు చేయించాలని కోరారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

తుర్కపల్లి మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ - ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని రంగ కన్వెన్షన్ హాల్‌లో లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని అక్కాచెల్లెళ్లు, మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సందడిని మరింత పెంచారు.ఈ కార్యక్రమంలో స్మార్ట్ రేషన్ కార్డుల ప్రాముఖ్యతను వివరిస్తూ, అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంలో రేషన్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు పారదర్శకంగా, అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. మహిళలకు అండగా నిలవడం, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, ప్రభుత్వ పథకాల ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళల అభివృద్ధితోనే కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుం బానికి చేరువ చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని బీర్ల అయిలయ్య తెలిపారు. ప్రకృతిని పూజిస్తూ, పూలను ఆరాధిస్తూ, మహిళలు ఐకమత్యంతో జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలతో కలిసి ఆయన బతుకమ్మ ఆడారు. పండుగ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటా సంతోషం, సౌభాగ్యం, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ప్రకృతి మాత ఆశీస్సులతో ఎలినినో ప్రభావం తగ్గి, రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని బీర్ల అయిలయ్య ఆకాంక్షించారు. రైతులకు సాగునీరు సమృద్ధిగా అందాలని, పంటలు బాగా పండాలని, రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రజలందరూ



సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని బతుకమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ద్వారా సంక్షేమం, మహిళా సాధికారత, సాంస్కృతిక వారసత్వానికి ప్రాధాన్యతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో నారాయణపేట ప్రాంతం సస్యశ్యామలం

కుంభం శివకుమార్ రెడ్డి.-చిట్టెం.నర్సిరెడ్డి గారికి ఈ ప్రాజెక్టు అంకితం.

భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం

-- ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను మరువం.



నారాయణపేట, అక్టోబర్ 15, మీడియా టుడే ప్రతినిధి


:మక్తల్--నారాయణపేట--కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నారాయణపేట మండలం పెరపల్లి గ్రామంలోని జయమ్మ చెరువులో జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులకు గురువారం నారాయణపేట జిల్లా మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి, జిల్లా ఆడిషనల్ కలెక్టర్ శ్రీను, ఇరిగేషన్ శాఖ ఎన్. ఈ సత్యనారాయణ లు రైతులతో కలసి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో రైతులను ఉద్దేశించి మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ, జయమ్మ రిజర్వాయర్ ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, ఎన్నో ఏళ్ల పోరాటం, రైతుల త్యాగాల ఫలితంగా ఈ రోజు నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని అన్నారు.

నాలుగు దశాబ్దాల పోరాటానికి ఫలితం...

జయమ్మ చెరువు ను రిజర్వాయర్ గా మార్చాడానికి కోసం ఎన్నో కష్టాలు, అవమానాలు, ఆటంకాలను ఎదుర్కొంటూ పోరాటం సాగించామని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు.ఆరోజు అధికారంలో ఉన్న కొందరు అవగాహన లేకుండా జయమ్మ చెరువు గురించి మాట్లాడారని,అభివృద్ధి చేయడం చేతకాక, రాజకీయాలు చేశారని ఆరోజే ఒక్క అవకాశం వస్తే ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చి ఎలా అభివృద్ధి చేయాలో చేసి చూపిస్తామని ఆరోజు చెప్పిన మాట ప్రకారం ఈరోజు ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టామన్నారు.రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా పట్టించుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పేర్కొన్నారు. దివంగత నార్సిరెడ్డి గారి ఆశయ సాధనకు ఈ ప్రాజెక్టును అంకితం చేస్తున్నానని భావోద్వేగంతో ప్రకటించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.

మక్తల్-నారాయణపేట-కొడంగల్ సాగునీటి ప్రాజెక్టు మంజూరు లో మరియు వేగవంతంగా నిర్మాణ పనులు ముందుకు సాగేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం అందించారని పేర్కొంటూ, ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు, నిర్వాసిత రైతులకు ఎకరాకు 20 లక్షల పరిహారం పెంపు వంటి అంశాలను ప్రస్తావించారు.ఈ ప్రాంత ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.



భూములు కోల్పోయిన రైతుల త్యాగాలను గౌరవిస్తాం...

రిజర్వాయర్ కోసం భూములు అందించిన రైతుల త్యాగాలను మరువమని, వారిని గౌరవిస్తామని కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు.ప్రతి రైతుకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నామని తెలిపారు. రైతుల భూముల్లో ఉన్న బావులు,బోర్లు, చెట్లు, షెడ్లు తదితర ఆస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అర్హత కలిగిన ప్రతి ఒక్కటి నమోదు చేయాలని అధికారులను కోరారు. పరిహారం విషయంలో ఏ రైతుకూ అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు.భూములు కోల్పోయిన కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోయి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రైతులు తనపై,ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటమని ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం విద్యా, వైద్య రంగాలకు వందల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని,తమ చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు.

రైతుల సహకారంతో ప్రాజెక్టు విజయవంతం కావాలి.

ప్రాజెక్టు నిర్మాణానికి భూములు అందించిన రైతులకు, గ్రామ సర్పంచ్ అంజనేయులుకు, ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కుంభం శివకుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయి, నారాయణపేట ప్రాంతం సస్యశ్యామలంగా మారాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

మిర్యాలగూడ, అక్టోబర్ 15 (మీడియా టుడే)



: మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద గల జనయేత్రీ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపిజె.అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను, శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించిన విజయాలను, యువతకు అందించిన స్ఫూర్తిదాయక సందేశాలను స్మరించుకున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి తన కృషి, పట్టుదల, క్రమశిక్షణతో దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొన. , వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని, విద్య, విజ్ఞానం, సేవాభావంతో సమాజంలో మార్పు తీసుకురావాలని ఆయన ఆశయాలను గుర్తుచేశారు. కలలు కనడమే కాకుండా వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడాలని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతలో దేశభక్తి, సేవాభావం, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యమని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునిర్ అహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. డా.ఏపిజె.అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మన మిచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా తెలిపారు.

ఓంకార్ 18వ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

ఎంసీపీఐయూ మండల కార్యదర్శి కనకం సంధ్య

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,గీసుగొండ, అక్టోబర్ 15



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 18వ వర్ధంతి సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంసీపీఐయూ గీసుగొండ మండల కార్యదర్శి కనకం సంధ్య పిలుపునిచ్చారు. గురువారం గీసుగొండ మండల కేంద్రంలోని ఓంకార్ నగర్‌లో కామ్రేడ్ గూడ సురేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 17న ఉదయం 11 గంటలకు గీసుగొండ మండలం మచ్చాపూర్‌లోని కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ స్మారక స్థూపం వద్ద వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని, భూమి కోసం, పేద ప్రజల హక్కుల కోసం ఓంకార్ చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భూస్వాముల ఆధీనంలోని భూములను పేదలకు పంపిణీ చేయడం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని అన్నారు.నర్సంపేట నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఓంకార్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టాలని, పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణగా ఉండాలని ఆయన పోరాడారని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాల్లో ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి, పోరాట యోధుల త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 17న నిర్వహించే వర్ధంతి సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎంసీపీఐయూ ఓంకార్ నగర్ గ్రామ కార్యదర్శి పులిచెర్ల సుధాకర్,సిర్ర సారయ్య,రాజమౌళి, ఏఐసీటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మరాఠీ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఉపసర్పంచ్ బట్టల పంపిణీ



జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే అక్టోబర్15:

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి ఉపసర్పంచ్ ఎండీ షన్నా దసరా సందర్భంగా నూతన బట్టలను తన సొంత డబ్బులతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత సతీష్ గౌడ్ వార్డు సభ్యులు ఎదుల నవీన్ సాయిదయ్య, స్వప్న వెంకన్న, దుర్గాసాయి ,ప్రేమలత ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, వరంగల్, అక్టోబర్ 15

రాబోయే వరంగల్--నల్గొండ--ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన గ్రామస్థాయి పార్టీ అధ్యక్షుల నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి నాయకుల వరకు హాజరైన ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, మంచి కుటుంబ నేపథ్యం కలిగి, సమర్థుడైన రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని పార్టీ అధిష్ఠానం అభ్యర్థిగా ఎంపిక చేసిందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రతి పట్టభద్ర ఓటరును కలిసి కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బాధ్యతల స్వీకారం

గాంధీభవన్‌లో ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం.. హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 15 న్యూస్ :

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షురాలిగా నియమితులైన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గాంధీభవన్‌లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో గురువారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. వేదమంత్రోచ్చారణలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సందడి మధ్య ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేందుకు ఆమె నాయకత్వం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: పారిజాత నర్సింహారెడ్డిబాధ్యతలు స్వీకరించిన అనంతరం పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు రంగారెడ్డి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వి. హనుమంతరావు, చల్లా నర్సింహారెడ్డి, పట్నం సునీత మహేందర్ రెడ్డి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, సరితా తిరుపతయ్య, చరణ్ కౌశిక్ యాదవ్, రఘునాథ్ యాదవ్, కాల్వ సుజాత, సామ రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.నూతన డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డిని నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

మధు యాష్కీ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు

ఢిల్లీ ఇందిరా భవన్‌లో ఘనంగా ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్‌గా బాధ్యతల స్వీకారం

మధు యాష్కీ గౌడ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 15 న్యూస్

ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్‌గా మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు యాష్కీ గౌడ్ ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, నూతన బాధ్యతలు చేపట్టినందుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి, డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు ధనరాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పందుల వెంకట్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రటరీలు బొక్క భూపాల్ రెడ్డి, సరికొండ మల్లేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మధు యాష్కీ గౌడ్‌కు అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. వృత్తి నిపుణులు, మేధావులు, యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా వృత్తి నిపుణుల సమస్యలను గుర్తించి, వారి ఆలోచనలు, సూచనలను పార్టీ విధానాల రూపకల్పనలో ప్రతిబింబించేలా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చెరువు నీటిని తోడేస్తున్న రైతులు పట్టించుకోని అధికారులు

- నీటి సంరక్షణ నిబంధనలు గాలికి భవిష్యత్తులో తాగునీటి కష్టాలు తప్పవా?

- నీటిపారుదల శాఖ అధికారుల తీరుపై హీప్నెల్లి సర్పంచ్ గంగమణి శివరాం ఆగ్రహం.



తానూర్ అక్టోబర్ 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా తానూర్ మండలం హీప్నెల్లి గ్రామంలోని చెరువు నీటిని కొందరు రైతులు మోటార్ల ద్వారా తోడుతూ వ్యవసాయ అవసరాలకు వినియోగిస్తుండటంపై గ్రామంలో ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా చెరువు నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గ్రామ సర్పంచ్ గంగమణి శివరాం ఆవేదన వ్యక్తం చేశారు. నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ, కొందరు రైతులు చెరువుల నుంచి నీటిని తోడటం ఆపడం లేదని ఆమె మండిపడ్డారు.వాతావరణ మార్పుల ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు అధికంగా కురవడంతో అనేక చెరువులు, జలాశయాలు నిండాయని, అయితే భూగర్భ జలాల సంరక్షణతోపాటు నీటి వనరులను భవిష్యత్తు అవసరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రస్తుతం చెరువుల్లో నీరు ఉందని ఇష్టానుసారంగా మోటార్లు ఏర్పాటు చేసి నీటిని తోడుకుంటే, రానున్న రోజుల్లో నీటి నిల్వలు తగ్గిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వ్యవసాయానికి నీరు అవసరమే అయినప్పటికీ, అందుబాటులో ఉన్న నీటిని విచ్చలవిడిగా వినియోగించడం సరికాదన్నారు. నీటి వినియోగంపై నియంత్రణ లేకపోతే చెరువులు ఎండిపోయి, గ్రామ ప్రజలకు తాగునీరు అందించడమే కష్టంగా మారే పరిస్థితులు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఇప్పటికైనా పరిస్థితిని అర్థం చేసుకుని నీటి పొదుపునకు సహకరించాలని కోరారు. మోటార్లతో నీటి తరలింపు!చెరువు నీటిని వ్యవసాయ అవసరాలకు అధికంగా వినియోగించవద్దని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని సంరక్షించుకోవాలని గ్రామంలోని రైతులకు సూచిస్తున్నప్పటికీ కొందరు పట్టించుకోవడం లేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో మోటార్లు ఏర్పాటు చేసి నీటిని తోడటం వల్ల నీటి నిల్వలు తగ్గిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నా, సంబంధిత రైతులు తమ తీరు మార్చుకోవడం లేదని తెలిపారు.ప్రభుత్వం ఒకవైపు నీటిని పొదుపుగా వినియోగించాలని, విద్యుత్‌ను ఆదా చేయాలని సూచిస్తుంటే, మరోవైపు చెరువు నీటిని మోటార్ల ద్వారా తోడుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నీటి వనరులను కాపాడుకోవడం ఒక్కరి బాధ్యత మాత్రమే కాదని, గ్రామ ప్రజలందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.చెరువు నీటిని మోటార్ల ద్వారా తోడుతున్న విషయాన్ని నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లినట్లు సర్పంచ్ గంగమణి శివరాం తెలిపారు. సమస్యను వివరించి, చెరువు నీటిని వినియోగిస్తున్న రైతులపై చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ, సిబ్బందిని పంపిస్తామని అధికారులు చెబుతున్నారే తప్ప క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.గ్రామానికి వచ్చి పరిస్థితిని పరిశీలించి, చెరువు నీటిని ఇష్టానుసారంగా తోడుతున్న వారిని నియంత్రించాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు ఉన్నారా? లేరా? అన్న అనుమానం కలుగుతోందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నీటి సంరక్షణకు సంబంధించిన సూచనలను నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించాలిహీప్నెల్లి గ్రామ చెరువు నీటిని కాపాడేందుకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని సర్పంచ్ గంగమణి శివరాం కోరారు. చెరువులో నీటి నిల్వలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా నీటిని వినియోగిస్తున్నట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలకు భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.వ్యవసాయానికి నీరు అవసరమే.. కానీ ప్రజల తాగునీటి అవసరాలను విస్మరించి నీటిని వినియోగించడం ఆందోళనకరమని సర్పంచ్ పేర్కొన్నారు. చెరువులు నిండుగా ఉన్నప్పుడే నీటి విలువను గుర్తించి పొదుపుగా వినియోగించాలని, అధికారులు నిర్లక్ష్యం వీడి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

దసరా వస్తోంది... కరువు తాండవిస్తోంది

దసరా పండుగ వేళ వరంగల్ జిల్లాలో కరువు కోరలు

నెర్రలు బారిన పొలాలు... ఖాళీ అయిన రైతు జేబులు... పండుగ జరుపుకోవడం ఎలా అని గ్రామాల్లో నైరాశ్యం




వరంగల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15, మీడియా టుడే:

దసరా పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. కానీ ఈ దసరాకి జిల్లాలోని రైతు కరువు అనే రాక్షసుడితో పోరాడుతున్నాడు. ప్రభుత్వం తక్షణమే ఆదుకోకపోతే, ఈ పండుగ వెలుగుల్లో కూడా గ్రామాల్లో చీకటే మిగులుతుంది. తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రమైన దసరా పండుగకు ఇంకా కొద్ది రోజులే ఉన్నా గ్రామాల్లో పండుగ సందడి కనిపించడం లేదు. ఎక్కడ చూసినా ఎండిన పంటలు, బీటలు బారిన భూములు, దిగాలుగా కూర్చున్న రైతులు. చేతిలో చిల్లిగవ్వ లేక పండుగ పూట పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది.వర్షాభావం... తీవ్రంగా దెబ్బతిన్న రైతాంగం రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావం రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో వ్యవసాయరంగం సంక్షోభంలో కురుకుపోయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6,284 చెరువుల్లో దాదాపు 70 శాతం చెరువులు నీరు లేక అడుగంటిపోయాయి. కేవలం 30 శాతం చెరువుల్లో మాత్రమే కొద్దిగా నీరు ఉంది. వరంగల్ జిల్లాలోని ప్రధానమైన చెరువు పాకాల లో నీరు అడుగంటి పోయింది. పాకాల ఆయకట్టు కింద సాగు నీరందక పంటలు ఎండిపోతున్నాయి. అలాగే నర్సాపేట మండలం మాదన్నపేట చెరువు తోపాటు వివిధ మండలాలోని చెరువులు నీరు లేక బోసి పోయి కనిపిస్తున్నాయి....జేబులో చిల్లిగవ్వ లేదు"వానలు లేక పత్తి, వరి పంటలు ఎండిపోయాయి. పెట్టిన పెట్టుబడి రూ. 40 వేలు నష్టపోయాను. పండక్కి పిల్లలకు బట్టలు కొనాలంటే అప్పు పుట్టడం లేదు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.....వ్యవసాయ కూలీల పరిస్థితి మరింత దారుణం... పనులు లేక రోజుల తరబడి ఖాళీగా ఉంటున్నారు. "ఆరుగాలం కష్టపడితే పండుగ పూట ఇంట్లో గింజలు ఉండాలి. ఇప్పుడు పొలం బీడు పడింది, ఇంట్లో బియ్యం లేవు. పండుగ ఎలా చేసుకోవాలి?" అని నర్సంపేట మండల రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పండుగ పూట పస్తులేనా? - గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో నైరాశ్యంప్రతి ఏడాది దసరాకు కొత్త బట్టలు, పిండివంటలు, పండుగకు వారం పది రోజుల ముందే సందడి తో గ్రామాలు కళకళలాడేవి. ఈసారి మాత్రం... బట్టల దుకాణాల్లో కొనుగోళ్లు లేవు్న బంధువులను పిలవడానికి కూడా రైతులు వెనుకాడుతున్నారు్న పనులు లేక యువత హైదరాబాద్ కు వలస వెళుతున్నారు. "పండుగ చేసుకోవాలనే ఆశ ఉంది, కానీ పరిస్థితులు కరువును తలపిస్తున్నాయి. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది. వ్యవసాయం తోనే అన్ని రంగాలు ముడిపడి ఉంటాయి. వ్యవసాయం బాగుంటే తద్వారా వివిధ వ్యాపార వాణిజ్య సంస్థలు వ్యాపారాలు కొనసాగి ప్రతి ఒక్కరు ఆర్థికంగా బలపడతారు. కానీ ఈసారి వ్యవసాయ సాగు సంక్షోభంలో కూరుకుపోవడంతో ఆ ప్రభావం గ్రామాలతో పాటు పట్టణాలపై పడింది. దీంతో పండుగ దగ్గరకు వస్తున్న కొద్దీ పట్టణ ప్రజల్లో గుబులు రేకెత్తుతున్నది. ... అప్పుల కోసం పట్టణ ప్రజల వేట కరువు పరిస్థితితో వ్యాపారాలు నడవకపోవడంతో చిరు వ్యాపారులతో పాటు బడా వ్యాపారులు తమ తమ అవసరాల కోసం అప్పుల వేటలో పడ్డారు. పండుగ దగ్గర పడుతుండడంతో అప్పులు ఇవ్వడానికి వడ్డీ వ్యాపారాలు ముందుకు రాకపోవడంతో ఎంత వడ్డీ అయినా సరే ఇస్తామని అప్పు కావాలంటూ వడ్డీ వ్యాపారుల చుట్టూ ప్రదిక్షణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా దసరా పండుగ సంతోషం అనేక కుటుంబాల్లో కనిపించడం లేదు. ప్రభుత్వం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని

బిజెపి కార్మిక సెల్ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పా లాభిషేకం

జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 15

భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ కట్ట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ సామాజిక భద్రత కార్యక్రమం కింద వికలాంగుల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాసిల్ చౌరస్తా వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ కట్ట విజయ్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులుగా గుర్తించేందుకు గతంలో 80% ఉన్న వైకల్యాన్ని 40 శాతం వరకు తగ్గించి వారికి జాతీయ భద్రతా కార్యక్రమం కింద ఆర్థిక సాయం అందజేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. కుల,మత, ప్రాంత, పేద ధనిక అనే తేడా లేకుండా పుట్టినప్పటి నుండి ప్రతి వికలాంగులకి ఈ పథకాన్ని వర్తింప చేయడాన్ని ఆయన స్వాగతించారు. 2030 -31 వరకు ఐదేళ్లపాటు వికలాంగుల సంక్షేమ పథకాల అమలు కోసం రూ.53,428 కోట్ల బడ్జెట్ను కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వాలలో సంక్షేమ పథకాలు కేవలం కాకితాల వరకే పరిమితం అయ్యాయని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అట్టడుగు వ్యక్తి వరకు



అందే విధంగా వాటిని చిత్త శుద్ధితో అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్మిక విభాగం నాయకులు పా ల్గొన్నారు.

కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే సబ్ ఎడిటర్ విలాస్)అక్టోబర్ 15, 2026

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బతుకమ్మలకు పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో పూల బతుకమ్మలను పేర్చి, ఆయా శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వీరితో పాటుగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లయబద్దంగా బతుకమ్మ ఆడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ అంటే ప్రకృతి, వ్యవసాయం, రైతులతో మమేకం అయ్యి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని చెప్పారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులు అన్ని సమస్యల నుంచి బయటపడాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు రైతులకోసం ప్రార్థించాలని కోరారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఖజానా శాఖ అధికారి సరోజ, మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, ఉపాధి కల్పన శాఖ అధికారి విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి గ్రామైక్య సంఘంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, చెన్నారావుపేట, అక్టోబర్ 15



మండల కేంద్రంలోని పద్మావతి గ్రామైక్య సంఘంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట శివానంద్,ఏపీఎం తిలక్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు.బతుకమ్మ పాటలను భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు.అనంతరం గ్రామైక్య సంఘం సభ్యులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీవోఏ కుసుమ ఆమని,పద్మావతి సంఘం అధ్యక్షురాలు లక్క కీర్తన, ప్రధాన కార్యదర్శి ముదురు సుగుణ,ఉపాధ్యక్షురాలు కంది పూలమ్మ, కార్యదర్శి మహేశ్వరి, సహాయ కార్యదర్శి నిర్మల,సీసీలు మంజుల,సుజాత, అకౌంటెంట్ రజిత, కంప్యూటర్ ఆపరేటర్ ఉమా,సంఘ ప్రతినిధులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఫిర్యాదుతో వైద్యుడి అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 15(మీడియా టుడే):

వైద్యం పేరుతో వేధింపులకు గురిచేశాడని ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుడు నాడికూడి శైలేష్ కుమార్ (39)ను చుంచుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.మహిళ ఫిర్యాదుతో చుంచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 114/2026గా భారతీయ న్యాయ సంహిత (దీమీ), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అక్టోబర్ 15న విద్యానగర్ కాలనీ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని, చట్టపరమైన ప్రక్రియ అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

క్రీడా పోటీలు ప్రారంభించిన ఎస్పై : ఏ. శ్రీకాంత్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 15వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయ దశమి సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడోత్సవాలను గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో గురువారం ప్రారంభించారు. క్రీడా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం ఏర్పడతాయని పోటీలలో గెలుపోటములు సహజమని ఓటమిలను విజయానికి మలుపుగా మలుచుకొని జీవితంలో ఎదగాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. అనంతరం క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, ఎడవెల్లి మల్లేశం, మాజీ అధ్యక్షులు బైరు సైదులు, కలుకూరి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు నాగిళ్ళ రాము, బూడిద రాజు, ఉపాధ్యక్షులు పరకాల దశరథ, మల్లం ఉపేందర్, చెవ్వ పవన్, సూరబోయిన దయాకర్, కోశాధికారి మల్లం సాయి, ప్రధాన కార్యదర్శులు బోదాసు రాజు, క్రీడ కార్యదర్శులు పరకాల కిషోర్, మల్లం చంద్రమౌళి, ఎడవెల్లి వెంకటేశం, తక్కల్ల సురేష్, కార్యదర్శులు బద్దుల ప్రశాంత్, సలహాదారు ఇంజమూరి శేఖర్, ఎడవల్లి విజయ్, పిట్టల నరేష్, నిమ్మల శేఖర్, కూచిమల్ల రాము, యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

గౌరీమాతకు పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 15)

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. అదనపు కలెక్టర్ నర్సింగారావు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ముఖ్యంగా రెవెన్యూ శాఖ వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా సంక్షేమ శాఖలు అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఉత్తమ అలంకరణతో కూడిన బతుకమ్మలను ఎంపిక చేసి, బహుమతులు అందజేశారు.ఈ ఉత్సవాల్లో రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



కాయకల్ప అవార్డుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్తా

- ఐదు టీవీవీపీ ఆసుపత్రులకు ఆరు రాష్ట్రస్థాయి అవార్డులు

- రూ.10 లక్షల ప్రైజ్‌మనీ.. ఎకో ఫ్రెండ్లీ విభాగంలో పాల్వంచ ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు.



భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 13(మీడియా టుడే):

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యతా ప్రమాణాలు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు విశేష ప్రతిభ కనబరిచాయి. కాయకల్ప్ నాణ్యతా ప్రమాణాల పరిశీలనలో జిల్లాలోని ఐదు ఆసుపత్రులకు మొత్తం ఆరు రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయి. పరిశీలనకు హాజరైన ప్రతి ఆసుపత్రి అవార్డు సాధించి 100 శాతం విజయాన్ని నమోదు చేయడం విశేషం. ఈ అవార్డుల ద్వారా జిల్లాకు మొత్తం రూ. 10 లక్షల ప్రైజ్‌మనీ లభించనుంది.

పాల్వంచ ఆసుపత్రికి రెండు అవార్డులు..

పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (జఎజ) రాష్ట్రస్థాయి ఎకో ఫ్రెండ్లీ అవార్డుతో పాటు కమెండేషన్ అవార్డును సాధించింది. ఎకో ఫ్రెండ్లీ విభాగంలో రాష్ట్రస్థాయి అవార్డు పొందిన ఏకైక ఆసుపత్రిగా పాల్వంచ గుర్తింపు పొందింది. ఈ అవార్డుకు రూ. 5 లక్షల ప్రైజ్‌మనీతో పాటు కమెండేషన్ అవార్డుకు రూ.లక్ష లభించనుంది.భద్రాచలం, ఇల్లెందు, అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రులు ఒక్కొక్కటి చొప్పున కమెండేషన్ అవార్డులను సాధించాయి. ఈ నాలుగు ఆసుపత్రులకు కలిపి రూ. 4 లక్షల ప్రైజ్‌మనీ లభించనుంది. మొత్తంగా ఐదు ఆసుపత్రులకు ఆరు అవార్డుల ద్వారా రూ. 10 లక్షల ప్రైజ్‌మనీ దక్కనుంది.

తొలిసారే అవార్డులు సాధించిన మణుగూరు, అశ్వారావుపేట...

మణుగూరు, అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రులు తొలిసారిగా కాయకల్ప్ నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు హాజరై అవార్డులు సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. పరిశీలనకు వెళ్లిన ఐదు ఆసుపత్రులూ అవార్డులు అందుకోవడంతో జిల్లా టీవీవీపీ వైద్యరంగంలో ఇది కీలక విజయంగా నిలిచింది.

పరిశుభ్రత, నాణ్యతకు కాయకల్ప్ ప్రమాణాలు...

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఇన్‌ఫెక్షన్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, రోగులకు అందించే వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ తదితర అంశాలను కాయకల్ప్ కార్యక్రమంలో భాగంగా పరిశీలిస్తారు. ఈ ప్రమాణాలను సమర్థవంతంగా అమలు చేయడంలో జిల్లా ఆసుపత్రులు సాధించిన ఫలితాలు వైద్య సిబ్బంది కృషికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

అధికారుల సహకారం.. సిబ్బంది సమష్టి కృషి...

ఆసుపత్రులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాల కల్పనలో గత జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐఏఎస్ ప్రత్యేక సహకారం అందించారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ కూడా నిరంతరం సహకరిస్తున్నారు.జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (ణజఎూ) డాక్టర్ జి. రవి బాబు ప్రత్యేక చొరవ తీసుకుని ఆసుపత్రుల సిబ్బందికి కాయకల్ప్ ప్రమాణాలపై శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, తొలిసారిగా పరిశీలనకు హాజరైన ఆసుపత్రులు సైతం అవార్డులు సాధించేలా కృషి చేశారు. అధికారుల మార్గదర్శకత్వం, వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది సమష్టి కృషి ఈ విజయానికి దోహదపడ్డాయి.

నాణ్యతా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం: డాక్టర్ రవి బాబు..

ఈ సందర్భంగా డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవి బాబు మాట్లాడుతూ, జిల్లా టీవీవీపీ చరిత్రలో ఐదు ఆసుపత్రులు పరిశీలనకు హాజరై ఐదు ఆసుపత్రులూ అవార్డులు సాధించడం గర్వకారణమని తెలిపారు. సిబ్బంది ఈ అవార్డులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అంకితభావం, నిబద్ధతతో పనిచేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైందన్నారు. అవార్డులు సాధించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యతా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని పేర్కొన్నారు. త్వరలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఐఎస్ఓ సర్టిఫికేషన్ సాధించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.ఈ విజయంపై జిల్లా టీవీవీపీ ఆసుపత్రుల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రులకు అవసరమైన మద్దతు అందించిన ప్రజాప్రతినిధులకు, మౌలిక సదుపాయాల కల్పనలో సహకరించిన మాజీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో బి. రాహుల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

దసరా వేళ సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా గిరి బ్రదర్స్

- పేదలకు అన్నదానం.. పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

- ఉప్పల్ శ్రీకృష్ణ థియేటర్ యాజమాన్యం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





మీడియా టుడే,ఉప్పల్, అక్టోబర్ 15:

దసరా పండుగను పురస్కరించుకుని ఉప్పల్ శ్రీకృష్ణ థియేటర్ యాజమాన్యం గిరి బ్రదర్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గిరి నరసింహ, గిరి మహేశ్ నేతృత్వంలో పేదలకు అన్నదానం చేయడంతో పాటు పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.పండుగ వేళ పేదలకు ఆహారం అందించి, పట్టణ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న కార్మికులను గౌరవించడం ద్వారా గిరి బ్రదర్స్ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంపై పలువురు హర్షం వ్యక్తం చేయగా, కార్మికులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి నెలా పేదలకు అన్నదానం

ఉప్పల్ శ్రీకృష్ణ థియేటర్‌లో గిరి బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతి నెలా పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉప్పల్ పరిసర ప్రాంతాల్లోనూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తున్న గిరి బ్రదర్స్‌ను స్థానికులు అభినందించారు.

దసరా వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి

అంబేడ్కర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న 55 అడుగుల రావణాసురుడి బొమ్మ

స్టేడియం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, దసరా వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచన



సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో,అక్టోబర్ 15.

సంగారెడ్డి పట్టణంలోని అంబేడ్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల కోసం జరుగుతున్న ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం పరిశీలించారు. రావణ దహనం కోసం సిద్ధం చేస్తున్న 55 అడుగుల రావణాసురుడి బొమ్మతో పాటు బాణసంచా కాల్చేందుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.గత ముప్పై ఏళ్లుగా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ స్టేడియంలో ఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భారీ రావణాసురుడి బొమ్మ దహనం, పెద్ద ఎత్తున బాణసంచా ప్రదర్శనతో పాటు ప్రముఖ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జగ్గారెడ్డి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఏర్పాట్ల పరిశీలన సందర్భంగా స్టేడియంతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జగ్గారెడ్డి సూచించారు. ముళ్లకంపలను తొలగించి, చెత్తాచెదారం లేకుండా మైదానాన్ని శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి, ఉత్సవ నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బెస్త నగేష్, సభ్యులు, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్ , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

ఏనుమాముల మార్కెట్లో కాంటాల మోసాలను అరికట్టాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్,అక్టోబర్ 15:

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో పంటల తూకంలో జరుగుతున్న మోసాలను అరికట్టి, ఎలక్ట్రానిక్ కాంటాలను తనిఖీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మార్కెట్ డీఎంవో నాగరాజుకు సంఘం నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పంటలు పండించి మార్కెట్‌కు తీసుకొస్తున్న రైతులు వివిధ రూపాల్లో దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మార్కెట్‌లోని పత్తి యార్డును సందర్శించిన సమయంలో రైతు బుడిగ చంద్రారెడ్డి అమృత ట్రేడర్ అడ్డి దుకాణానికి తీసుకొచ్చిన పత్తి బస్తాలను మహాలక్ష్మి ట్రేడింగ్ సంస్థ కొనుగోలు చేసిందని తెలిపారు. బస్తాల తూకం పరిశీలిస్తుండగా ఎలక్ట్రానిక్ కాంటాలో అంకెలు తేడాగా కనిపించడంతో సంబంధిత సిబ్బందిని ప్రశ్నించగా, కాంటాలో షార్ట్ సర్క్యూట్ జరిగిందని సాంకేతిక సిబ్బంది తెలిపినట్లు పేర్కొన్నారు. దీంతో తూకంలో రైతులు నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని మార్కెట్ డీఎంవో నాగరాజు దృష్టికి తీసుకెళ్లి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు మార్కెట్లోని అన్ని ఎలక్ట్రానిక్ కాంటాలను తనిఖీ చేసి సక్రమంగా పనిచేసేలా చూడాలని కోరినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన డీఎంవో తూనికలు, కొలతల శాఖ అధికారులకు ఫోన్ చేసి మార్కెట్‌లోని కాంటాలన్నింటినీ తనిఖీ చేయాలని సూచించినట్లు వెల్లడించారు.మార్కెట్లో పంట విక్రయాల సమయంలో రైతులపై వివిధ ఖర్చుల భారం పడటంతో పాటు తూకంలో మోసాలు జరుగుతుండటంతో రైతులు గ్రామాల్లోనే ప్రైవేటు వ్యాపారులకు పంటలు విక్రయిస్తున్నారని సంఘం నాయకులు తెలిపారు. దీనివల్ల మార్కెట్‌కు ఆదాయం తగ్గడంతో పాటు వ్యవసాయ మార్కెట్ల మనుగడకూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైతులు తమ పంటలను సరైన తూకంతో, గిట్టుబాటు ధరకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఊరటి హంసహాల్ రెడ్డి, కోశాధికారి రవీందర్, కమిటీ సభ్యులు మోకిడే పేరయ్య,లడే మోహన్ రావు,తోట రాజేందర్,సోమిడి సాంబయ్య, బరపటి రవీందర్, ఎల్లయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు భైంసా వాసవి పాఠశాల విద్యార్థులు

- నిర్మల్ జిల్లా జట్టు తరఫున బరిలోకి ఆదిత్య, రుత్విక్, ధీరజ్, ఎవ్యవన్



భైంసా అక్టోబర్ 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

హన్మకొండలో శుక్రవారం జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో నిర్మల్ జిల్లా జట్టు తరఫున భైంసా వాసవి ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొననున్నారు. పాఠశాలకు చెందిన ఆదిత్య, రుత్విక్, ధీరజ్, ఎవ్యవన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వాసవి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్, పాఠశాల ఇన్‌చార్జి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం దక్కించుకోవడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు .హన్మకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటాలని, ఉత్తమ ప్రదర్శనతో విజయాలు సాధించి పాఠశాలకు, నిర్మల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీల్లో ఆత్మవిశ్వాసంతో ఆడి విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధి పోశెట్టి, అసోసియేషన్ కార్యదర్శి అన్నపూర్ణ, సాఫ్ట్‌బాల్ కోచ్ భూమయ్య పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థులతో భైంసా వాసవి ఉన్నత పాఠశాలలో క్రీడా ఉత్సాహం నెలకొంది.

ఘనంగా ఎమ్మెల్యే గాంధీ జన్మదిన వేడుకలు


శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 15:

పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హమీద్ పటేల్ ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఆయన చేస్తున్న సేవలు మరింత విజయవంతంగా కొనసాగాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు అందుకోవాలని హమీద్ పటేల్ ఎమ్మెల్యే గాంధీ కి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

సందర్శకులతో కిక్కిరిసిన ఆది బజార్ ట్రైబల్ మేళ



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 15:

శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటను సందర్శకులతోటి ఆడుకున్నారు. ఒడిసి నృత్య ప్రదర్శనలో శ్రీమతి భీతిక మిస్త్రి బృందం ఒడిసి నృత్య ప్రదర్శనలో మంగళ చరణ్, దుర్గ స్తుతి, మోక్ష అంశాలను కళాకారులూ ప్రతీక్ష , సుమతి మరియు కృతి లు ప్రదర్శించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఉత్తిష్ఠ ఎన్సెంబ్లె కళాకారులూ శ్రియ, శ్రావ్య, పార్థవి, తపతి, సహిష్ణ లు గంజహా కౌతం, రామాయణ శబ్దం, భైరవి, లక్ష్మి ప్రవేశం, కులుకాగా నడవరో, అమ్మ ఆనంద దయాని అంశాలను ప్రదర్శించి మెప్పించారు.ఆది బజార్ ట్రైబల్ మేళ లో తెలంగాణ బంజారా జ్యువలరీ, రాజస్థాన్ బెడషీట్స్. చున్నీస్, లడఖ్ సిల్క్ పష్మీనా శాలువాలు, స్టోల్స్, అంగురా వూల్, మొదలైన ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.

రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 15):

అచ్చంపేట పట్టణంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో గురువారం మిస్సైల్ మెన్ మాజీ రాష్ట్రపతిఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్తగ క్షిపణులు తయారీ చేయడంలో ధనవంతుగా సహాయం చేయడం అను శక్తి ఈ దేశానికి నమ్మకం కలిగించే విధంగా ఏపీజే అబ్దుల్ కలాం గారు చేసిన సేవలు జీవిత కాలం మనకు గుర్తుండిపోయే విధంగా ఉన్నాయని ఇవ్వాళ ప్రపంచ దేశాలు మన దేశాన్ని చూసి వణికిపోయే విధంగా భారతదేశాన్ని అంతా అభివృద్ధి అంత శక్తిని తయారు చేసి ఇచ్చిన ఏపీజే అబ్దుల్ కలాం కి ఘనమైన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ మహబూబ్ అలీ, గౌరవ అధ్యక్షులు ఆశు, ఉపాధ్యక్షులు వెంకటేష్, గౌరవ సలహాదారులు ముస్తాక్, మల్లేష్,కాజా, మియా, షబ్బీర్ మరియు అన్వర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీలు.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 15):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరయ్యారు.స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శివ గౌడ్ తో పాటు పాలకమండలి డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు.నూతన పాలకవర్గ సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలు నాయకులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాల కల్పనకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ మార్కెట్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రామాపురం,జెర్రిపోతులగూడెంలో ఉచిత ఎమ్మెల్సీ ఓటు నమోదు శిబిరం

విజయ్ భాస్కర ఆధ్వర్యంలో ఏర్పాటు.. ప్రారంభించిన చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు

చిలుకూరు, అక్టోబర్ 15 మీడియా టుడే



నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ నేపథ్యంలో చిలుకూరు మండలం రామాపురం,జెర్రిపోతులగూడెం గ్రామంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర ఆధ్వర్యంలో ఉచిత ఎమ్మెల్సీ ఓటు నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ శిబిరాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కీతా వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కీతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామాపురంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అర్హులైన పట్టభద్రులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, రామాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లబోతు సత్యనారాయణ, అంబటి మోహన్ రావు, మద్ది సుదర్శన్ రెడ్డి, ఎలగురి నరేష్, మురళి, పాయలి కోటేశ్వరరావు, వార్డు సభ్యులు వేర్పుల పాపారావు, వేమూరి కృష్ణయ్య, తాడేపల్లి లింగయ్య, ఉత్తం పద్మావతి స్పెషల్ మీడియా వారియర్ మీసాల సుమంత్, మేకల రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన వాకర్స్ అసోసియేషన్

వయోవృద్ధురాలు సరోజనకు ఘన సన్మానం.. - రామేశ్వరంలోనూ కలాం జయంతి వేడుకలు



మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 15)

అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను స్థానిక వాకింగ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి వాకర్స్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను, ఆదర్శప్రాయమైన జీవితాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వాకింగ్ గ్రౌండ్‌లో నిత్యం వాకింగ్ చేస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్న వయోవృద్ధురాలు సరోజనను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆమెకు పూల బొకే అందించి, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ప్రతిరోజూ వాకింగ్ చేయడం అభినందనీయమని సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముక్తవరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నూనావత్ వీరన్న, గౌరవ సలహాదారులు సంగేపు స్వామి, కన్నా వెంకటేశ్వర్లు, ఐలబోయిన వీరయ్య, బుర్రి కొమురయ్య, బట్టు సారయ్యతో పాటు సభ్యులు దోని యాదగిరి, సయ్యద్ కరీం, మడిపెద్ది భాస్కర్, వడ్డూరు రాజలింగాచారి, మచ్చిక మొగిలి, మండల మల్లేష్, అమ్మ, బాలు, నాను, బుర్ర సత్యం, ఈసం కృష్ణమూర్తి, వల్లపు శ్రీనివాస్, ఊట్ల రాజేష్, సంగెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.రామేశ్వరంలోనూ కలాం జయంతి వేడుకలుతమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం యాత్రకు వెళ్లిన గూడూరు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సైతం అక్కడ అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం రామేశ్వరంలోని కలాం నివాసం వద్ద కేక్ కట్ చేసి ఆయనకు నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు ఊకె లక్ష్మయ్య, కోశాధికారి బత్తుల శ్రీనివాస్, కార్యదర్శి పెనుక ప్రభాకర్, బీరం వెంకట్ రెడ్డి, గజ్జి మల్లయ్య, బెజ్జం రమేష్, సంగేపు బాబు, బోడ ఎల్లయ్య, బత్తుల లక్ష్మణ్, దబ్బగట్ల రమేష్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ మాల రహదారిపై ప్రమాదం దురదృష్టకరం

ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు సహకారం

ఇందువాసి గ్రామంలో అధికారుల విచారణ -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్.

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
జి నాగరాజు (అక్టోబర్ 15)

కర్ణాటకలోని యద్గిరి సమీపంలో భారత్ మాల రహదారిపై ఈనెల 10న జరిగిన ప్రమాద ఘటన దురదృష్టకరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన పలువురు కూలీలు బతుకు తెరువు నిమిత్తం ఈనెల 10న ట్రాక్టర్ పై కర్ణాటక రాష్ట్రానికి తరలి వెళ్తుండగా భారత్ మాల రహదారిపై వీరి వాహనాన్ని టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, పలువురు గాయపడ్డ నేపథ్యంలో గురువారం పలువురు జిల్లా అధికారులు ఇందువాసి గ్రామంలో విచారణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. డిడబ్ల్యూఓ సునంద, జిల్లా మైనారిటీ అభివృద్ధి శాఖ అధికారి అక్బర్ బాషా, పౌర సరఫరాల శాఖ మేనేజర్ విమల, గట్టు తహసిల్దార్ విజయ్ కుమార్, మెడికల్ అధికారి రమేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ పరిస్థితి పై విచారణ జరిపారన్నారు. ప్రమాద ఘటనలో మృతి చెందిన ఏసేపు, నాగన్న కుటుంబాలకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహకారం అందించడమే కాక వితంతు పెన్షన్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కోసం ప్రతిపాదనలు పంపించి ప్రభుత్వం నుంచి సహకారం అందేలా చూస్తామన్నారు. ఆయా కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చేర్పించి అన్ని విధాల సహకరిస్తామన్నారు. రాయచూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి తెలుసుకొని, వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బాధిత



కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వర్తింపజేసేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ మెంబర్స్, కుల, ఆదాయ, తదితర అవసరమైన సర్టిఫికెట్లను సంబంధిత రెవెన్యూ అధికారులు త్వరితగతిన మంజూరు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రమాద ఘటన పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపించి, బాధితులకు ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు భరోసా ఇస్తున్నట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఓటు హక్కును కాపాడుకొనుట ప్రతి పౌరుని హక్కు

రాజ్యాంగాన్ని కూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వం - ఎంపీ డాక్టర్ మల్లు రవి



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 15)

ఓటు హక్కు కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వం అని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి మోదీ ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో బీజేపీ ప్రభుత్వం ఓటర్ల హక్కులకు భంగం కలిగిస్తోందని, కోట్లాది మంది పేర్లు తొలగిస్తూ పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఓటు హక్కును ప్రమాదంలో పడేస్తోందని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆరోపించారు.ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను అరికట్టడానికి, ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గత రెండేళ్లుగా చేస్తున్న పోరాటం రెండో స్వాతంత్ర్య సంగ్రామంతో సమానమని ఆయన అభివర్ణించారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మల్లు రవి మాట్లాడుతూ.. ఓటరు జాబితాల సవరణలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం విశ్వసనీయతను నిలబెట్టాలని, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ, భూముల రీ సర్వే, వైద్య సేవలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 15)

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, భూముల రీ సర్వే, వైద్య సేవల నిర్వహణను జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ గురువారం విస్తృతంగా తనిఖీ చేశారు. బొద్దుగొండ, మదనాపురం గ్రామాల్లో పర్యటించి వివిధ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. అనంతరం గూడూరు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఓటరు జాబితా సవరణను పకడ్బందీగా చేపట్టాలి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ, కొత్త పేర్ల నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అర్హులైన ఓటర్లందరికీ జాబితాలో చోటు కల్పించేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ నెల 15, 16 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ముసాయిదా జాబితాలో ఏఎస్‌డీఈ (గైర్హాజరు, వలస వెళ్లినవారు, మరణించినవారు, నకిలీ ఓటర్లు) విభాగంలో పేర్లు తొలగించబడిన వారిలో అర్హులైన వారు, పొరపాటున పేర్లు తొలగించబడిన వారు కూడా ఈ శిబిరాల్లో ఫారం-6 సమర్పించవచ్చని పేర్కొన్నారు.ఈ రెండు రోజుల్లో ఫారం-6 సమర్పించిన అర్హులైన వారి పేర్లను నవంబర్ 9న ప్రకటించనున్న తుది ఓటరు జాబితాలో చేర్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హులైన పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

భూముల రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి

మదనాపురం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సర్వే నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ముందస్తు సమాచారం అందించి, వారి భూముల హద్దులను ముందుగానే నిర్ధారించుకునేలా చూడాలని సూచించారు. దీంతో సర్వే ప్రక్రియ సులభంగా, పారదర్శకంగా పూర్తవుతుందని పేర్కొన్నారు.ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని, తక్కువ నీటితో సాగయ్యే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించి చేపట్టాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు.మండలంలో సాగునీరు, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అర్హులైన రైతులందరికీ పంట రుణాలు అందేలా చూడాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై ఆరా

అనంతరం గూడూరు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పిల్లల వార్డు, మహిళల వార్డు, పురుషుల వార్డులను పరిశీలించారు. మందుల నిల్వ గది, ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.
వార్డుల్లో చికిత్స పొందుతున్న చిన్నారులు, ఇతర రోగులను ఆప్యాయంగా పలకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో



అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ 'మీ ప్రమాణం యాప్'లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలోని అన్ని సబ్ సెంటర్లలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్య కార్యక్రమాలను నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం ప్రజలకు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో ఎక్స్‌రే, ల్యాబ్‌తో పాటు అవసరమైన ఇతర సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్య సిబ్బంది బాధ్యత అని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ పర్యటనలో ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ చీర శ్రీనివాసులు, స్థానిక తహసీల్దార్ నాగభవాని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేష్ రెడ్డి, సర్వేయర్లు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల ఆందోళన బాట మూడో రోజుకు చేరిన సమ్మె

- ఆర్డీఓ కార్యాలయం ఎదుట వంటా వార్పుతో నిరసన.



నిర్మల్ అక్టోబర్ 15 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె గురువారంతో మూడో రోజుకు చేరుకుంది. జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఉద్యోగులు సమ్మె నిర్వహిస్తూ తమ నిరసనను కొనసాగిస్తున్నారు. సమ్మెలో భాగంగా గురువారం ఉద్యోగులు వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, ఉద్యోగులు మాట్లాడుతూ.. జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో ఎన్నో ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ ప్రజలకు సేవలందించడంలో వెనుకడుగు వేయడం లేదని అయినప్పటికీ తమ ఉద్యోగాలకు తగిన భద్రత లేకపోవడం, దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఎన్‌హెచ్ఎం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి, భవిష్యత్తుపై భరోసా కల్పించాలని కోరారు.డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే మూడు రోజులుగా సమ్మె కొనసాగుతున్నప్పటికీ తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి చర్చల ద్వారా పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.గురువారం నిర్వహించిన వంటావార్పు కార్యక్రమం ద్వారా ఉద్యోగులు తమ ఐక్యతను చాటుతూ నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని జేఏసీ ఉద్యోగులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

పూలను దైవాలుగా కొలిచే పండుగ బతుకమ్మ

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

గౌరీమాతకు పూజలు నిర్వహించిన మహిళా ఉద్యోగులు

మహిళల ఆటపాటలతో సందడిగా మారిన కలెక్టరేట్



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,అక్టోబర్ 15.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం ఘనంగా నిర్వహించారు . వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ లలితాదేవి, ఉద్యానవన శాఖ అధికారి పి. సోమేశ్వర్‌రావు, టీజీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్ పూజా కార్యక్రమాల్లో పాల్గొని గౌరీమాతకు, బతుకమ్మలకు పూజలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .. మహిళలను శక్తి స్వరూపిణులుగా గౌరవించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని అన్నారు .పూలను దైవాలుగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తీరొక్క రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను చేతబూని మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బతుకమ్మల చుట్టూ సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ సందడి చేశారు. అనంతరం గౌరీమాతకు, బతుకమ్మలకు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో ఏటా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కలెక్టరేట్ సమీపంలోని కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేయాలి

పంటల రక్షణకు రానున్న 15--20 రోజులు కీలకం..

నీటి సంరక్షణ, ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి - సీఎస్ సంజయ్ జాజు

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 15.

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకుంటున్న మార్పులు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రస్తుత పంటలను కాపాడేందుకు వ్యవసాయ, విద్యుత్, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత, వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గురువారం సీఎస్ సంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇందులో భాగంగా సింగూరు జలాశయంలో నీటి నిల్వలను పరిశీలించారు. అనంతరం పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ట్రాన్స్‌కో సీఎండీ జితేష్ వి. పాటిల్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సింగూరు జలాశయంలో నీటిమట్టం, జిల్లాలో తాగునీటి లభ్యత, వర్షపాతం, పంటల సాగు పరిస్థితులు, తాగునీటి సరఫరాకు రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికల గురించి సీఎస్‌కు వివరించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని సూచించారు. గ్రామాల వారీగా తాగునీటి అవసరాలను గుర్తించి, అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో కార్యాచరణ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. అగ్రిమెంటేషన్ అవసరమైన పనులన్నింటినీ నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో అవసరమైనప్పుడు నీటి రవాణా ఏర్పాట్లు చేయడంతో పాటు అవసరమైన బోర్‌వెల్లను హైరింగ్ చేసుకోవడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న 15--20 రోజులు పంటల రక్షణకు అత్యంత కీలకమైనందున వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితులను పరిశీలించి రైతులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక విద్యుత్ భారం పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి, స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పశుగ్రాసం కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వీబీజీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులు, నీటి నిల్వ కుంటల నిర్మాణం వంటి పనులను గుర్తించి చేపట్టాలని, అవసరమైన పనుల జాబితాను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం చౌటకూర్ గ్రామంలో కౌలు రైతు గొల్ల మహేష్ ఏడు ఎకరాల్లో సాగు చేస్తున్న పత్తి పంటను సీఎస్ పరిశీలించారు. వర్షాలు



సకాలంలో కురవకపోవడంతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని రైతు వివరించారు. వర్షపాతం లోటు, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల స్వల్పకాలిక కూరగాయ పంటలను సాగు చేయాలని సీఎస్ సూచించారు.

ట్రాన్స్‌కో సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలమట్టాలు తగ్గి విద్యుత్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆకుకూరలు, కూరగాయలను పండించడంతో పాటు కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం వంటి అనుబంధ రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందేలా సంబంధిత శాఖల అధికారులు తగిన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 15):



అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశమై ఎన్నికల నిర్వహణ, పార్టీ శ్రేణుల సమన్వయం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ ఎన్నికల కార్యాచరణను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

సూపర్ ఎలినీ ఓ తో విద్యుత్, నీటి కష్టాలు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 15):



సూపర్ ఎల్ ని ఓ ప్రభావంతో రాబోయే రోజుల్లో విద్యుత్,నీటి సమస్యలు తీవ్రంగా ఎదురయ్యే అవకాశం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ప్రజలు విద్యుత్తును, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందస్తు ప్రణాళికను సిద్ధం చేస్తారని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో బతుకమ్మ సంబరాలు

కూచిపూడి నృత్య ప్రదర్శనలతో అలరించిన కళాకారులు

- బతుకమ్మ ఆటపాటలతో సందడి చేసిన మహిళలు

- 'శక్తి సమర్పణ' నృత్యరూపకంతో ఆకట్టుకున్న చిన్నారులు



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 15:

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఉప్పల్ మినీ శిల్పారామంలో మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి, సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. డాక్టర్ ప్రియాంక భారదే శిష్య బృందం ప్రదర్శించిన 'శక్తి సమర్పణ' కూచిపూడి నృత్యరూపకం విశేషంగా ఆకట్టుకుంది. అంబ పరాకు, రంగపూజ, వినాయక కౌతం, హిరణ్మయి లక్ష్మీం, శివతాండవం తదితర అంశాలను స్నేహ, అన్వి, రోషిని, జాన్వీ, మనస్వి, శ్లోక, భక్తి, ఆద్య, ఆరోహి, మౌనిక తదితర కళాకారులు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు

ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి.

కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం.

పేద కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి గా ఎదిగిన గొప్ప శాస్త్రవేత్త..

కోదాడ, అక్టోబర్ 15 (మీడియా టుడే)-:



భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేనీ కుసుమ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కలాం జయంతి సందర్భంగా కోదాడ పట్టణం గాంధీ పార్క్ లో ఉన్న కలాం విగ్రహానికి స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తో కలిసి కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి తొలి మిస్సైల్ ను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎక్కడో పేద కుటుంబంలో జన్మించి ప్రపంచవ్యాప్తంగా అభిమానులును సంపాదించుకున్నారని అన్నారు. రాష్ట్రపతి గా ఎదిగిన గొప్ప శాస్త్రవేత్త భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలామ్ అని ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ట్రస్టు సభ్యులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చీఫ్ అడ్వైజర్ పైడిమరి సత్తిబాబు, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గారినే ఉమా, శ్రీధర్, చారుగండ్ల రాజశేఖర్, కుక్కడుపు బాబు, యాదా సుధాకర్, వెంపటి వెంకటరమణ, గుడిగుట్ల సాయి, వెంపటి ప్రసాద్, చీటర్ల హనుమంత రావు,దేవరశెట్టి శంకర్,కొండ్లె రవి,స్వామి పుల్లయ్య, పత్తి నరేందర్,బొగ్గారపు రామ్మూర్తి, పైడిమర్రి సుధాకర్, చిత్తలూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ శ్రేణులతో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా టౌన్, నల్లగొండ జిల్లా నల్లగొండ బ్యూరో



హాలియా పట్టణం, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారి క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారుపాల్గొన్న రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ గారు,రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి,బాబురావు నాయక్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన మొత్తం అవినీతిమయంగా మారిందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. 2014లో కేసీఆర్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టినప్పుడు రాష్ట్రంలో 7778 మెగా విద్యుత్ ఉత్పత్తి ఉంటే కెసిఆర్ ముఖ్యమంత్రి బాధ్యతలనుంచి దిగిపోయే నాటికి 24 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.నాడు కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయానికి పరిశ్రమలకు గృహ అవసరాలకు 24 గంటల పాటు కరెంటు సరపర ఉండేదని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయిందని తెలిపారు.వ్యవసాయానికి ఐదు గంటల కరెంటు కూడా ఇచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. గృహ అవసరాలు పరిశ్రమలకు సైతం ప్రభుత్వం విద్యుత్ సరఫరాలలో కోతలు విధిస్తుందన్నారు.దామచర్ల వద్ద 4000 మెగావాట్లతో గత కెసిఆర్ ప్రభుత్వం యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం 400 మెగావాట్ల విద్యుత్తు కూడా ఉత్పత్తి చేయలేక పోతుంది అన్నారు.యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి చేయకపోవడానికి గల కారణాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడుగుతే సింగరేణి వారు బొగ్గు సరఫరా చేయడం లేదని చెప్తే ఇదే విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నేతలు సింగరేణి హెడ్ ఆఫీస్ కి వెళ్లి అడిగితే ముఖ్యమంత్రి సింగరేణికి 60,000 కోట్ల బాకీ పడిందని చెప్పడం జరిగిందని తెలిపారు.విద్యుత్ ఉత్పత్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం బొగ్గులు కొనే పరిస్థితి కూడా లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సింగరేణిలో పదివేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు.సింగరేణి బొగ్గు కుంభకోణంలో కాంగ్రెస్ బిజెపిలు రెండు కలిసి నాటకమాడుతున్నాయని అన్నారు.బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న సింగరేణి బొగ్గు కుంభకోణాన్ని సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.సింగరేణి ప్రైవేట్ పరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేస్తున్న బొగ్గు అంత ఎవరు మాయం చేస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2023లో సింగరేణి సంస్థ 70 మిలియన్ టన్నుల బొగ్గులు ఉత్పత్తి చేసిందని తెలిపారు ఇది ఏటేటా పెరుగుతుంది తప్ప తగ్గదు కానీ 2025 లో కాంగ్రెస్ పాలనలో కేవలం ఈ 58 మిలియన్ టన్నుల బొగ్గును మాత్రమే ఉత్పత్తి చేశారని తెలిపారు.సింగరేణి కార్మికులు చేసిన బొగ్గు ఉత్పత్తిని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోల్మాల్ చేస్తున్నారని విమర్శించారు.కెసిఆర్ పాలనలో బొగ్గు గుర్తులేదు కరెంటు కొరతలేదు నీళ్ల కొరత లేదు పదేళ్లు బ్రహ్మాండంగా నడిచిన సింగరేణి ఇప్పుడు ఈ దుస్థితిలో ఉండడానికి కారణం ఎవరో ప్రజలు ఆలోచించాలి అని కోరారు. రాష్ట్రానికి సింగరేణికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే శ్రీరామరక్షని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చురుకుగా పాల్గొనాలని కోరారు.

కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

గణపురం పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 15



గణపురం మండల కేంద్రంలో వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ గణపురం పోలీస్ స్టేషన్‌తో పాటు గణపురం సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాల నిర్వహణ, పరిశుభ్రత, రికార్డులు, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి, నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూబాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనల నియంత్రణతో పాటు రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించాలని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు.ఈ తనిఖీల్లో భూపాలపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ సంపత్ రావు, ఘణపురం సీఐ కర్ణాకర్ రావు, ఎస్ఐ అశోక్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరు ఎస్హెచ్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/అక్టోబరు15/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గురువారం రోజు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టిఎఎస్సీఎ)రాష్ట్ర కమిటీ పిలుప్ మేరకు ఆలేరు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓని జిల్లా సంయుక్త కార్యదర్శి బండారు బిక్షపతి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు ఒగ్గు క్రిస్టోఫర్, పసల రోమనులు మర్యాద పూర్వకంగా కలిసి శాలవుతో సత్కారించి, సీనియర్ సిటిజన్ అక్ట్ హాండ్ బుక్ ను అందచేసి సీనియర్ సిటిజన్ అక్ట్ వాల్ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో వల్లల మధుసూధన్, నెమిలే రాజమల్లయ్య, చితకింది లక్ష్మయ్య, చెక్క యాదగిరి, మోరిగాడి బాలరాజు, ఘనపురం ప్రభాకర్, సామల కిష్టయ్య,పలువూరు వయోజనులు పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి: జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు15/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆటో మొబైల్ దొంగతనాలు, ఇళ్లలో చోరీలు, స్నాచింగ్‌లు, ఇతర దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ భువనగిరి డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఎస్పీ ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేసి, వారి కదలికలపై నిఘా పెట్టాలని సూచించారు. నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.సమావేశంలో భువనగిరి డీఎస్పీ రవీందర్, సీఐ చంద్రబాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ బాబు, ఎస్ఐలు అనిల్, శ్రీశైలం, ఐటీ సెల్ ఇన్‌చార్జ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు (రేషన్ కార్డులు) అందజేసిన ఎమ్మెల్యే : కుంభంలి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ :







యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవీశ్రీ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్, కళ్యాణలక్ష్మి --షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ కార్డులు (రేషన్ కార్డులు) అందించడం ద్వారా ఆహార భద్రతకు భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందేందుకు వీలవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు ఏ ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని ఆనాడు దివంగత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చిన రేషన్ కార్డులు ఇప్పటివరకు ఉన్నాయని ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు చేసి వివిధ అభివృద్ధి పథకాల కు నిరుపేదలైన బడుగు బలహీన వర్గాల లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం సరఫరా చేయడానికి వీలుగా ఈ స్మార్ట్ కార్డులను రాష్ట్ర ద్వారా అందిస్తున్నామని అదేవిధంగా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద కుటుంబాలు తమ ఆడపిల్లల వివాహాల విషయంలో ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 68 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం 68,07,888/- రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి --షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గరిసె రవి, వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య భీమా నాయక్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, వలిగొండ శాఖ గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మేరు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, డైరెక్టర్లు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు కంచన పల్లి గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి, ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి మండల తహసీల్దార్ దశరథ నాయక్ శ్రీకాంత్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ పల్లవి ఆర్ఐ లు కరుణాకర్ రెడ్డి ఐలాపురం నగేష్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ కార్యదర్శి చెరుకు శివయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు, శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశం, వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం పైల్వాన్ పురం గ్రామ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి, రెడ్లరేపాక గ్రామ సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్, వెల్వర్తి గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ సర్పంచ్ లు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రపెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు.



సూర్యాపేట / నేరేడుచర్ల, అక్టోబర్ 15. మీడియా టుడే :
రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు, గురువారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని స్పందన, వైస్ చైర్మన్ మునగాల భాస్కర్ రెడ్డి తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేసి, పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులను వరదలగా తీసుకొస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని వర్గాలను కలుపుకొని సమన్వయంతో రాజకీయం చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని అన్నారు. సుదీర్ఘ కాలంగా పార్టీలు మారకుండా రాజకీయాలు కొనసాగిస్తున్న వారికి పదవులు లభిస్తాయి అన్నారు. పార్టీ అభివృద్ధికి పని చేస్తున్న వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని తెలిపారు, గోదాముల నిర్మాణం చేపట్టి రైతుల అవసరాలను తీర్చాలని అన్నారు. ప్రభుత్వం ఇటీవలనే నేరేడుచర్ల మున్సిపాలిటీ కి అభివృద్ధి పనులకు 260 కోట్ల రూపాయలు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు, నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రంగినేని స్పందన రాజీవ్ మాట్లాడుతూ.. తాను విదేశాలలో ఉన్నత ఉద్యోగం చేస్తున్నప్పటికీ రైతులకు, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల లోకి వచ్చా అన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి, మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నూతన పాలకవర్గ నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్ కి నేరేడుచర్ల, పాలకవీడు మండలాల ప్రజా ప్రతినిధులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్లుగా కర్ణం రామ నరసయ్య, బుర్రి వెంకయ్య, సూరోజు రవీంద్ర చారి, ఊటుకూరు సైదులు, పల్లె కాశయ్య, కత్తి శ్రీనివాసరెడ్డి, ధనావత్ సైదులు, రమావత్ వశ్య నాయక్, చింతలచెరువు ప్రియాంక, పోతురాజు జ్యోతి, రెబ్బ రమేష్, పోలా విశ్వనాథం మున్సిపాలిటీ చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డిలు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. మొదట స్థానిక ప్రధాన కూడలి నుండి మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు చైర్మన్ రంగనేని స్పందన రాజీవ్ లతోపాటు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం చైర్మన్ దంపతులకు గజమాల వేశారు, హుజూర్ నగర్ మున్సిపల్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, నేరేడుచర్ల హుజూర్నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, కోతి సంపత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాముల శివారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశముఖ్, పాలకవీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మాజీ జెడ్పిటిసి మాలోత్ మోతిలాల్ నాయక్, బెల్లంకొండ నరసింహారావు, మాజీ వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మాజీ సహకార సంఘం చైర్మన్ చలసాని శ్రీనివాస్, కౌన్సిలర్లు కొణతం మంజుల, లక్ష్మి శ్రీనివాస్ , ఇంజమూరి శ్రీకాంత్, నన్నెపంగా శ్రీను, కొ ఆప్షన్ సభ్యులు శ్రవణ్ రెడ్డి, షేక్ మొగలాబి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, పాలక వీడు సర్పంచుల ఫోరం అధ్యక్షులు రహీముద్దీన్, గరిడేపల్లిమాజీ ఎంపీపీ పెండెమ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశట్ల రమేష్ బాబు, సర్పంచులు పారేపల్లి సత్యనారాయణ, చిన్న వెంకన్న, వల్లంశెట్లలచ్చయ్య, రాచకొండఅజయ్ కుమార్, రణపంగ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

- అక్టోబర్ 16న ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ నిలిపివేత

- లైన్లను టవర్లపైకి మారుస్తున్న నేపథ్యంలో అంతరాయం

మీడియా టుడే, చిల్కానగర్, అక్టోబర్ 15:
విద్యుత్ లైన్లను టవర్లపైకి మార్చే పనుల కారణంగా అక్టోబర్ 16వ తేదీ శుక్రవారం చిల్కానగర్ పరిధిలోని సూర్య హిల్స్, బాలాజీ హిల్స్, హేమానగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏఈ/ఆపరేషన్ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. విద్యుత్ నిలిపివేసే ప్రాంతాలు: సూర్య హిల్స్– నార్త్ బాలాజీ హిల్స్– రెడ్డీస్ కాలనీ– సాయి భవాని నగర్– గాయత్రి హిల్స్ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకొని, విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నట్లు తెలిపారు.

రిమ్మనగూడ బూరుగుపల్లి రోడ్డుపై గుంతలు పూడ్చిన పాలకవర్గం

సర్పంచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మరమ్మతు పనులు - గ్రామస్తుల హర్షం



గజ్వేల్ అక్టోబర్ 13 మీడియా టుడే:
గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో రిమ్మనగూడ నుండి బూరుగుపల్లి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయం కావడంతో గ్రామస్తులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గుంతల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ఆటోలు విద్యార్థులు వృద్ధులు ప్రయాణించడం కష్టంగా మారింది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పాలకవర్గం ముందుకు వచ్చి రోడ్డుపై ఉన్న గుంతలను కాంక్రీట్ తో పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రజల భద్రత సౌకర్యమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. కెనాల్ బ్రిడ్జి వద్ద పూర్తి రోడ్డును శాశ్వతంగా మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిషోర్ రెడ్డి, నాయకులు సిహెచ్ . రాజు,వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి,రజినీకాంత్, కిరణ్, అరవింద్ రెడ్డి,స్వామి, సాయిలు, నర్సింలు, శివులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారు



చిలుకూరు అక్టోబర్ 15 మీడియా టుడే
చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామంలో కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అమ్మవారికి వ్యవసాయ రైతులు పండించేటువంటి అన్ని రకాల కూరగాయలతో అలంకరణ చేశారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రైతు పండించే కూరగాయలతో ఒకరోజు అమ్మవారు కొలువుదీరుతారు ఎందుకంటే వ్యవసాయదారులు ఏరకంగా నష్టపోవద్దని పంటలలో మంచి లాభాలు అర్జించి మంచిగా పంటలు అభివృద్ధి చెందించాలనే ఉద్దేశంతో ఇలా అమ్మవారికి అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారని కమిటీ సభ్యులు తెలియపరిచారు ఇట్టి కార్యక్రమానికి రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ వారి సతీమణి అపర్ణతో మరియు కమిటీ సభ్యులందరితో కలిపి ఇట్టి పూజని నిర్వహించి అమ్మవారికు అలంకరించిన కూరగాయలతో ప్రసాదాలు తయారుచేసి భక్తులందరికీ పంచి పెట్టారు ప్రతి కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వేముల అశోక్,ఆలేటి మణికంఠ,అరె కంటి ప్రశాంత్, కత్తి వీరబాబు,మల్లెల శ్రీను,వేముల శ్రీను వేముల,శివకృష్ణ, గిద్దె శ్రీను,జిల్లపల్లి నరేష్ వేముల నవీన్,వేముల సైదులు, ఆలగడప మహేష్, మిర్యాల వంశీ, రాంపంగు వీరబాబు, రాయబారపు సురేష్, ఆరకంటి వెంకటరమణ,వేముల సురేష్, వేముల ఎల్లయ్య,మల్లెల నాగరాజు, బొడ్డుపల్లి సైదులు, బొడ్డుపల్లి ఎల్లయ్య బొంత నాగరాజు, చరణ్, మనీ,సాయి,విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు


ప్రతాప్ సింగారంలో డ్రైనేజీ లీకేజీతో ప్రజల అవస్థలు!



టూ బీహెచ్‌కే పరిసరాల్లో అధికారుల నిర్లక్ష్యం.. దోమల బెడదతో చిన్నపిల్లలు, పెద్దలకు అనారోగ్య సమస్యలుప్రతాప్ సింగారం: ప్రతాప్ సింగారంలోని టూ బీహెచ్‌కే పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నీరు రోడ్లపైకి ప్రవహిస్తూ పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రతకు కారణమవుతోంది. దీనివల్ల తీవ్ర దుర్వాసన వ్యాపించడంతో పాటు దోమల బెడద కూడా పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ లీకేజీ కారణంగా ఏర్పడుతున్న అపరిశుభ్ర వాతావరణం, దోమల బెడదతో చిన్నపిల్లలు, పెద్దలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. డ్రైనేజీ లీకేజీని వెంటనే అరికట్టి, మురుగునీటిని తొలగించి, పరిసరాలను శుభ్రపరచడంతో పాటు దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతాప్ సింగారం టూ బీహెచ్‌కే పరిసరాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రామాపురం క్రాస్ రోడ్డులో సాయిమందిరంలో విశేష పూజలు, అన్నదానం

దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ



కోదాడ, అక్టోబర్ 15 (మీడియా టుడే)–:
కోదాడ మండల పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథునికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మందిరం చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ, దాతల సహకారంతో మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అన్నదానం మహాదానమని, భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. సాయిబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ దాతల సహకారంతో మరిన్ని ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు సాయి శర్మ, ముండ్రా రామారావు, ఆదినారాయణ, పూర్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

5 లక్షల లంచం డిమాండ్ - కీసర డిప్యూటీ తహసీల్దార్, వీఆర్ఓ ఏసీబీకి చిక్కారు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 15:
మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కీసర మండలానికి చెందిన డిప్యూటీ తహసీల్దార్ మరియు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్ఓ) గురువారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి పట్టుబడ్డారు. ఫిర్యాదుదారుని కుటుంబానికి చెందిన వ్యవసాయ ఆస్తులను 'నిషేధిత ఆస్తుల జాబితా' (ఙూతీశీఫ్రశ్రఎఱ్ఱవఁ శ్రీఱర్) నుండి తొలగించేందుకు వీరు రూ. 5 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏసీబీ విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, డిప్యూటీ తహసీల్దార్ అమనగంటి సందీప్ కుమార్ రెడ్డి రూ. 5 లక్షలు డిమాండ్ చేయగా, అందులో మొదటి విడతగా రూ. 2.5 లక్షలను కావలి బాలకృష్ణ అనే వ్యక్తి ద్వారా స్వీకరించారు. రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న, ఫిర్యాదుదారుని తల్లి మరియు ఇతర కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న వ్యవసాయ ఆస్తులను ఆ జాబితా నుండి తొలగించే ప్రక్రియను పూర్తి చేసేందుకు ఈ లంచం అడిగారు.

వీఆర్ఓ మధ్యవర్తిగా వ్యవహరించినట్లు ఆరోపణ

డిప్యూటీ తహసీల్దార్ ఆదేశాల మేరకు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్ఓ) నన్నూరి విజయ్ కుమార్ రెడ్డి, ఈ కేసులో రెండో నిందితుడైన బాలకృష్ణను ప్రేరేపించి, ఫిర్యాదుదారుని నుండి లంచం మొత్తాన్ని స్వీకరించేలా చేశారని ఏసీబీ పేర్కొంది. డిమాండ్ చేసిన లంచంలో భాగంగా రూ. 2.5 లక్షలను తీసుకుంటుండగా, రంగారెడ్డి పరిధికి చెందిన ఏసీబీ అధికారులు బాలకృష్ణను పట్టుకున్నారు. అతని వద్ద నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ ఇద్దరు రెవెన్యూ అధికారులు అక్రమంగా, నిజాయితీ లేని పద్ధతిలో వ్యవహరించి, అనవసరమైన లబ్ధిని పొందాలని ప్రయత్నించారని ఏసీబీ అధికారులు అన్నారు. డిప్యూటీ తహసీల్దార్, వీఆర్ఓ మరియు బాలకృష్ణలను నాంపల్లిలోని ఎస్‌పీఈ (స్రూజు) మరియు ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరచగా, వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, ప్రజలు ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని అధికారులు కోరారు. అలాగే, తెలంగాణ ఏసీబీకి చెందిన అధికారిక సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు.



లలిత త్రిపుర సుందరి దేవీ అవతారంలో అమ్మవారి దివ్య దర్శనం

-పూజలో పాల్గొన్న జమాల్ పూరి సతీష్ రితిక దంపతులు


మర్కుక్,అక్టోబర్ 15 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఐదవ రోజు గురువారం జమాల్ పూరి సతీష్ రితిక దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని వేద పండితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం లలిత త్రిపుర సుందరి దేవీ అవతారంలో అమ్మవారు దివ్య దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి టోకెన్ చీర 101రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవా సమితి తెలిపారు. ఈ కార్యక్రమంలో శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పిస్తా గింజల్లో బతుకమ్మ దుర్గమ్మ అద్భుత రూపం చిత్రించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

గజ్వేల్: అక్టోబర్ 15మీడియా టూ డే



శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు వినూత్న కళాఖండంతో అందరినీ ఆకట్టుకున్నారు. సాధారణంగా ఉపయోగించే రంగులు, పెయింట్లకు భిన్నంగా పిస్తా గింజలను మాత్రమే ఉపయోగించి సుమారు నాలుగు అడుగుల పరిమాణంలో బతుకమ్మ, దుర్గాదేవి చిత్రాన్ని రూపొందించారు. 12 గంటల పాటు అహర్నిశలు శ్రమించి, ప్రతి పిస్తా గింజను భక్తిశ్రద్ధలతో అమర్చి ఈ కళాఖండాన్ని రూపొందించానని వివరించారు. నవరాత్రి రోజుల్లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించి, ఆమె అనుగ్రహాన్ని పొందాలని భక్తులకు సూచించారు. భక్తి భావనకు కళా సృజనను జోడించి రూపొందించిన చిత్రం శరన్నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

శరన్నవరాత్రి వేడుకల్లో ఆధ్యాత్మిక శోభ

అమ్మవారి కృపతో పటాన్ చెరు ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి..



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 15 :
శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం పటాన్ చెరు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ మహంకాళి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో తెలంగాణ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆదిత్యరెడ్డి తెలిపారు. దేవాలయానికి విచ్చేసిన ఆదిత్యరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు మరియు అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.

భూ హద్దులు, విస్తీర్ణం సరిచూసుకోవాలి

భూ భారతి లీ సర్వేపై రైతులకు అవగాహన.

మార్కుక్ అక్టోబర్ 15 మీడియా టూ డే




-భూ భారతి భూ రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తమ భూముల హద్దులు విస్తీర్ణం రెవెన్యూ రికార్డుల వివరాలను సరిచూసుకోవాలని తహసీల్దార్ సరిత సూచించారు. మండలంలోని అంగడి కిష్టాపూర్‌లో గురువారం సర్పంచ్ కాసుల కొండల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. పట్టాదారు పాస్‌పుస్తకాల్లోని వివరాలను రెవెన్యూ రికార్డులతో సరిపోల్చుకోవాలని ఏవైనా తప్పులు గుర్తిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. భూ సర్వే ప్రక్రియపై రైతులు అవగాహన పెంచుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి సుదర్శన్‌గౌడ్, ఆర్ ఐ బాలయ్య, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు కీలక ముందడుగు.

సీఎం ప్రజావాణి ద్వారా దరఖాస్తులకు అవకాశం.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 15):



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల గుర్తింపు, వారి సమస్యల పరిష్కారం దిశగా మరో ముందడుగు పడిందని తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్, టీజేఏసీ నాయకుడు శ్రీనివాస్ తెలిపారు. ఉద్యమకారులకు గుర్తింపు కల్పించి, వారి సమస్యలను పరిష్కరించి అర్హులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో వినతిపత్రం అందజేసినట్లు వెల్లడించారు. వినతిపత్రంలో తెలంగాణ ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వారి గుర్తింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరినట్లు శ్రీనివాస్ తెలిపారు. దీనిపై ప్రభుత్వం స్పందించి, సీఎం ప్రజావాణి ద్వారా దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించే అంశంపై ఉన్నతాధికారుల ద్వారా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజీవ్ జాజు ఖ.ూా. చీశీవ చీశీ. 6812/ూశీశ్రీ.జ/ూ2/2026, తేదీ 13-10-2026 ద్వారా సంబంధిత ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు కల్పించడంతో పాటు, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు అందించాలని శ్రీనివాస్ కోరారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సులభతరం చేసి, పారదర్శకంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు చేసుకునే ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యమకారుల సమస్యలపై స్పందించి దరఖాస్తుల ప్రక్రియకు అవకాశం కల్పించే దిశగా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో పాటు సంబంధిత అధికారులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు గుర్తింపు కల్పించే ప్రక్రియను మరింత వేగవంతం చేసి, వారి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు జక్క కిష్టయ్య, నాసరయ్య, విజయమోహన్ తదితరులు పాల్గొని తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు.

బుధవార్ పేట్ హనుమాన్ ఆలయంలో వైభవంగా దుర్గామాత ఉత్సవాలు

నిర్మల్ పట్టణం: (మీడియా టుడే సబ్ ఎడిటర్ వీలాస్)



నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవార్ పేట్ నంబర్ 1 హనుమాన్ ఆలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారిని లలితా త్రిపుర సుందరీదేవిగా విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో లలితా సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం అమ్మవారికి కుంకుమార్చన చేశారు. భక్తులు అమ్మవారిని స్మరిస్తూ పారాయణంలో పాల్గొని పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు ప్రత్యేకంగా అలంకరించబడగా, లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చనతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శంకర్, ఆదుముల్ల నరహరి, రవీందర్ పాండే, మారుగొండ నరేందర్, బద్రి శ్రీనివాస్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

మందుముల పరమేశ్వర్ రెడ్డి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి కృషి చేయాలి

- కాలనీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచన



మీడియా టుడే,ఉప్పల్, అక్టోబర్ 15: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, డివిజన్ కోఆర్డినేటర్ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించేందుకు కాలనీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని, అర్హుల వివరాలను సేకరించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఎన్నికల కార్యాచరణలో భాగంగా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ఓటరు నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

తీజ్ వేడుకల్లో పాల్గొని గిరిజనులతో కలిసి నృత్యం చేసిన గండ్ర




భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 15

భూపాలపల్లి సింగరేణి ఏరియా రెస్క్యూ,1 ఇంక్లైన్, 6 ఇంక్లైన్‌తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కుందూరుపల్లి గ్రామంలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సోదరులు, సోదరీమణుల తో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తూ వేడుకల్లో సందడి చేశారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు,గిరిజన ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున డెయిరీ పాల ఉత్పత్తిదారుని కుటుంబానికి 40వేల బీమా చెక్కు అందజేత


డెయిరీ యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపిన పాడిరైతు కుటుంబం



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే ,అక్టోబర్ 15

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని నాగార్జున డెయిరీ పాల సేకరణ కేంద్రంలో నిరంతరం పాలు పోస్తూ,డెయిరీ అభివృద్ధికి సహకరించిన పాల ఉత్పత్తిదారుడు అనగొని రవీందర్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందారు.ఆయన మృతి నాగార్జున డెయిరీకి తీరని లోటని సంస్థ ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రవీందర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు నాగార్జున డెయిరీ యాజమాన్యం తక్షణమే స్పందించింది.డెయిరీ పరిధిలోని జన శ్రీ బీమా యోజన పథకం కింద మంజూరైన ?40,000 (నలభై వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని గురువారం వారి కుటుంబ సభ్యులకు డెయిరీ ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా డెయిరీ అధికారులు మాట్లాడుతూ నాగార్జున డెయిరీ ఎల్లప్పుడూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని,కష్టకాలంలో ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగార్జున డెయిరీ సీఈఓ కృష్ణ ప్రసాద్,ఏజీఎం సుధాకర్,ప్రొక్యూర్మెంట్ ఏజీఎం వెంకటస్వామి,సీసీఎం మల్లారెడ్డి,సిద్దిపేట డివిజన్ సేల్స్ మేనేజర్ శివకుమార్,రూట్ సూపర్వైజర్ నాగరాజు,విజేయ్ సైదాపూర్ పాల సేకరణ కేంద్రం ఏజెంట్ శ్రీనివాస్,స్థానిక పాల ఉత్పత్తిదారులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాల మేధావి సాయి లోహిత్ ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపిన సామాజిక కార్యకర్తలు, భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ అక్టోబర్ 15

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని స్థానిక పిట్టల వాడకు చెందిన విశ్రాంత ఆర్మీ జి.డి.మద్రాస్ రెజిమెంట్ లోని 7 మద్రాస్ యూనిట్ లో 17 సంవత్సరాలు ఆర్మీ డ్యూటీ చేసిన ,రాజు జ్యోతి దంపతుల కుమారుడు సాయి లోహిత్ ను బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అబ్దుల్ అజీజ్,భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్,సామాజిక కార్యకర్తలు రాంచందర్ మహాత్మే,,కదం నరేష్ కుమార్ బాల మేధావి ని గురువారం శాలువాతో సన్మానించరూ ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల జాతీయ జెండాలు ఇట్టే గుర్తు పట్టి ఆ దేశం పేరు,ఏ. ఐ .గురించి,సౌర కుటుంబ గురించి,వివిధ భక్తి శ్లోకాలు ఏకధాటిగా ధారాళంగా చెబుతాడు సంవత్సరాల వయస్సులో ఆయన ప్రతిభను గుర్తించి తల్లి తండ్రుల సహకారం తో 2024 లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో అవార్డు, 25/08/2026 న నోబెల్ వరల్డ్ రికార్డు గత నెల సెప్టెంబరు న అవార్డుకు ఎంపిక కావడం అభినందనినయం అన్నారు. హైదరాబాద్ లో గౌరవ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారి చేతుల మీదుగా ఇంటర్నేషనల్ స్టార్ కిడ్ అవార్డు అందుకున్న ఈ అబ్బాయి జిల్లాకు ఎంతో కీర్తిని తీసుకువస్తున్న బాల మేధావి సాయి లోహిత్ గురించి దినపత్రికలలో,ఛానెల్ లలో వార్తలు రావడం తో ఈరోజు గొప్ప శాస్త్రవేత్త మాజీ దేశ రాష్ట్రపతి, డాక్టర్ ఏ.పి.జె.అబుల్ కలాం జయంతి సందర్భంగా సాయి లోహిత్ ను,అతని తండ్రి రాజును శాలువాలతో సన్మానించి విద్యార్థి కి అభినందనలు తెలిపారు.

తాగునీరు రోడ్డుపాలు.. అధికారుల నిర్లక్ష్యం!

భరత్‌నగర్‌లో పైపులైన్ లీకేజీతో నీటి వృథా

మరమ్మతులు చేపట్టాలని స్థానికుల డిమాండ్



అమీన్‌పూర్, అక్టోబర్ 15 (మీడియా టుడే): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ పరిధిలోని భరత్‌నగర్‌లో తాగునీరు వృథాగా రోడ్లపై ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్ పెట్రోల్ బంక్ పక్కన పైపులైన్ లీకేజీ కారణంగా విలువైన తాగునీరు వృథాగా పోతోంది.ప్రజల నుంచి నీటి బిల్లులు వసూలు చేస్తున్న అధికారులు, మరోవైపు తాగునీరు వృథాగా పోతున్నా ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వాటర్ బోర్డు ఏఈ పూర్ణేశ్వరి పరిధిలో ఈ సమస్య నెలకొన్నప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పైపులైన్ లీకేజీని అరికట్టి, తాగునీటి వృథాను నివారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి, సింగరేణి బకాయిలు చెల్లించి బొగ్గు ఉత్పత్తిని పెంచాలి

ఈ ప్రభుత్వానికి చేతులు జోడించి కోరుతున్న నా రాష్ట్ర ప్రజలను ఈ కరువు నుండి కాపాడండి - మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



భూపాలపల్లి / మీడియా టుడే అక్టోబర్ 15

భూపాలపల్లితెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ ముందుచూపు లేని నిర్ణయాలు,విద్యుత్ ఉత్పత్తి మరియు సరఫరా వ్యవస్థపై సరైన ప్రణాళిక లేకపోవడమే ప్రధాన కారణాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి విమర్శించారు. ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టిబిజికెఎస్ నాయకులు తదితరులు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూవిద్యుత్ కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంట పొలాలు ఎండిపోతున్నాయని, మోటార్లు తిరగకపోవడం తో సాగునీటి సరఫరా నిలిచిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి తగ్గడానికి ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు కారణమయ్యాయనే అంశాన్ని ప్రభుత్వం సమీక్షించాలని కోరారు.జెన్‌కో, ట్రాన్స్‌కో, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, సింగరేణి మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.సింగరేణి బొగ్గు ఉత్పత్తి తగ్గడం, ఓవర్‌బర్డెన్ ఓబీ టెండర్లలో రాజకీయ జోక్యం, అవినీతి ఆరోపణలు వంటి అంశాలు బొగ్గు సరఫరాపై ప్రభావం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బొగ్గు సరఫరా సక్రమంగా లేకపోతే థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గుతుందని, దాని ప్రభావం రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై పడుతుందని తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అందిందని, అప్పట్లో విద్యుత్ సరఫరా విషయంలో రైతులు ఇంతటి ఇబ్బందులు ఎదుర్కోలేదని గుర్తుచేశారు. ప్రస్తుతం మోటార్లు పనిచేయకపోవడం, ఫ్యూజులు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం వంటి సమస్యలతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని, బోర్లు, బావులు, వాగులు, వంకల నుంచి లభించే నీటిని ఉపయోగించుకునే సమయంలోనూ విద్యుత్ సరఫరా సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరి పంటలు కీలక దశలో ఉన్నందున మరో 15 రోజుల నుంచి నెల రోజుల వ్యవధి ఎంతో ముఖ్యమని, ఈ సమయంలో విద్యుత్ అంతరాయాలు కొనసాగితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అధికారులను సస్పెండ్ చేయడం, వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదని ఆయన అన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి సరిపడా విద్యుత్ ఉత్పత్తి కావాలి, అవసరమైన బొగ్గు సరఫరా జరగాలి, ముందస్తు ప్రణాళికతో విద్యుత్ కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు.రాష్ట్రంలో గత మూడు, నాలుగు సంవత్సరాల విద్యుత్ వినియోగాన్ని ప్రస్తుత అవసరాలతో పోల్చి విశ్లేషించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. థర్మల్ విద్యుత్, సౌర విద్యుత్ ద్వారా ఎంత ఉత్పత్తి అవుతోంది? ఇతర వనరుల నుంచి ఎంత విద్యుత్ అందుతోంది? రాష్ట్రంలో విద్యుత్ లోటు ఎంత ఉంది? ఆ లోటును ఏ విధంగా భర్తీ చేయాలి? అనే అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని డిమాండ్ చేశారు.విద్యుత్ కొరత ఏర్పడే అవకాశాలపై ముందుగానే అంచనా వేసి, అవసరమైతే విద్యుత్ మిగులు ఉన్న ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. గతంలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న సమయంలో యూనిట్‌కు రూ.12 నుంచి రూ.13 చెల్లించి అయినా విద్యుత్ కొనుగోలు చేసి రైతులకు సరఫరా చేసిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం కూడా రైతుల పంటలను కాపాడేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం కూడా విద్యుత్ రంగంలో తలెత్తే సమస్యలపై రాష్ట్రాన్ని హెచ్చరించిందని ఆయన పేర్కొంటూ, ఈ అంశంపై ప్రభుత్వం సమగ్రంగా స్పందించి, విద్యుత్ సంక్షోభాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భూపాలపల్లి ప్రాంతంలోని చెల్పూర్ జెన్‌కో విద్యుత్ కేంద్రం సహా రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఉత్పత్తి సామర్థ్యానికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి జరగడం లేదని గండ్ర వెంకట రమణా రెడ్డి ఆరోపించారు. చెల్పూర్ విద్యుత్ కేంద్రంలో సుమారు 1,100 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ, ఈ సమయంల్లో కేవలం 400 నుంచి 600 మెగావాట్ల ఉత్పత్తి జరుగుతోందని పేర్కొన్నారు. దీనికి బొగ్గు కొరత కూడా కారణమని సంబంధిత వర్గాలు చెబుతున్నాయని తెలిపారు.థర్మల్ విద్యుత్ ఉత్పత్తి నిరంతరంగా కొనసాగాలంటే తగినంత బొగ్గు నిల్వలు, సరఫరా కోసం అవసరమైన ఆర్థిక వనరులు అందుబాటులో ఉండాలని అన్నారు. సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించి, బొగ్గు ఉత్పత్తిని పెంచి, విద్యుత్ కేంద్రాలకు నిరంతర సరఫరా జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని దేవాదుల ఎత్తిపోతల పథకానికి అవసరమైన విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో అనేక మోటార్లు పనిచేయడం లేదని, నీటి పంపింగ్‌కు ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల సాగునీటితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల తాగునీటి అవసరాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన విద్యుత్‌ను పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. అవసరమైతే ఇతర రంగాల్లో విద్యుత్ వినియోగాన్ని సమీక్షించి, వ్యవసాయ అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల పంటలను కాపాడటం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారురైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే, వారి పక్షాన మరోసారి ఉద్యమానికి దిగుతామని, అవసరమైతే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ప్రజలు, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన స్పష్టం చేశారు.

అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా

ఏటూరునాగారం ఎక్సైజ్ వేలంలో ఇష్టారాజ్యం - వేలం వేళ మూడు ముక్కలంటూ.. తీరా రెండు ముక్కలతోనే సరి

35 వాహనాల్లో 32 చాయిస్ నంబర్లు.. అధికారుల తీరుపై అనుమానాలు

సీఐ సమాధానంపై వినియోగదారుల ఆగ్రహం - ఉన్నతాధికారులు స్పందించేనా

మీడియా టుడే ఏటూరునాగారం రూరల్

ఎక్సైజ్ శాఖ నిర్వహించిన ద్విచక్ర వాహనాల స్క్రాప్ వేలం వ్యవహారం వివాదాస్పదంగా మారింది. వేలం సమయంలో ఒక విధంగా నిబంధనలు చెబుతూ, వాహనాలను అప్పగించే సమయంలో మరో విధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. అధికారుల మాటలకు, క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానానికి పొంతన లేకపోవడంతో వేలంలో పాల్గొనాలనుకున్న వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు సెప్టెంబర్ 24న వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా స్క్రాప్ కోసం వేలం వేసే వాహనాలను మూడు ముక్కలుగా చేయాల్సి ఉంటుందని అధికారులు చెప్పినట్లు అప్పటి వినియోగదారులు చెబుతున్నారు. దీంతో చాలామంది వేలం పాటలో పాల్గొనకుండా వెనుతిరిగినట్లు వారు స్పష్టం చేస్తున్నారు. అయితే ఇప్పుడు వేలంలో వాహనాలు దక్కించుకున్న వ్యక్తికి రెండు ముక్కలుగానే స్క్రాప్ చేసి అప్పగిస్తున్నారనే ఆరోపణలు రావడంతో అసలు వేలం సమయంలో చెప్పిన నిబంధనలు ఏమయ్యాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వేలం వేళ మూడు ముక్కలంటూ ప్రకటన.. తీరా రెండు ముక్కలతోనే సరి!

వేలం పాట సమయంలో స్క్రాప్ కోసం కొనుగోలు చేసే ద్విచక్ర వాహనాలను మూడు ముక్కలుగా చేయాల్సి ఉంటుందని అధికారులు చెప్పడంతో పలువురు వేలంలో పాల్గొనకుండా వెనుతిరిగినట్లు అప్పటి వినియోగదారులు చెబుతున్నారు. అదే సమయంలో రెండు ముక్కలుగానే స్క్రాప్ చేసి అప్పగిస్తారని ముందే తెలిసి ఉంటే తాము కూడా వేలం పాటలో పాల్గొనేవారమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలం సమయంలో చెప్పిన విధానానికి, వాహనాలను అప్పగిస్తున్న తీరుకు మధ్య వ్యత్యాసం ఎందుకు వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. వేలంలో వాహనాలు దక్కించుకున్న వ్యక్తి అక్టోబర్ 15న వాటిని తీసుకెళ్లేందుకు వచ్చిన సమయంలో మూడు ముక్కలుగా చేయకుండా రెండు ముక్కలుగానే స్క్రాప్ చేసి అప్పగిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. వేలం నిర్వహణలో ముందుగానే స్పష్టమైన షరతులు ప్రకటించాల్సి ఉండగా, వాటి అమలులో తేడాలు కనిపిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందరికీ ఒకే నిబంధనలు వర్తింపజేశారా? వేలంలో పాల్గొనే వారికి ఇచ్చిన సమాచారం ఏమిటి? వాహనాల అప్పగింతలో అనుసరిస్తున్న విధానం ఏమిటి? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

35 వాహనాలు.. 32 చాయిస్ నంబర్లు!

వేలంలో మొత్తం 35 ద్విచక్ర వాహనాలు ఉండగా, వాటిలో 32 వాహనాలకు చాయిస్ నంబర్లు ఉన్నట్లు వెల్లడవడం మరో చర్చకు దారితీసింది. ఈ అంశంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, వాహనాలను స్వాధీనం చేసుకున్న సమయంలోనే వాటికి చాయిస్ నంబర్లు లేవని, ఇప్పుడు తామేమీ చేయలేమని అధికారులు చెప్పినట్లు సమాచారం. అయితే వాహనాలను స్వాధీనం చేసుకున్నప్పుడు నమోదు చేసిన వివరాలు ఏమిటి? కేసుల రికార్డుల్లో ఏ నంబర్లు ఉన్నాయి? వేలానికి ముందు వాహనాల గుర్తింపు వివరాలను పరిశీలించారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. 35 వాహనాల్లో 32 వాహనాలకు సంబంధించిన నంబర్ల వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. వాహనాల ఛాసిస్, ఇంజిన్ నంబర్లు, స్వాధీన పంచనామాలు, వేలం జాబితాలను పరిశీలిస్తేనే ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

స్క్రాప్ పేరుతో వేలం.. మళ్లీ రోడ్లపైకి వాహనాలా?

గతంలో స్క్రాప్ పేరుతో వేలం వేసిన ద్విచక్ర వాహనాలను పూర్తిస్థాయిలో పనికిరాకుండా చేయకపోవడంతో, వాటిలో కొన్ని వాహనాలను మళ్లీ కొనుగోలు చేసి రోడ్లపై నడుపుతున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలు నిజమా కాదా అన్నది సంబంధిత రికార్డుల పరిశీలనతో తేలాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుత వేలంలో వాహనాలను స్క్రాప్ చేసే విధానంపై వస్తున్న అభ్యంతరాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. స్క్రాప్ కోసం వేలం వేసిన వాహనాలను ఏ విధంగా ధ్వంసం చేయాలి? వాటి గుర్తింపు వివరాలను ఎలా నమోదు చేయాలి? తిరిగి రోడ్డుపై వినియోగించే అవకాశం లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అన్నది సంబంధిత అధికారిక నిబంధనల ప్రకారం అమలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ వేలానికి ప్రత్యేకంగా ఏ నిబంధనలు వర్తించాయో అధికారిక వేలం నోటీసు, సంబంధిత ఉత్తర్వుల ద్వారా నిర్ధారించాల్సి ఉంది. వాహనాలను రెండు ముక్కలుగా చేయాలా? మూడు ముక్కలుగా చేయాలా? అన్న విషయంలో అధికారులు ముందుగా ఏం ప్రకటించారు, వాస్తవంగా ఏ విధానం అమలు చేశారు? అనే అంశాలను ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.




'గతంలో ఎలా చేశామో ఇప్పుడూ అలాగే చేస్తున్నాం'.. సీఐ సమాధానంపై అసంతృప్తి!

ఈ వ్యవహారంపై ఎక్సైజ్ సీఐని వివరణ కోరగా, గతంలో ఏ విధంగా చేశామో ఇప్పుడూ అలాగే చేస్తున్నామని చెప్పినట్లు తెలిసింది. అయితే గతంలో చేసిన విధానాన్ని ప్రస్తావించడం మాత్రమే ప్రస్తుత వేలంపై వస్తున్న సందేహాలకు సమాధానం కాదని వినియోగదారులు అంటున్నారు. వేలం సమయంలో మూడు ముక్కలుగా చేస్తామని చెప్పినట్లయితే, ఇప్పుడు రెండు ముక్కలుగానే ఎందుకు అప్పగిస్తున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ముందుగానే అసలు విధానాన్ని వెల్లడించి ఉంటే తాము కూడా వేలంలో పాల్గొనేవారమని అప్పటి వినియోగదారులు చెబుతున్నారు. వేలం నోటీసులో పేర్కొన్న షరతులు, వాహనాలను స్వాధీనం చేసుకున్నప్పుడు నమోదు చేసిన వివరాలు, స్క్రాప్ చేసిన విధానం, వాహనాల అప్పగింత రికార్డులను ఉన్నతాధికారులు పరిశీలించాలని కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, లేకుంటే అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. వేలం నిర్వహణ నుంచి వాహనాల అప్పగింత వరకు నిబంధనలు పాటించారా? వినియోగదారులకు ముందుగా చెప్పిన విధానాన్నే అమలు చేశారా? 35 వాహనాల్లో 32 వాహనాల చాయిస్ నంబర్ల వ్యవహారంలో అసలు వాస్తవాలేమిటి? అన్న ప్రశ్నలకు ఉన్నతాధికారుల విచారణతోనే సమాధానం లభించనుంది. ఏటూరునాగారం ఎక్సైజ్ శాఖ వేలం వ్యవహారంపై అధికారులు స్పందించి పారదర్శకంగా వాస్తవాలను వెల్లడిస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

చేబర్తి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుపై బాల వికాస సంస్థ అవగాహన కార్యక్రమం

సురక్షితమైన తాగునీటితో ప్రజల ఆరోగ్యానికి భరోసా



మర్కుక్, అక్టోబర్ 15మీడియా టూ డే :

మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు, స్వచ్ఛమైన తాగునీటి ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి అవసరం, కలుషిత నీటితో కలిగే అనారోగ్య సమస్యలు, వాటర్ ప్లాంట్ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను సంస్థ ప్రతినిధులు వివరించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు సుజాత,మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో స్వచ్ఛమైన తాగునీరు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కలుషిత నీటిని తాగడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ శుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని వినియోగించాలని సూచించారు. గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి వస్తుందని వివరించారు.80 శాతం నిధులు బాల వికాస సంస్థ నుంచి చేబర్తి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం అయ్యే మొత్తం వ్యయంలో 80 శాతం నిధులను బాల వికాస స్వచ్ఛంద సంస్థ సమకూరుస్తుందని, మిగిలిన 20 శాతం వాటాను గ్రామస్తులు సమకూర్చుకోవాల్సి ఉంటుందని సంస్థ ప్రతినిధులు వివరించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామస్తులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు దాని నిర్వహణ, నీటి నాణ్యతను కాపాడుకోవడం కూడా ముఖ్యమని సూచించారు.గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో బాల వికాస సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రామ ప్రజల సహకారం అందితే భవిష్యత్తులో గ్రామంలో తాగునీటి సమస్యను తగ్గించేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.స్వచ్ఛమైన తాగునీరు ఆరోగ్యకరమైన గ్రామానికి పునాది అనే సందేశంతో ఈ అవగాహన కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్, వార్డు సభ్యులు బబ్బురి అనిల్ కుమార్ గౌడ్, పోయిల లావణ్య, ఆంజనేయులు, లింగని కనుకయ్య, పాలే శేఖర్, బొమ్మని శ్యాంసుందర్,బాల వికాస సంస్థ గ్రామ అధ్యక్షుడు బబ్బురి రాములు గౌడ్, ఉపాధ్యక్షులు, పోయిల రమేష్, సెక్రటరీ చట్లపల్లి కృష్ణ,బాల వికాస సంస్థ సిబ్బంది దుబ్బాసి రమేష్, పర్యావరణ కమిటీ అధ్యక్షుడు దాసరి సంజీవులు, మహిళా కమిటీ అధ్యక్షురాలు బబ్బురి లలిత, రైతు కమిటీ అధ్యక్షుడు కొంతం యాదగిరి, వాటర్ కమిటీ అధ్యక్షుడు బూడిద నరేష్ గౌడ్, విద్యా కమిటీ అధ్యక్షుడు చట్లపల్లి కృష్ణ, బాల వికాస కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు చాట్లపల్లి అనురాధ, కొత్త స్వప్న,ఆశ వర్కర్స్, బబ్బూరి లత, ధనలక్ష్మి,యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి పన్నెండు గంటల విద్యుత్ అందించాలి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 15:

వ్యవసాయానికి పన్నెండు గంటల విద్యుత్ అందించాలని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయికల్ పట్టణంలో గురువారం బిఆర్ఎస్ మండల పట్టణ శాఖల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగునీరు, విద్యుత్ అందించే అవకాశం ఉండి కూడా రైతులకు సరఫరా చేయలేకపోవడం రేవంత్ రెడ్డి వైఫల్యానికి నిదర్శనమని...తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ కొరతపై విభజన సందర్భంగా హెచ్చరించిన కెసిఆర్ దూరదృష్టితో విద్యుత్ సమస్య లేకుండా ఉత్పత్తి సామర్థ్యం పెంచారని గుర్తుచేశారు. ఎల్ నినో ప్రభావంపై 8నెలల ముందు నుండి హెచ్చరిస్తున్న ఎటువంటి చర్యలు చేపట్టకుండా ప్రజలను గోస పోసుకుంటున్నారు. యాసంగి పంట లేదు.. కనీసం ఈ పంటలను కాపాడేందుకు మరో పదిహేను రోజులు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల పట్టణ కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, నాయకులు మహేష్ గౌడ్, ఇద్దం సుధీర్, కొయ్యాడి మహిపాల్ రెడ్డి, చింతలపెల్లి గంగారెడ్డి, బత్తిని నాగరాజు, జకిలేటి హరీష్ రావు, మండ రమేష్, రాజేందర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత పాత్రికేయులకు న్యాయం చేయాలి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 15:

రాయికల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో గంభీరావుపేటలో పాత్రికేయులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆర్ఐ పద్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, ప్రధానకార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ లు మాట్లాడుతూ గంభీరావుపేటలో వరుస వార్త కథనాలు ప్రచురించినందుకు జర్నలిస్టు శేఖర్, సంపత్‌లపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతో ప్రస్తుతం వారు కరీంనగర్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరు సరిగా పడుకోలేక...కూర్చోలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. వార్తలు వ్రాస్తే ఇలా కక్ష్య పూరితంగా దాడిచేయడం సరికాదని, ఈ అంశంపై నిజానిర్ధారణ చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్, జర్నలిస్టులు గంగదారి సురేష్, వాసం లింబాద్రి, ఇమ్మడి విజయ్ కుమార్, మాలావత్ వెంకటేష్, మహమ్మద్ షాకీర్, దుగ్యాల రామాపతి రావు, కొండ కళ్యాణ్, మహేష్, ఇర్ఫాన్, గట్టుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 15:



రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన డాకూరి భరత్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు గ్రామస్తులు ముందుకొచ్చారు. అంత్యక్రియల సందర్భంగా స్నేహితుల సహకారంతో మృతుడి కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలిక సుధాకర్, బలుసు రంజిత్, మాజీ ఉపసర్పంచ్ పాలకుర్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 15:



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామపంచాయతీ రికార్డులను గురువారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ హరిణి పరిశీలించారు. గ్రామపంచాయతీ నిర్వహణ, రికార్డుల పరిరక్షణ, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, స్వయం సమృద్ధి సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్, ఉపసర్పంచ్ మూగల సంజీవ్ చారి, కార్యదర్శి ఆదిత్య రాజ్, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి పల్లకి ఊరేగింపులో పాల్గొన్న జిల్లా గణేష్ నేత

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశం

కూకట్ పల్లి, అక్టోబర్ 15 (మీడియా టుడే ప్రతినిధి)



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో టీం దేవీ నవరాత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అమ్మవారి పల్లకి ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గామాత మండపాల్లో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం, అమ్మవారి పల్లకి ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా కాలనీలోని మహిళలు, పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొనడం సనాతన ధర్మ పరిరక్షణకు శుభపరిణామమని పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనానికి తనను ఆహ్వానించిన కాలనీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నాగభూషణం, యాదగిరి, వీరేశం, అరుణ్, వికాస్, రాజు, రవి, సాయి, మహేష్‌తో పాటు కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏజెంట్ కుటుంబానికి నాగార్జున డెయిరీ అండ

వడదెబ్బతో మృతి చెందిన ఏజెంట్ కుటుంబానికి 40వేల ఆర్థిక సహాయం



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 15

నాగార్జున డెయిరీ సంస్థలో గత 16 సంవత్సరాలుగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పాల ఏజెంట్‌గా సేవలందిస్తున్న బళ్ళు సంపతి ఆకస్మికంగా మృతి చెందడంతో ?40వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురై ఆయన మృతి చెందడం పట్ల సంస్థ ప్రతినిధులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు సూచనల మేరకు,ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగార్జున డెయిరీ సీఈఓ శ్రీ కృష్ణ ప్రసాద్,ఏజీఎంలు ఆకునూరి సుధాకర్, వెంకటస్వామి, సిద్దిపేట జోన్ సేల్స్ మేనేజర్ వి.శివకుమార్,అలాగే విజయ్,ప్రకాష్,హరీష్,లక్ష్మణ్, ప్రసాద్ తదితరులు పాల్గొని నగదును అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ నాగార్జున డైరీతో 16సంవత్సరాలుగా అనుబంధం కలిగి ఉండి,పాల ఏజెంట్‌గా సేవలందించిన బళ్ళు సంపతి మరణం సంస్థకు తీరని లోటని పేర్కొన్నారు.ఆయన కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా నిలవడం సంస్థ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.వ్యాపార సంబంధాలకే పరిమితం కాకుండా, సంస్థతో అనుబంధం కలిగిన ఏజెంట్ల కుటుంబాల కష్టసుఖాల్లోనూ నాగార్జున డైరీ తోడుగా ఉంటుందని స్పష్టం చేశారు.ఏజెంట్లు,పాల ఉత్పత్తిదారులు, సిబ్బందితో సంస్థకు ఉన్న అనుబంధం కేవలం వ్యాపార సంబంధం మాత్రమే కాదని, అది కుటుంబ బంధం వంటిదని పేర్కొన్నారు.ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన నాగార్జున డైరీ యాజమాన్యానికి మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాగార్జున డైరీ వ్యాపారంలోనే కాదు మానవే బంధాలను ముందుంటుందని, ఏజెంట్లు పాల ఉత్పత్తిదారులు సిబ్బంది కుటుంబాల కష్టసుఖాలు నాగార్జున డైరీ తోడుగా ఉంటుందన్నారు.నాగార్జున డైరీ వ్యాపార సంబంధాలకే కాదు మనవే బంధాలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని వారు స్పష్టం చేశారు.

సిఎంఆర్ ఎఫ్ చెక్కు అందేత



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, అక్టోబర్ 15: రామన్నపేట, ప్రతినిధి

రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన రాపోలు వెంకటేశ్వర్లుకి మంజూరైన రూ. 2 లక్షల సీఎంఆర్ఎఫ్ (జవీ=ళీ) చెక్కును లబ్ధిదారునికి ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,-ాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కూకట్పల్లి నాలా విస్తరణకు హైడ్రా చర్యలు

ఫతేనగర్, బాలానగర్ ప్రాంతాల ముంపు సమస్య పరిష్కారానికి అడుగులు

పూడికతీతతో పాటు ఆక్రమణల తొలగింపు

సంబంధిత శాఖల అధికారులతో హైడ్రా కమిషనర్ సమీక్ష



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 15:

ఫతేనగర్ -- బాలానగర్ పారిశ్రామిక, నివాస ప్రాంతాల్లో వరద ముప్పును శాశ్వతంగా పరిష్కరించేందుకు హైడ్రా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఇప్పటికీ కూకట్పల్లి నాలాలో పూడికతీత పనులను ముమ్మరంగా చేపట్టిన హైడ్రా.. ఆక్రమణలు తొలగించడంపై దృష్టి పెట్టింది. పెదవాళ్ళ నివాసాల జోలికి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు గురువారం సంబంధిత శాఖల అధికారులతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హైడ్రా కార్యాలంలో సమీక్షించారు.సీఎంఏ, ఎంఎంసీ, పారిశ్రామికవాడ కోఆపరేటివ్ సొసైటీ ప్రతినిధులు, ఐలా (xూూూ) అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఇందులో పాల్గొన్నారు.ఫతేనగర్--బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాల్లో వరద ముప్పును శాశ్వతంగా నివారించాలంటే నాలాల్లో పూడికతీతతో పాటు, ఆక్రమణలను తొలగించి నాలాను విస్తరించడం అత్యంత కీలకమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. చెరువుల నుంచి వచ్చే వరద నీరు ఎలాంటి ఆటంకాలు లేకుండా నాలాల ద్వారా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. నల పొడుగునా పారిశ్రామికవాడ లేఅవుట్ ను పరిశీలిస్తే ఆక్రమణలు ఎంతమేర జరిగాయనేది స్పష్టం అవుతుందన్నారు. సికింద్రాబాద్ ప్యాట్నీ నాలా విస్తరణ మాదిరి ఇక్కడ కూడా పనులు జరగాలన్నారు. ప్యాట్నీ నాల విస్తరణతో ఎగువున ఉన్న వేల కుటుంబాలకు, పదులసంఖ్యలో ఉన్న బస్తీలకు వరద ముప్పు తప్పించామని గుర్తు చేశారు.

లిభారీమోత్తంలో వరద సాఫీగా సాగేలా

పరికిచెరువు, ఐడీఎల్ చెరువుల నుంచి వచ్చే వరద నీరు కూకట్పల్లి నాలా ద్వారా ప్రవహిస్తుండగా, ఫాక్స్ సాగర్ నుంచి జీడిమెట్ల మీదుగా వచ్చే వరద కాలువ గౌతంనగర్ పరిసరాల్లో ఈ నాలాలో కలుస్తుంది. యిలా హుస్సేన్‌సాగర్‌లో కలిసే వరకు నల విస్తరణ చేపట్టాల్సి ఉంది.

40 మీటర్ల వెడల్పు నాలా 9 మీటర్లకు చేరింది

ఫతేనగర్ ప్రాంతంలో సుమారు 40 మీటర్ల వెడల్పు ఉండాల్సిన నాలా కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణల కారణంగా కేవలం 9 మీటర్లకు కుంచించుకుపోయిందని అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఫతేనగర్--బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాల్లోని నాలా మొత్తం సుమారు 4.2 కిలోమీటర్ల మేర విస్తరించి ఉందని, ఇందులో 2.2 కిలోమీటర్ల పరిధి సీఎంసీ పరిధిలోకి, మరో 2 కిలోమీటర్లు ఎంఎంసీ పరిధిలోకి వస్తాయని అధికారులు తెలిపారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ నాలా హద్దులను గుర్తించాలని, ఆక్రమణల తొలగింపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.


పారిశ్రామికవాడకు 47 ఎకరాల భూ కేటాయింపు.

పారిశ్రామికవాడ కోఆపరేటివ్ సొసైటీకి 1963లో 30 ఎకరాలు, 1964లో 17 ఎకరాలు కేటాయించినట్లు సమావేశంలో అక్కడి పారిశ్రామిక ప్రతిందులు ప్రస్తావించారు. నాలా హద్దులు, పారిశ్రామిక ప్రాంతంలోని నిర్మాణాలు, ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.కేవలం 30 నిమిషాల పాటు వర్షం కురిసినా పారిశ్రామిక యూనిట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పారిశ్రామికవేత్తలు తెలిపారు. నాలా ఆక్రమణల తొలగింపు, విస్తరణ పనులకు తాము పూర్తి సహకారం అందిస్తామని పారిశ్రామికవాడ కోఆపరేటివ్ సొసైటీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హామీ ఇచ్చారు. తొలుత తరచూ వరద ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో నాలా విస్తరణకు ప్రాధాన్యం ఇస్తూ, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని హైడ్రా కమిష ఈ ఏవీ రంగనాథ్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

సాధారణ ప్రయాణికుడిలా మెట్రోలో ప్రయాణించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రో ప్రయాణం


తోటి ప్రయాణికులతో సరదాగా ముచ్చట్లు



ఆలేరు ఆర్సీ అక్టోబరు15/మీడియా టుడే:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సాధారణ వ్యక్తిలా హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించారు. మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రోలో ప్రయాణిస్తూ తోటి ప్రయాణికులతో సరదాగా ముచ్చటించారు.మెట్రో రైలులో సాధారణ ప్రయాణికుడిలా ప్రయాణించిన ఆయన, ప్రయాణికులతో ఆప్యాయంగా మాట్లాడి సందడి చేశారు. ప్రజల మధ్య సాధారణంగా గడుపుతూ, వారితో కలిసిమెలిసి ముచ్చటించడం ఈ ప్రయాణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు సాగిన ఈ మెట్రో ప్రయాణంలో తోటి ప్రయాణికులతో ఆయన జరిపిన సరదా సంభాషణలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాయి. ప్రజలతో మమేకమవుతూ సాగిన బీర్ల అయిలయ్య మెట్రో ప్రయాణం పలువురి దృష్టిని ఆకర్షించింది.

కరెంటు లైన్ మెన్ గా మారిన గ్రామ సర్పంచి రోడ్డ కృష్ణయ్య



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 15

వనపర్తి జిల్లా పానుగల్ మండలం మాధవరావుపల్లి గ్రామంలో కరెంటు వైర్లు కాలిపోయి కరెంటు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు,గ్రామ సర్పంచి రోడ్డు కృష్ణయ్య ఉప సర్పంచ్ మాజీ ఉపసర్పంచి గ్రామస్తుల సహకారంతో కాలిపోయిన వైర్లను తొలగించి కొత్త వైర్లు వేసినారు గ్రామం మొత్తం తిరుగుతూ గ్రామంలో ప్రతి స్తంభం దగ్గర కొత్త లైట్లు వేసినారు వెంటనే స్పందించి కరెంటు సమస్యను పరిష్కారం చేసిన గ్రామ సర్పంచ్ రొడ్డ కృష్ణయ్యకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వాతి మౌలాలి, వార్డు నెంబర్ నరసింహ మాజీ ఉపసర్పంచ్ గురువయ్య, సెంది రామకృష్ణ, కొంకలపల్లి వెంకటేష్, కోమారి శ్రీశైలం, పెద్ద కురుమయ్య, మాధవయ్య గ్రామ ఆశా వర్కర్లు నాగేంద్రం చిన్నమ్మ అందరూ పాల్గొని సమస్యను పరిష్కరించుకున్నామని గ్రామ సర్పంచి రోడ్డు కృష్ణయ్య తెలిపారు

కాలనీ సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలి

నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



కూకట్ పల్లి, అక్టోబర్ 15 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని 9వ ఫేజ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. కాలనీ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సభ్యులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా చెల్లుబోయిన రమేష్, ఉపాధ్యక్షులుగా బ్రిజేష్, వెంకటరత్నం, వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులుగా యు. రాంగోపాల్, విజయ్ కుమార్ రాజు, సీతారామరాజు, న్యాయ సలహాదారుగా జి. మీనాక్షి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా హనుమంతరావు, కోశాధికారిగా బ్రహ్మారెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా వెంకట్ రాజు ఎన్నికయ్యారు. సభ్యులుగా విశాలి, రమణ, కృష్ణారెడ్డి, ప్రసాద్ నాయక్, జి. శ్రీనివాస్, చంద్రమౌళి, ఎస్. శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మనందరి బాధ్యత రోడ్డు నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

సూర్యాపేట, అక్టోబర్ 15. మీడియా టుడే :



జిల్లాలోని 45 బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని అంజనాపురి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ప్రమాద హెచ్చరిక బోర్డులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవార్ మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లాలో రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నివారణ లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ నర్సింహ ఆధ్వర్యంలో అనేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రహదారి ప్రమాదాలను అరికట్టడానికి మరియు ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా ముమ్మర చర్యలు చేపడుతున్నాయి. ఎస్పీ నాయకత్వంలో పోలీస్ శాఖ చేపడుతున్న రహదారి భద్రతా కార్యక్రమాలను విశేషంగా అభినందించారు. నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సుమారు 45 కంటే ఎక్కువ "బ్లాక్ స్పాట్స్" (ప్రమాదకర ప్రాంతాలు) లొకేషన్లను పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా గుర్తించింది. వాహనదారులు ఈ ప్రాంతాల గుండా వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసేందుకు అక్కడ ప్రత్యేకమైన ట్రాఫిక్ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా ఈ బోర్డులపై రేడియం స్టిక్కర్లతో కూడిన ముఖ్యమైన వివరాలను రూపొందించారు. వాహనదారులు మరియు ప్రయాణికులు రహదారులపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా వేగ పరిమితిని దాటకుండా జాగ్రత్త వహించాలని, తమ ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రమాదాలు ఎదురైతే వెంటనే సహాయం పొందేందుకు 112 నంబర్ అందుబాటులో ఉందని తెలిపారు. ఈ నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే పోలీస్ మరియు అత్యవసర సేవలు లభిస్తాయి. అంతేకాకుండా, ప్రమాదం జరిగిన స్థలంలోనే తక్షణ సహాయం కోసం సంబంధిత స్థానిక అధికారుల ఫోన్ నంబర్లను కూడా ఈ హెచ్చరిక బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించారు అన్నారు. ఎస్పీ నరసింహ ఐపిఎస్ మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రమాదాలు జరిగే అవకాశమున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, వాహనదారుల సురక్షిత ప్రయాణం కోసం ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ హెచ్చరిక బోర్డులను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని జాతీయ రహదారులలో ఎక్కడైతే ప్రమాదాలు జరిగే అవకాశముందో (బ్లాక్ స్పాట్స్) అటువంటి 45 ప్రాంతాలను గుర్తించాము. ప్రతి బ్లాక్ స్పాట్‌కు ఇరువైపులా 100 మీటర్ల పరిధిలో రోడ్డు వినియోగదారుల క్షేమం కోసం ప్రతి స్పాట్ వద్ద రెండు బోర్డుల చొప్పున ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగల సమయంలో రహదారులపై ప్రజల రాకపోకలు, వాహనాల రద్దీ పెద్ద ఎత్తున ఉంటుంది. ప్రయాణికులు హెచ్చరిక బోర్డులను గమనిస్తూ ప్రమాదకర ప్రాంతాలలో వాహనాలను నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి అన్నారు. వాహనదారులు డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను పాటిస్తూ, ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకుండా సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. రోడ్డు భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలి. అరైవ్ అలైవ్ (సురక్షితంగా గమ్యం చేరుకోవడం) అనే లక్ష్యంతో నెమ్మదిగా ప్రయాణించి, తమను తాము కాపాడుకుంటూ ఇతరులను కూడా ప్రమాదాల బారిన పడకుండా చూడాలని ఎస్పీ మీడియా ముఖంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన సీఐఎస్‌సీఈ జాతీయ అథ్లెటిక్స్ పోటీలు

- విజేతలకు బహుమతుల ప్రదానం.. క్రీడల్లో రాణించాలని ప్రోత్సాహం



మీడియా టుడే,ఉప్పల్,అక్టోబర్15:

హబ్సిగూడలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ సీఐఎస్‌సీఈ జాతీయ బాలికల అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గాడ్విన్ డేనియల్ అథిష్టం విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడల్లోనే కాకుండా జీవితంలోని అన్ని రంగాల్లోనూ ప్రతిభ చాటుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాలికలకు సూచించారు.ఈ సందర్భంగా ఆతిథ్య సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల క్రీడల సమన్వయకర్త శ్రీమతి ఎస్.తెరిసా వ్యక్తిగత, జట్టు, ప్రాంతీయ స్థాయిల్లో విజేతలుగా నిలిచిన వారికి ఛాంపియన్‌షిప్ ట్రోఫీలను అందజేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాలికలు పాల్గొనడంతో హైదరాబాద్‌లో పండుగ వాతావరణం నెలకొంది. భిన్న ప్రాంతాలు, సంస్కృతులకు చెందిన క్రీడాకారిణులు ఒకచోట చేరడంతో నగరం 'మినీ ఇండియా'ను తలపించింది.